జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | బుధవారం 21 జనవరి 2026 | సంపుటి: 18 | సంచిక: 316 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , పుష్య మాసము , ఉత్తరాయణము , హేమంత రుతువు , సూర్యోదయం : 06:44 AM , సూర్యాస్తమయం : 06:15 PM. దిన ఆనందాది యోగము : శుభ యోగము, ఫలితము: కార్య జయము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## ప్రశాంతంగా ముగిసిన టెట్ పరీక్షలు

**30న కీ విడుదల చేయనున్నట్లు వెల్లడి**

హైదరాబాద్,జనవరి20(ప్రజాజ్యోతి): తెలంగాణలో టెట్ పరీక్షలు ప్రశాంతంగా ముగిసాయి.. జనవరి 3న ప్రారంభమైన టెట్ పరీక్షలు జనవరి 20 వరకు జరిగాయి. ఈ సందర్భంగా టెట్ కన్వీనర్ మీడియాతో

మిగతా1 2లో..

## ఇంటర్ విద్యార్థులకు ఉపశమనం

**ఐదు నిముషాల ఆలస్యానికి బోర్డు ఆమోదం**

హైదరాబాద్,జనవరి20(ప్రజాజ్యోతి): ఇంటర్ వార్షిక పరీక్షలకు ఆలస్యంగా వచ్చే విద్యార్థులను అనుమతించాలని ఇంటర్‌బోర్డు నిర్ణయించింది. ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చే విద్యార్థులను అనుమతించాలని నిర్ణయం తీసుకున్నది.

మిగతా 2లో..

# ఏఐ రంగంలో తెలంగాణతో భాగస్వామ్యం

- **ఆసక్తి కనబర్చిన రాయల్ ఫిలిప్స్**
- హైదరాబాద్‌లో నాలెడ్జ్ హబ్ ఏర్పాటుపై చర్చ
- భారత్ ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి తోడ్పాటు
- తెలంగాణతో కలిసి పనిచేస్తామన్న యూఏఈ
- రేవంత్‌తో మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మార్రీ భేటీ
- ప్రపంచ ఆర్థిక సదస్సుకు సీఎం రేవంత్
- జ్యూరిక్ చేరుకున్న రేవంత్‌కు ప్రవాసుల ఘనస్వాగతం



హైదరాబాద్, జనవరి20(ప్రజాజ్యోతి): ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో తెలంగాణతో భాగస్వామ్య మయ్యేందుకు ప్రముఖ హెల్త్ టెక్ సంస్థ రాయల్ ఫిలిప్స్ ఆసక్తి చూపింది. హైదరాబాద్‌లో నాలెడ్జ్ హబ్ ఏర్పాటు అవకాశాలపై కూడా చర్చించేందుకు ముందుకొచ్చింది. ప్రపంచ ఆర్థిక వేదిక-2026 వార్షిక సమావేశాల్లో భాగంగా స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని 'తెలంగాణ రైజింగ్' ప్రతినిధి బృందం ఫిలిప్స్ గ్లోబల్ నాయకత్వంతో భేటీ అయ్యారు.

మిగతా 12లో..

## భారత్ ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి తోడ్పాటు

- బిజెపి కొత్త సారథిగా నితిన్ నబిన్ సిన్హా
- పార్టీ కార్యాయలంలో అధ్యక్ష బాధ్యతలు స్వీకరణ
- హాజరైన ప్రధాని మోడీ, నడ్డా, అమిత్ షా, రాజ్‌నాథ్, గడ్కరీ
- సామాన్య కార్యకర్తకు అత్యున్నత స్థానానికి.. బిజెపిలోనే సాధ్యం
- వివిధ అంశాలపై నితిన్ భావోద్వేగ ప్రసంగం
- నా బాస్ నితిన్ నబిన్ అంటూ మోడీ చమత్కారం



**న్యూఢిల్లీ,జనవరి20(ప్రజాజ్యోతి):** భారతీయ జనతా పార్టీ నూతన జాతీయ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన నితిన్ నబీన్ సిన్హా మంగళవారం ఉదయం 11 గంటల సమయంలో ఆయన జాతీయ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. దిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో ప్రధాని మోదీ సమక్షంలో కమల దళపతిగా నితిన్ ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ అధ్యక్షుడు జెపి నడ్డా, కేంద్రమంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీ తదితరులు హాజరయ్యారు. నితిన్ నబిన్ ఎన్నికైనట్లు పత్రాన్ని డాక్టర్ కె.లక్ష్మణ్ అందచేశారు. అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటి సారి ఆయన పార్టీ కార్యకర్తలతో సమావేశమయ్యారు.

మిగతా 12లో..

# మొదటి రోజున బిజీ బిజీ

దావోస్‌లో తెలంగాణ బృందం బిజీ

ఇజ్రాయెల్ ఐఎ ఛైర్మన్ అలోన్ స్టోపెల్ తో రేవంత్ భేటీ

యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీతో భాగస్వామ్యం

సౌదీ పారిశ్రామిక సంస్థ 'ఎక్స్ పర్టైజ్' ఆసక్తి

సీఎం రేవంత్‌తో ప్రతినిధి బృందం చర్చలు

తెలంగాణతో భాగస్వామ్యానికి గూగుల్ ఆసక్తి

సీఎంతో గూగుల్ ఏపీఏసీ ప్రెసిడెంట్ సంజయ్ భేటీ

హైదరాబాద్,జనవరి20(ప్రజాజ్యోతి): దావోస్‌లో తెలంగాణ రైజింగ్ ప్రతినిధుల బృందం మొదటి రోజున బిజీ బిజీగా గడిపారు. ఇజ్రాయెల్ ఇన్నోవేషన్ అథారిటీ ఛైర్మన్ అలోన్ స్టోపెల్ తో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. సీఎంతో పాటు మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. వ్యవసాయం, వాతావరణ మార్పులకు సంబంధించిన ఇన్నోవేషన్ స్టార్టప్ లకు సహకారాలపై విస్తృతంగా చర్చించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డీప్‌టెక్ ఇన్నోవేషన్‌తో పాటు హెల్త్ టెక్, అగ్రి-టెక్, సైబర్ సెక్యూరిటీ, ఎరో స్పేస్ వంటి సాంకేతిక రంగాల్లో తెలంగాణ

మిగతా 2లో..




## గ్రీన్‌లాండ్ స్వాధీనం విషయంలో ట్రంప్ దూకుడు

**యుద్ధ విమానం మొహరించేందుకు సిద్ధమైన అమెరికా**

**తాజా పరిణామాలతో సర్వత్రా ఆందోళన**



వాషింగ్టన్,జనవరి20(ప్రజాజ్యోతి): గ్రీన్‌లాండ్ స్వాధీనం విషయంలో అమెరికా దూకుడుగా వ్యవహరిస్తోంది. తాజాగా ఆ ద్వీపంలోని కీలక సైనిక స్థావరం వద్ద యుద్ధ విమానాన్ని మోహరించేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఈ మేరకు నార్త్ అమెరికా ఏరోస్పేస్ డిఫెన్స్ కమాండ్ చేసిన ప్రకటన ఆందోళన రేకెత్తిస్తోంది. ఈ పరిణామాలతో గ్రీన్‌లాండ్ భవితవ్యంపై ఉత్కంఠ

మిగతా 12లో..

# సిట్టు.. లట్టు.. పొట్టుకు భయపడం

- **సిట్ ఎన్నిసార్లు పిలిచినా వెళ్తాం..**
- ఫోన్ ట్యాపింగ్‌లో నిరాధార ఆరోపణలు
- సింగరేణి వ్యవహారంతో దృష్టి మరల్చే కుట్ర
- దాదాపు 7 గంటలపాటు ప్రశ్నించిన సిట్
- మీడియా సమావేశంలో హరీష్ రావు
- రేవంత్ రెడ్డి తాటాకు చప్పళ్లకు భయపడను
- బామ్మర్ది బాగోతం బయటపెడితే నోటీసులు
- దమ్ముంటే సింగరేణిపై సిబిఐ విచారణ జరపాలి
- చట్టాన్ని గౌరవించి సిట్ విచారణకు హాజరవుతున్నా
- మీడియాతో మాజీమంత్రి హరీష్ రావు

హైదరాబాద్,జనవరి20(ప్రజాజ్యోతి): కేసులు, అరెస్టులు మాకు కొత్త కాదని.. ఎన్ని కేసులు పెట్టినా ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. సిట్టు, లట్టు, పొట్టుకు మేం భయపడమని.. సిట్ ఎన్నిసార్లు విచారణకు పిలిచినా వెళ్తానని స్పష్టం చేశారు. మంగళవారం ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ అనంతరం తెలంగాణ భవన్‌లో హరీష్ రావు మీడియాతో మాట్లాడారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో నాపై నిరాధార ఆరోపణలు

మిగతా 2లో..



## చలాన్ల వసూళ్ల కోసం వేధించవద్దు

**ట్రాఫిక్ పోలీసులకు హైకోర్టు ఆదేశం**

హైదరాబాద్, జనవరి20(ప్రజాజ్యోతి): వాహన చలాన్లపై వాహనదారులను వేధింపులకు గురి చేయవద్దని ట్రాఫిక్ పోలీసులకు తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది.

మిగతా 12లో..

## సినిమా టిక్కెట్ రేట్లు పెంపుదలపై హైకోర్టు ఆగ్రహం

**హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఆనంద్‌కు నోటీసులు**

హైదరాబాద్,జనవరి20 (ప్రజాజ్యోతి): సినిమా టికెట్ ధరల పెంపు విషయంలో తెలంగాణ హైకోర్టు మరోసారి కీలక ఆదేశాలు జారీ చేసింది. 'మన శంకరవరప్రసాద్ గారు' సినిమాకు టికెట్ రేట్లు పెంచుకునేందుకు హోం శాఖ

మిగతా 12లో..



## ప్రజాజ్యోతి 2026 నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన రాష్ట్ర మంత్రులు

అబ్దుల్లాపూర్ మెట్టు జనవరి 20 (ప్రజాజ్యోతి): ప్రజాజ్యోతి 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ,రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, ఉద్యాన, మార్కెటింగ్,సహకార జౌళి శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు, తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య,శాస్త్ర సాంకేతిక శాఖ మాత్యులు దామోదర రాజనర్సింహ మంగళవారం వారి వారి కార్యాలయాల్లో సీనియర్ జర్నలిస్ట్,ప్రజా జ్యోతి రిపోర్టర్ దార్ల శ్రీనివాస్ తో కలసి ప్రజాజ్యోతి 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను వారి చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాజ్యోతి తెలుగు దినపత్రిక అక్షరాలను ఆయుధాలుగా మలచి సమాజంలో నెలకొన్న సమస్యలపై పోరాటం కొనసాగిస్తుందన్నారు. సమాజంలో నెలకొన్న సమస్యలను వెలికితీయడంలో ప్రజా జ్యోతి దినపత్రిక ముందు వరుసలో ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల కోసం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను ప్రతి గడపకు చేరేలా ప్రజాజ్యోతి దినపత్రిక తన వంతు కృషి చేయాలన్నారు.వార్తల సేకరణలో జర్నలిస్టుల పాత్ర ముఖ్యమైనది అన్నారు. పగలు రాత్రి అనే తేడా లేకుండా కుటుంబానికి సైతం దూరంగా ఉంటూ నిత్యం వార్తల సేకరణలో నిమగ్నం అవుతారన్నారు.అనతి కాలంలోనే ప్రజాజ్యోతి దినపత్రిక ఆసక్తికరమైన వార్త కథనాలను ప్రచురిస్తూ పాఠకుల హృదయాలను గెలుచుకుందన్నారు.

# సంపాదకీయం

## వరుస ఎన్నికలతో ఖజానాపై భారం !

ఎన్నికలంటే రాజకీయ పార్టీలకు పండగే. అలాగే ఓటర్లకు కూడా పండగలాగే సాగుతోంది. ఓట్ల పండగ ఎప్పుడు జరుగుతందన్న భావనలో ఓటర్లు ఉన్నారు. ఇంటికి కనీసం ఓ పదివేలయినా దక్కుతాయని భావిస్తున్నారు. నిజానికి తెలంగాణలో పంచాయితీ, పరిషత్, మున్సిపల్ ఎన్నికలు జరగాల్సి ఉండగా, ఇటీవల పంచాయితీ ఎన్నికలను పూర్తి చేశారు. అయితే ఈ ఎన్నికలన్నీ ఒకేదఫా నిర్వహించి ఉంటే ఖజానాపై భారం తప్పేది. ప్రజలకు భారం తప్పేది. కానీ రాజకీయ పార్టీలకు ముఖ్యంగా అధికార పార్టీకి విడతలుగా ఎన్నికలు జరగడం ఇష్టం. జమిలిగా ఎన్నికలు జరిపితే తాము అనుకున్నట్లుగా ఫలితాలు రాకుంటే అభాసుపాలవు తారు. అందుకే తొలుత పంచాయితీ ఎన్నికలు నిర్వహించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు మున్సిపల్ ఎన్నికలకు సన్నద్ధం అవుతోంది. బహుశా ఈ ఫిబ్రవరిలో పంచాయితీ ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. ఆ తరవాత మార్చిలో జడ్పీ ఎన్నికలు జరగవచ్చు. ఇలా విడతలుగా ఎన్నికలు జరిగినా.. ఖజానా గుల్లయినా రాజకీయ పార్టీలకు వచ్చే నష్టం లేదు. ఆ నష్టమేదో ప్రజలు పన్నుల రూపంలో భరిస్తారు. ఇకపోతే ఇప్పటికే రిజర్వేషన్లు ఖరారు కావడంతో రానున్న వారం రోజుల్లో కార్పొరేషన్, మున్సిపల్ ఎన్నికలకు షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉన్నట్లు రాజకీయవర్గాల్లో జోరుగా చర్చ జరుగుతోంది. వార్డులు, డివిజన్లు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల వారీగా రిజర్వేషన్లు ఖరారు చేయడంతో ఏ క్షణంలోనైనా ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. ఇందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం కూడా కసరత్తు చేస్తోంది. ఈక్రమంలో కాంగ్రెస్ పార్టీ మెజార్టీ మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌ను హస్తగతం చేసుకునేందుకు పక్కా ప్రణాళికలతో ముందుకు వెళ్తోంది. ప్రతీ పార్లమెంట్ నియోజకవర్గంలోని మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ క్యాండిడేట్లను గెలిపించుకునే బాధ్యతను మంత్రికి అప్పగించింది. ఒక్కో మంత్రిని ఇన్‌ఛార్జులుగా నియమించుకుంది. పార్లమెంట్ నియోజకవర్గానికో ఇన్‌చార్జీను నియమించింది. మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలు పార్టీ సింబల్ మీద జరగనుండడంతో అభ్యర్థుల ఎంపిక దగ్గరి నుంచి పోలింగ్ పూర్తయ్యేంత వరకు జాగ్రత్తగా వ్యవహరించాల్సి ఉంటుంది. ఎన్నికల సమయంలో ఏ చిన్న పొరపాటు జరిగినా గెలుపోటములపై ప్రభావం పడే అవకాశం ఉంటుంది. దీంతో ఎలాంటి పొరపాట్లు జరగకుండా అన్ని స్థానాల్లో గెలుపే లక్ష్యంగా అన్ని పార్టీలు వ్యూహారచనలో ఉన్నాయి. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల ప్రక్రియకు సంబంధించి ఒక కీలకమైన అడుగు పడింది. రాష్ట్ర మున్సిపల్ రిజర్వేషన్ల జాబితా ఖరారు కావడంతో, రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఈ వివరాలను తన అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. ఈ జాబితాలో మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు , వార్డుల వారీగా కేటాయించిన రిజర్వేషన్లను స్పష్టంగా పొందుపరిచారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 116 మున్సిపాలిటీ లు, 7 మున్సిపల్ కార్పొరేషన్లలో ఉన్న 2,996 వార్డులు , డివిజన్లకు ఈ ఎన్నికలు నిర్వహించనున్నారు. ఇప్పటికే రాష్ట్ర మంత్రివర్గం ఫిబ్రవరి నెలలో ఈ ఎన్నికల నిర్వహణకు ఆమోదాన్ని తెలిపింది. ప్రస్తుతం రిజర్వేషన్ల ప్రక్రియ కూడా విజయవంతంగా పూర్తి కావడంతో, ఎన్నికల నిర్వహణకు ఉన్న ప్రధాన అడ్డంకి తొలగిపోయింది. ఈ నేపథ్యంలో, రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఏ క్షణంలోనైనా అధికారికంగా మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసే అవకాశం ఉంది. అభ్యర్థులు , రాజకీయ పార్టీలు ఈ రిజర్వేషన్ల ఆధారంగా తమ ప్రచార వ్యూహాలను సిద్ధం చేసుకునే పనిలో నిమగ్న మయ్యారు. ఇకపోతే ఇప్పటికే మున్సిపల్ చైర్మన్లు, వార్డుల రిజర్వేషన్లు ఖరారు కావడంతో పట్టణాల్లో ఎన్నికల వేడి ప్రారంభమైంది. ఇప్పటివరకు ఏ వార్డు ఎవరికి రిజర్వ్ అవుతుందోననే టెన్షన్‌తో ఉన్న ఆశావహులు రిజర్వేషన్లు ఖరారు కావడంతో టికెట్ కోసం ప్రయత్నాలు ప్రారంభించారు. ఇక ప్రధాన పార్టీలు గెలుపు గుర్రాలపై ఫోకస్ పెట్టాయి.

# మొదటి రోజున బిజీ బిజీ




మొదటిపేజీ తరువాయి..

స్టార్టప్‌లకు ఇజ్రాయెల్ మద్దతు ఇవ్వడంతో పాటు భాగస్వామ్యం పంచుకుంటుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సహా పలు రంగాల్లో



ఇజ్రాయిలీ స్టార్టప్‌లతో కలిసి తెలంగాణ పైలట్ ప్రోగ్రామ్‌లను ప్రారంభించనుంది. సౌదీ అరేబియాకు చెందిన ప్రముఖ పారిశ్రామిక సంస్థ 'ఎక్స్ పర్టైజ్' స్కిల్ యూనివర్సిటీతో భాగస్వామయ్యేందుకు ఆసక్తి వ్యక్తం చూపింది. సంస్థ ప్రెసిడెంట్ , సీఈఓ మొహమ్మద్ ఆశిఫ్, దావోస్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని 'తెలంగాణ రైజింగ్' ప్రతినిధి బృందంతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యా వ్యవస్థకు ఉద్యోగ అవకాశాలకు మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించాలనే లక్ష్యంతోనే యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామని తెలిపారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా పాఠ్యాంశాలు, ప్రాక్టికల్ శిక్షణ అందించడమే స్కిల్ యూనివర్సిటీ ప్రధాన ఉద్దేశమన్నారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. 2047 విజన్‌కు అనుగుణంగా తెలంగాణను భవిష్యత్‌కు సిద్ధమైన ప్రతిభా కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. ప్రాథమిక విద్య, ఆధునిక నైపుణ్యాలు, శిక్షణ, మెంటార్‌షిప్ ద్వారా 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక లక్ష్యం సాధించడమే ప్రభుత్వ సంకల్పమని తెలిపారు. భారతదేశంలో పూర్తిగా పరిశ్రమల ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న తొలి విశ్వవిద్యాలయం స్కిల్ యూనివర్సిటీయే నని ఆయన పేర్కొన్నారు. ఎక్స్ ప్టంల్గ÷జ్ సంస్థ సీఈఓ మొహమ్మద్ ఆశిఫ్ మాట్లాడుతూ.. ప్రతి ఏటా సుమారు 5వేల మంది నైపుణ్య కలిగిన సిబ్బందిని నియమించుకునే అవసరం తమకు ఉందని, ఆ అవసరాలను తీర్చేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీతో భాగస్వామ్యం చేసుకోవాలని ప్రతిపాదించారు. అవసరమైన అన్ని విభాగాల్లో శిక్షణను యూనివర్సిటీతో కలిసి ప్రారంభించాలనుకుంటున్నామని ఆయన స్పష్టం చేశారు. మిడిల్ ఈస్ట్ ప్రాంతంలో ఈ సంస్థ, పెట్రో కెమికల్స్, ఆయిల్ అండ్ గ్యాస్, ఎరువులు, స్టీల్, సిమెంట్,




వాటర్ ట్రీట్‌మెంట్, విద్యుత్ ఉత్పత్తి వంటి నైపుణ్యాధారిత రంగాల్లో ప్లాంట్ నిర్వహణ సేవలను అందిస్తోంది. ప్రపంచ టెక్ దిగ్గజం గూగుల్ సంస్థ వివిధ రంగాల్లో తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు ముందుకొచ్చింది. వ్యవసాయం, వాతావరణ మార్పు, పట్టణ కాలుష్య సమస్యల పరిష్కారంలో తెలంగాణ ప్రభుత్వంతో భాగస్వామ్యం పంచుకుంటామని తెలిపింది. ట్రాఫిక్ నియంత్రణ, సైబర్ సెక్యూరిటీ, వ్యవసాయం, స్టార్టప్‌లలో భాగస్వామ్యం పంచుకునేందుకు సంసిద్ధత వ్యక్తం చేసింది. దావోస్ వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గూగుల్ ఆసియా పసిఫిక్ ఏరియా (ఏపీఏసీ) ప్రెసిడెంట్ సంజయ్ గుప్తాతో సమావేశమయ్యారు. ప్రధానంగా వాతావరణంలో పెను మార్పులు, వ్యవసాయంపై దాని ప్రభావం, పట్టణ ప్రాంతాల్లో పెరుగుతున్న కాలుష్యం వంటి సమస్యల పరిష్కారాలపై సమగ్రంగా చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రాంతీయ ఆర్థిక వృద్ధికి తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి నమూనాను వివరించారు. కోర్ హైదరాబాద్ సిటీని కాలుష్య రహిత నగరంగా తీర్చిదిద్దే ప్రణాళికలను వివరించారు. ట్రాఫిక్ కంట్రోల్, సైబర్ సెక్యూరిటీ, స్టార్టప్ ఇన్నోవేషన్‌కు మరింత మద్దతు వంటి రంగాల్లో పరస్పర సహకారానికి ఉన్న అవకాశాలను ముఖ్యమంత్రి ప్రస్తావించారు. తొలి గూగుల్ ఫర్ స్టార్టప్స్ హబ్‌ను హైదరాబాద్లో ఏర్పాటు చేసినందుకు గూగుల్ బృందానికి ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలిపారు. వ్యవసాయ రంగంలో ఎరువుల అతిగా వినియోగం వల్ల ఏర్పడుతున్న సమస్యలు, రైతులకు అవగాహన కల్పించాల్సిన అవసరంపై ఈ సమావేశంలో ప్రతినిధుల బృందం చర్చించింది. సమస్యల పరిష్కారానికి, సమస్యలు తలెత్తకుండా నివారించేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.
గూగుల్ ఏపీఏసీ ప్రెసిడెంట్ శ్రీ సంజయ్ గుప్తా మాట్లాడుతూ, ట్రాఫిక్ నియంత్రణ, సైబర్ సెక్యూరిటీ, వ్యవసాయం, స్టార్టప్‌లు మరియు వాతావరణ మార్పు అంశాల్లో తెలంగాణకు పూర్తి స్థాయిలో మద్దతు అందించేందుకు గూగుల్ సిద్ధంగా ఉందని తెలిపారు. సీఎంతో పాటు సమావేశంలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన విస్తృత నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, బీఎఫ్ఎస్ఐ స్కిల్లింగ్, ఖాన్ అకాడమీ, ఫిజిక్స్ వాలాతో భాగస్వామ్యం, ఏఐ పాఠ్యాంశాల అమలును ప్రధానంగా ప్రస్తావించారు. ప్రభుత్వం పాఠశాలలకు ఉచిత విద్యుత్ సరఫరా, టీ-ఫైబర్ ద్వారా హైస్పీడ్ ఇంటర్నెట్ అందిస్తుందని వివరించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డితో పాటు ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా వస్తు వినియోగరంగంలో అగ్రగామిగా ఉన్న యూనిలీవర్ సంస్థ, హైదరాబాద్‌లో గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ (జీసీసీ) ఏర్పాటు చేసే అవకాశాలపై ఆసక్తి వ్యక్తం చేసింది. ప్రపంచ ఆర్థిక వేదిక -2026 సదస్సులో భాగంగా మంగళవారం దావోస్‌లో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని 'తెలంగాణ రైజింగ్' ప్రతినిధి బృందం యూనిలీవర్ చీఫ్ సప్లై చైన్ అండ్ ఆపరేషన్స్ ఆఫీసర్ వి÷-లలెమ్ ఉయిజెన్తో సమావేశమైంది. తెలంగాణలో జీసీసీ ఏర్పాటు అంశంపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్లకు కేంద్రంగా హైదరాబాద్ వేగంగా మారుతుందని వివరించారు. దీనిపై స్పందించిన వి÷-లలెమ్ ఉయిజెన్ హైదరాబాద్‌లో జీసీసీ ఏర్పాటు అవకాశాలను తమ సంస్థ సానుకూలంగా పరిశీలిస్తుందని తెలిపారు.ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో ఇప్పటికే మెక్‌డొనాల్డ్స్, హైనెకెన్, కాస్టకో వంటి ప్రముఖ ఎఫ్ఎంసీజీ (త్వరగా వినియోగ వస్తువుల) సంస్థల జీసీసీలు విజయవంతంగా పనిచేస్తున్నాయని చెప్పారు. తెలంగాణకు యూనిలీవర్ విలువైన భాగస్వామి అని, వేగవంతమైన అనుమతులు, లైసెన్సింగ్ ప్రక్రియలతో తెలంగాణ వ్యాపారాలకు అనుకూల రాష్ట్రంగా నిలుస్తోంది అని మంత్రి పేర్కొన్నారు.సమావేశంలో పాల్గొన్న రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహా తెలంగాణ రైజింగ్ బృందం, తెలంగాణలోని పారిశ్రామిక పార్కుల్లో త్వరగా వినియోగ వస్తువుల (ఎఫ్ఎంసీజీ) తయారీ రంగంలో పెట్టుబడుల అవకాశాలను పరిశీలించాలని యూనిలీవర్‌ను ఆహ్వానించారు. వాతావరణ పరిరక్షణ, నీటి వినియోగంలో సానుకూలత, ఎ÷-లాస్టిక్ వినియోగ తగ్గింపు వంటి యూనిలీవర్ లక్ష్యాలను, తెలంగాణ రాష్ట్రం చేపడుతున్న పునరుత్పాదక శక్తి, నీటి సంరక్షణ, సర్క్యులర్ ఎకానమీ కార్యక్రమాలతో అనుసంధానం చేసే అంశాలపై కూడా చర్చలు జరిగాయి.

# సిట్టు.. లట్టు.. పొట్టుకు భయపడం

మొదటిపేజీ తరువాయి..

చేశారని.. విచారణ పేరుతో సమయం వృధా చేశారని అన్నారు. నోటీసులు వస్తే పారిపోమని.. ఎన్ని విచారణలు అయినా ఎదుర్కొంటామన్నారు. ప్రత్యేక తెలంగాణ కోసం సమైక్య రాష్ట్రంలో ఎన్నో కేసులు ఎదుర్కొన్నామని చెప్పారు. ప్రభుత్వాన్ని విమర్శిస్తే కేసులు పెడుతున్నారని.. కేసులు, అరెస్టులు మాకు కొత్తేమి కాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కుంభకోణాలకు నిలయంగా మారిందని.. మంత్రుల మధ్య వాటాల పంచాయతీ నడుస్తోందని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి బావమరిది సింగరేణిలో వేల కోట్ల రూపాయల కుంభకోణానికి తెరతీశాడని.. ఈ స్కామ్‌ను బట్టబయలు చేసినందుకు ఫోన్ ట్యాపింగ్ కేసులో నోటీసులు ఇచ్చి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బొగ్గు స్కాంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. తనను అక్రమ కేసుల్లో ఇరికించేందుకు ప్రయత్నిస్తున్నారు.. ధైర్యం ఉంటే రాజకీయంగా ఎదుర్కోవాలని సవాల్ విసిరారు. దమ్ముంటే నన్ను విచారణ చేసినప్పుడు తీసిన వీడియో బైట పెట్టాలని.. అంతే కానీ చిల్లర లీకులు ఇవ్వొద్దని అన్నారు. ఇది లీకుల ప్రభుత్వం, స్కాముల ప్రభుత్వమని విమర్శలు గుప్పించారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని.. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు తిరగబడే రోజులు ముందే ఉన్నాయన్నారు. రేవంత్ రెడ్డి తాటాకు చప్పుళ్లకు భయపడనని మాజీ మంత్రి హరీశ్‌రావు స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి బామ్మర్ది బాగోతం పొద్దున బయటపెడితే సాయంత్రం నోటీసులు ఇచ్చారని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. సిద్దిపేటలో ఉంటే రాత్రి మా ఇంటి వద్ద సిబ్బందికి నోటీసులు ఇచ్చి వెళ్లారని తెలిపారు. చట్టాన్ని గౌరవించి నేను రాత్రి సిద్దిపేట నుంచి వచ్చి, ఇవాళ సిట్ విచారణకు వెళ్తున్నానని పేర్కొన్నారు. సిట్ విచారణకు బయల్దేరి వెళ్లేముందు హైదరాబాద్‌లోని కోకాపేట నివాసం వద్ద హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. నిన్న బొగ్గు స్కాం బయట పెడితే ఒక్క మంత్రి, ఒక్క కాంగ్రెస్ నాయకుడు మాట్లాడలేదని హరీశ్‌రావు తెలిపారు. దండుపాళ్యం ముఠా వాటాలు పంచుకోవడంలో ఎలా తన్నుకుంటున్నారో బయట పెట్టానని పేర్కొన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల ముందు అవినీతి బండారం బయట పడితే నష్టం జరుగుతుందని రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడ్డారని విమర్శించారు. సమైక్య రాష్ట్రంలో ఉద్యమంలో ఎన్నో కేసులు ఎదుర్కొన్నామని.. ఎన్నో నిర్బంధాలను ఎదుర్కొన్నామని తెలిపారు. తాము తెలంగాణ ఉద్యమకారులమని.. కేసీఆర్ తయారుచేసిన సైనికులమని తెలిపారు. రేవంత్ రెడ్డి పిట్ట బెదిరింపులకు భయపడమని స్పష్టం చేశారు. ఆరు గ్యారంటీలు ఏమయ్యాయి. మహిళలకు మహాలక్ష్మి ఏమైంది. అవ్వతాతలకు రూ.4వేల పింఛన్ ఎప్పుడు ఇస్తావని అడిగామని హరీశ్‌రావు తెలిపారు. హిల్ట్ పాలసీ, పవర్ స్కాం, భూ కుంభకోణాలు బయటపెట్టినామని పేర్కొన్నారు. నీ వాటాల విషయం ప్రజలకు అర్థమైందని డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నావని మండిపడ్డారు. కృష్ణా, గోదావరి నీళ్లను ఏపీకి అప్పనంగా కట్టబెడుతూ తెలంగాణకు ద్రోహం చేస్తుంటే చూస్తూ ఊరుకోక నీ బండారం బయట పెట్టినామని తెలిపారు. అసెంబ్లీ లోపల, బయట నిలదీసినామని పేర్కొన్నారు. పంచాయతీ ఎన్నికల ముందు కేటీఆర్‌కు నోటీసులు ఇచ్చారని.. మున్సిపల్ ఎన్నికల ముందు నాకు నోటీసులు ఇచ్చావని మండిపడ్డారు. మున్సిపల్ ఎన్నికలు ఉన్నాయని బతుకమ్మ చీరెలు పంపిణీ చేస్తామంటున్నారని.. పట్టణాల్లో వడ్డీలేని రుణాలు ఇస్తున్నారని హరీశ్‌రావు తెలిపారు. మాకు నోటీసులు ఇచ్చి, ప్రజల్ని ఎంగేజ్ చేస్తున్నాడని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఒత్తిడిని సీఎం రేవంత్ రెడ్డి తట్టుకోలేక పోతున్నాడని అన్నారు. సర్పంచ్



ఎన్నికల్లో రేవంత్ రెడ్డి అంచనాలు తప్పాయని అన్నారు. 40 శాతం స్థానాల్లో బీఆర్ఎస్ విజయం సాధించిందని అన్నారు. దీంతో మున్సిపల్ ఎన్నికల్లో అయినా లాభం పొందాలని కేసులు, విచారణ అంటున్నాడని మండిపడ్డారు. రెండేళ్ల నుంచి రేవంత్ రెడ్డి ఇదే డ్రామా ఆడుతున్నాడని తెలిపారు. గతంలో నాపై ఫోన్ ట్యాపింగ్ కేసు పెడితే, సుప్రీంకోర్టు చెంప చెల్లుమని పించేలా తీర్పునిచ్చిందని అన్నారు. న్యాయం మావైపు ఉంది కాబట్టి హైకోర్టులో కూడా గెలిచామని తెలిపారు. అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచిందని.. ఇదే సీరియల్ ఇంకా ఎన్ని రోజులు నడుపుతావని మండిపడ్డారు. నువ్వు ఎన్ని డైవర్షన్లు చేసినా మీ స్కాంలు బయటపెడుతూనే ఉంటామని స్పష్టం చేశారు. ఆంధ్రాకు అమ్ముడుపోయిన దానిపై నిలదీస్తూనే ఉంటామన్నారు. బొగ్గు స్కాంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి లేఖ రాస్తున్నానని హరీశ్‌రావు తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కయ్యింది నిజం కాకపోతే సీబీఐ విచారణ చేయాలని డిమాండ్ చేశారు. తన బామ్మర్దితో కలిసి రేవంత్ రెడ్డి చేస్తున్న స్కాంపై విచారణ జరిపించాలన్నారు. నైనీ బ్లాక్ ఒక్కటే కాదు.. అన్ని టెండర్లను రద్దు చేయాలన్నారు. దీనిపై సీబీఐ విచారణ జరిపించాలన్నారు. బీజేపీ వెంటనే స్పందించి దొంగలను అరెస్టు చేయాలని, అవినీతి సొమ్మును కక్కించాలని డిమాండ్ చేశారు. సింగరేణి డబ్బులతో సీఎం రేవంత్ రెడ్డి ఫుట్‌బాల్ ఆడుతున్నాడని.. షోకుల కోసం సింగరేణి డబ్బులు ఖర్చు చేస్తుంటే కిషన్ రెడ్డి ఎందుకు మాట్లాడటం లేదని హరీశ్‌రావు ప్రశ్నించారు. న్యాయ వ్యవస్థ మీద తనకు నమ్మకం ఉందని హరీశ్‌రావు తెలిపారు. నేను తప్పు చేయలేదు.. కేవలం బురదజల్లే ప్రయత్నంలో భాగంగానే ఈ కేసు పెట్టారని పేర్కొన్నారు. ఇది రాజకీయ డ్రామా అని అన్నారు. మేం భయపడం.. ఎన్నిసార్లు పిలిచినా విచారణకు వెళ్తామని స్పష్టం చేశారు. ఈ కేసులో రేవంత్ రెడ్డి నన్ను ఎంత ఇన్వాల్వ్ చేసినా సుప్రీంకోర్టు, హైకోర్టు కొట్టివేసిందని తెలిపారు. నీ అవినీతి కుంభకోణాలు బయటపెడతామని.. తెలంగాణ ప్రజల పక్షాణ ప్రశ్నిస్తూనే ఉంటామని హెచ్చరించారు. ఇదిలావుంటే ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్యే మంత్రి హరీష్ రావు విచారణ ముగిసింది. జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో దాదాపు 7 గంటల పాటు సిట్ అధికారులు ఆయనపై ప్రశ్నల వర్షం కురిపించారు. హరీష్ రావు స్టేట్‌మెంట్ రికార్డ్ చేశారు. విచారణ ముగిసిన తర్వాత జూబ్లీహిల్స్ పీఎస్ నుంచి నేరుగా ఆయన తెలంగాణ భవన్‌కు చేరుకున్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణకు హాజరు కావాలని సోమవారం హరీష్ రావుకు సిట్ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. సిట్ నోటీసుల మేరకు మంగళవారం ఉదయం 11 గంటలకు జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లోని సిట్ కార్యాలయంలో ఆయన విచారణకు హాజరయ్యారు. సిట్ చీఫ్ సజ్జనార్ నేతృత్వంలో దాదాపు ఏడు గంటల పాటు అధికారులు ఆయనపై ప్రశ్నల వర్షం కురిపించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో మీ పాత్ర ఏంటి..? ఎవరెవరి ఫోన్లు ట్యాప్ చేయించారని సిట్ ఆయనను ప్రశ్నించినట్లు సమాచారం.

## ప్రశాంతంగా ముగిసిన టెట్ పరీక్షలు

మొదటిపేజీ తరువాయి..

మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు . రాష్ట్రవ్యాప్తంగా టెట్ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని.. జనవరి 30న టెట్ పేర్క్షలకు సంబందించిన కీ విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఈసారి టెట్ పరీక్షకు మొత్తం 82.09 శాతం మంది అభ్యర్థులు హాజరైనట్లు ప్రకటించారు టెట్ కన్వీనర్. టెట్ పేపర్-1, 2లకు కలిపి మొత్తం రెండు లక్షల 38 వేల మంది దరఖాస్తు చేసుకోగా..82.9 శాతం మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరైనట్లు తెలిపారు. ఈసారి ఇన్ సర్వీసు టీచర్లు 71 వేల 670 మంది టెట్ పరీక్షలకు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. ఉద్యోగంలో కొనసాగాలంటే టెట్ తప్పనిసరి అంటూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన క్రమంలో ఈసారి భారీ సంఖ్యలో పోటీ నెలకొంది. టెట్ ఫలితాలు ఫిబ్రవరి 10 నుంచి 16 తేదీల మధ్య విడుదలవుతాయని తెలుస్తోంది.

## ఇంటర్ విద్యార్థులకు ఉపశమనం

మొదటిపేజీ తరువాయి..

ఇదే నిబంధన నిరుడు అమలుకాగా, ఈసారి అమలు చేయనున్నారు. ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు ఇంటర్ వార్షిక పరీక్షలు జరుగనున్నాయి. 9లక్షలకు పైగా విద్యార్థులు పరీక్ష ఫీజు చెల్లించారు. ఇంటర్ ఇంగ్లిష్ ప్రాక్టికల్స్ ఈ నెల 21, 22 తేదీల్లో నిర్వహించనున్నారు. ఈ నెల 23న ఎథిక్స్ అండ్ హ్యూమన్ వ్యాల్యూస్, 24న ఎన్విరాన్‌మెంటల్ ఎడ్యుకేషన్ పరీక్షలు జరుగబోతున్నాయి. ఇవి ముగిసిన తర్వాత ఫిబ్రవరి 2 నుంచి 21 వరకు ప్రాక్టికల్ పరీక్షలు రానున్నాయి.

తెలంగాణ ప్రభుత్వము
నీటి పారుదల మరియు ఆయకట్టు అభివృద్ధి శాఖ
ఖమ్మం జిల్లా, సూపరింటెండింగ్ ఇంజనీరు, ఇరిగేషన్ సర్కిల్, కల్లూరు పరిధిలో జాలిముడి ప్రాజెక్ట్
టెండర్ నోటీస్ నెం. 27/2025-26 తేది: 19-01-2026
అంచనా మొత్తం రూ. 38,66,703.00 యొక్క నిర్మాణ పనికి సంబంధించిన టెండర్లు ఆహ్వానించడమైనది. టెండర్లు ది 20.01.2026 ఉ. 11.00 గం.ల నుండి 27.01.2026న ఉ. 11.00 గం.ల వరకు లభించును. గమనిక: మిగతా వివరాలకు ఇ-సైట్ www.tender.telangana.gov.in నందు చూడగలరు.
సం/- సూపరింటెండింగ్ ఇంజనీరు, ఇరిగేషన్ సర్కిల్, కల్లూరు
R.O.No.13973-PP/CL/ADVT/1/2025-26, Date:20.01.2026

# విశ్రాంతి ఎరుగక ప్రజాసేవలో మంత్రి జూపల్లి కృష్ణ రావు

• ప్రజా సమస్యలతో పాటు ప్రభుత్వ కార్యక్రమాల్లో బిజీ బిజీ • 48 గంటలు.. 1000 కిలోమీటర్ల 'మారథాన్' పర్యటన..
• ఒకే రోజులో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని 4 జిల్లాల్లో సుడిగాల పర్యటించిన వైనం





**ఖానాపూర్ జనవరి 20 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వ మంత్రి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జ్ జూపల్లి కృష్ణారావు అలసట పెరగకుండా 48 గంటల్లో 1000 కిలోమీటర్లు ప్రయాణం చేసి ఇటు ప్రభుత్వం ప్రజా సంక్షేమ కార్యక్రమాలు పాల్గొని ప్రజా నాయకుడిగా వెలుగొందారు వివరాల్లోకి వెళితే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా అర్ధరాత్రి తర్వాత నిర్మ?ల్ క?లెక్ట?రేట్ (ఐడీఓసీ) రాష్ట్ర కార్యాల?యంలో బ?స చేసిన మంత్రి జూప?ల్లికృష్ణారావు రాజకీయాల్లో శైలి ప్రత్యేకంగా ఉంటుంది.. మరికొందరి వేగం విలక్షణంగా ఉంటుంది. అయితే రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు.. ఈ రెండింటినీ మేళవించి తనదైన వినూత్న రీతిని ఆవిష్కరించారు. పాలనలో ఎప్పుడూ వినూత్న రీతిని అనుసరిస్తూ, తనకంటూ ఒక ప్రత్యేక ముద్ర వేసుకునే మంత్రి జూపల్లి కృష్ణారావు అలుపెరగని బాటసారిలా సాగించిన సుదీర్ఘ పర్యటన ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. కేవలం 48 గంటల కాల వ్యవధిలో సుమారు 1000 కిలోమీటర్ల మేర సాగిన ఈ పయనం, క్షేత్రస్థాయిలో ఆయన పనితీరుకు ఉన్న నిబద్ధతను, 'మంత్రి మార్కు' వేగాన్ని మరోసారి చాటిచెప్పింది. ఆదివారం మధ్యాహ్నం భాగ్యనగరం నుంచి ప్రారంభమైన ఈ ప్రస్థానం, అడవి బిడ్డల ఆరాధ్య దైవం మేడారం సమ్మక్క-సారలమ్మ గడప వరకు సాగింది. అక్కడ జరిగిన మంత్రివర్గ సమావేశంలో చురుగ్గా పాల్గొన్న ఆయన, సోమవారం వేకువజామునే వనదేవతల ఆశీస్సులు పొంది, అటు నుంచి అటే ఉమ్మడి ఆదిలాబాద్? జిల్లాకు ప?య?నించారు. ఒక సుడిగాలిలా సాగిన ఈ పర్యటనలో భాగంగా మంచిర్యాల జిల్లా చెన్నూరుకు చేరుకున్న ఆయ?న?.. మంత్రి వివేక్ వెంకటస్వామితో కలిసి పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. కేవలం ప్రారంభోత్సవాలకే పరిమితం కాకుండా, సర్పంచుల పరిచయ కార్యక్రమంతో పాటు రాబోయే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేస్తూ వారిలో నూతనోత్సాహాన్ని నింపారు. అక్కడి నుంచి కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని సిర్పూర్ కాగజ్ నగర్, వాంకిడి, ఆసిఫాబాద్ ప్రాంతాల మీదుగా సాగిన ఆయన ప్రయాణం రికార్డు స్థాయి వేగంతో కొనసాగింది. వరుస అభివృద్ధి పనులు, శంకుస్థాపనలతో జిల్లా యంత్రాంగాన్ని ఉరుకులు పెట్టించిన ఆయన, అదే జోరులో అటు నుంచి అటే ఆదిలాబాద్ జిల్లా కేస్లాపూర్ చేరుకుని నాగోబా దేవాలయంలో పూజలు ముగించుకుని, రాత్రి 11 గంటల సమయంలో నిర్మల్ ఉత్సవాల వేదికపైకి చేరుకున్నారు. అర్ధరాత్రి వేళ కూడా ప్రజాసమక్షంలో ఉత్సాహంగా గడిపిన ఆయన, అర్ధరాత్రి ఒంటి గంటకు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ (ఐడీఓసీ) రాష్ట్ర కార్యాలయంలో బస చేశారు. ఇలా తెలంగాణ రాష్ట్రంలో ఐడీఓసీ (సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం) రాష్ట్ర కార్యాలయంలో రెండు సార్లు బస చేసి రికార్డు సృష్టించారు మంత్రి జూపల్లి. కేవలం 48 గంటల కాలం.. ఉమ్మడి ఖమ్మం జిల్లా మినహా ఉత్తర తెలంగాణలో వెయ్యి కిలోమీటర్ల సుదీర్ఘ ప్రయాణం.. మధ్యలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని 4 జిల్లాలను ఒకే రోజు చుట్టివచ్చి .. వెరసి ఒక 'మారథాన్' పర్యటనతో ఆయన రాజకీయ క్షేత్రంలో రికార్డు సృష్టించారు. విశ్రాంతిని సైతం విస్మరించి, ప్రజల కోసం పరుగు తీయడమే తన నైజమని ఈ సుడిగాలి పర్యటన ద్వారా ఆయన మరోసారి నిరూపించారు. మంగళవారం ఉదయం రోడ్డు భద్రతా ఉత్సవాల్లో భాగంగా అరైవ్ అలైవ్" పేరిట నిర్వహించిన ప్రచారం కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జానకీ షర్మిళ, ఇతర అధికారులతో కలిసి పాల్గొని పతంగులను ఎగుర వేశారు. అనంతరం 9 గంటలకే మళ్లీ రోడ్డెక్కి మధ్యాహ్నం 12 గంటల కల్లా రాజధానికి చేరుకున్నారు. ఒకే రోజులో ఉమ్మడి ఆదిలాబాద్‌లోని నాలుగు జిల్లాలను సందర్శించి, అధికారిక బాధ్యతలను నెరవేరుస్తూనే పార్టీ పటిష్టతకు కృషి చేయడం ఆయన 'కార్యదక్షతసకు నిదర్శనం. ఈ 48 గంటల పర్యటన జూపల్లి అకుంఠిత దీక్షకు, ప్రజా సేవ పట్ల ఉన్న మక్కువకు ఒక సజీవ సాక్ష్యంగా నిలుస్తోంది. ఆసిఫాబాద్ వరకే కార్యక్రమాలను ముగించుకుని హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణం కావాల్సి ఉండగా.. ఆదిలాబాద్ జిల్లా కేస్లాపూర్ నాగోబా దర్శనం, అనంతరం అర్ధరాత్రి నిర్మల్ ఉత్సవాల్లో పాల్గొని, రాత్రి ఒంటి గంట తర్వాత ఐడీఓసీ కార్యాలయంలో బస చేయడం కొస మెరుపు. మంత్రి పయనించిన రూట్ మ్యాప్ రూట్ మ్యాప్ హైలైట్స్:లి హైదరాబాద్, మేడారం (మంత్రివర్గ సమావేశం) (మధ్యాహ్నం 12 గంటలకు)లి మేడారం చెన్నూరు ( సోమవారం ఉదయం అభివృద్ధి పనులకు శంకుస్థాపన మున్సిపల్ ఎన్నికలపై సమీక్ష)లి చెన్నూరు కాగజ్ నగర్ (అభివృద్ధి కార్యక్రమాలు) కాగజ్ నగర్ వాంకిడి (అభివృద్ధి కార్యక్రమాలు) వాంకిడిఆసిఫాబాద్ (అభివృద్ధి కార్యక్రమాలు) ఆసిఫాబాద్ కేస్లాపూర్ నాగోబా దర్శనం కేస్లాపూర్ నిర్మల్ (నిర్మల్ ఉత్సవాలు) నిర్మల్ జిల్లా కేంద్రంలో అర్ధరాత్రి 1 గంటకు బస నిర్మల్ (మంగళవారం ఉదయం 9 గంటలకు) తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ తిరుగు ప్రయాణం అయ్యారు ఈ రకంక అత్యంత శ్రమించి ఉమ్మడి ఆదిలాబాద్ అడుగుల జిల్లాలోని నాలుగు జిల్లాల్లో పర్యటనలు విజయవంతంగా చేసుకోవడం పట్ల అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో పాటు వివిధ పార్టీ నాయకులు ప్రజలు మంత్రి కృష్ణారావుతీరును అభినందిస్తున్నారు. జిల్లా పార్టీ అధ్యక్షులు ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ప్రశంస : ఇదిలా ఉండగా నిర్మల్ జిల్లాలో వివిధ పర్యటనలో పాటు ఖానాపూర్ నియోజకవర్గం లోని ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్ నాగోబా గిరిజన ఆరాధ్య దైవమైన నాగదేవతను దర్శించుకోవడం ప్రజలతో పార్టీ నాయకులతో ఇందాక ప్రశాంతంగా మాట్లాడి కష్టసుఖాలు తెలుసుకోవడం మంత్రి ఆదర్శనీయమని పంచుల అధ్యక్షులుగా ఖానాపూర్ ఎమ్మెల్యేగా బొజ్జు పటేల్ కొనియాడారు.

# నిర్మల్ జిల్లా చరిత్రను, సాంస్కృతిక వారసత్వాన్ని చాటి చెప్పేందుకె ఉత్సవాలు

• నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు ఖానాపూర్ శాసనసభ్యులు
• కార్యక్రమంలో పాల్గొన్న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి





**ఖానాపూర్ జనవరి 20 (ప్రజాజ్యోతి) :** జిల్లా కేంద్రంలోని నిర్మల్ జిల్లా చరిత్రను, సాంస్కృతిక వారసత్వాన్ని చాటి చెప్పేందుకు నిర్మల్ ఉత్సవాలలో పాల్గొన్న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జీ మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు గారు, నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పాల్గొన్నారు. నిర్మల్ జిల్లా చరిత్రను, సాంస్కృతిక వారసత్వాన్ని చాటి చెప్పేందుకు నిర్మల్ ఉత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో గొప్ప విషయం అని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. సోమవారం రాత్రి నిర్మల్ ఉత్సవాల కార్యక్రమ ప్రారంభోత్సవానికి మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మంత్రికి గుస్సాడి నృత్యాలతో స్వాగతం పలికారు. ఇంచార్జీ మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు తో కలిసి జ్యోతి ప్రజ్వలన గావించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నిర్మల్ ఉత్సవాల పేరిట గొప్పదైన కార్యక్రమం నిర్వహిస్తున్నారని కితాబిచ్చారు. సాంస్కృతిక కార్యక్రమాలు వివిధ రకాలైన స్టాల్స్ ఇన్నోవేటివ్, ఇన్ఫర్మేషన్ గా చక్కగా ఉన్నాయన్నారు. నిర్మల్ ఉత్సవాలను నిర్వహిస్తున్న అధికారులందరికీ, భాగస్వామ్యమైన ప్రజలకు ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా సంస్కృతి, చరిత్ర వివరాలు వెలికి తీయడంతో పాటు పర్యాటక ప్రాంతాల వివరాలు సమాజానికి తెలిసి, పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి దోహదపడుతుందని ఖానాపూర్ "ప్రజా జ్యోతి" తో అన్నారు. నిర్మల్ చూస్తా వాళ్ళ పేరిట గొప్ప కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న కలెక్టర్‌కు, అధికారులకు అభినందనలు తెలియజేశారు. ప్రభుత్వ సహకారంతో ఈ సంవత్సరం నిర్మల్ ఉత్సవాలను నిర్వహించుకోవడం గర్వించదగ్గ విషయమని అన్నారు. ప్రభుత్వం ఇటువంటి వినూత్న కార్యక్రమాలను ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ దానసరి సీతక్క ఉన్నప్పుడు నిర్మల్ ఉత్సవాలు మొదటి ప్రారంభంచమన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా లో ఉట్నూర్ మండల కేంద్రంలో రాజుల కొట్టా, ఆదివాసుల ఆరాధ దైవం కేసలాపూర్ నాగోబా టెంపుల్, డెమ్మల రాజుల గుట్ట, నిర్మల్ కోటలు, ఇలాంటి సంప్రదాయా, కట్టడాలు ఉన్నాయని వివరించారు. ఈ నిర్మల్ ఉత్సవాల కార్యక్రమంలో ఎస్పీ జానకి షర్మిల, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఏఎస్పి సాయికిరణ్, ఆర్డీఓ రత్నకళ్యాణి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ ఉత్సవాల నిర్వహణ భేష్

• రాష్ట్ర ప్రొహిబిషన్, ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి • (జిల్లా ఇంచార్జి మంత్రి) జూపల్లి కృష్ణారావు




**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జనవరి 20, (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా చరిత్ర, సాంస్కృతిక వారసత్వాన్ని చాటి చెప్పే వేదికగా నిర్మల్ ఉత్సవాలు సోమవారం వైభవోపేతంగా ప్రారంభమయ్యాయి. నిర్మల్ జిల్లా చరిత్రను, సాంస్కృతిక వారసత్వాన్ని ప్రజలకు పరిచయం చేసే ఉద్దేశంతో ఈ ఉత్సవాలను నిర్వహించడం అభినందనీయమని జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సోమవారం రాత్రి నిర్వహించిన నిర్మల్ ఉత్సవాల ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మంత్రికి గుస్సాడి నృత్యాలతో ఘన స్వాగతం పలికారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్‌తో కలిసి మంత్రి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్ని స్టాళ్లను సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, నిర్మల్ ఉత్సవాల పేరిట ఎంతో గొప్ప కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని ప్రశంసించారు. వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు, వినూత్నంగా ఏర్పాటు చేసిన సమాచారాత్మక స్టాళ్లు ఆకట్టుకుంటున్నాయని అన్నారు. ఈ ఉత్సవాల నిర్వహణలో పాల్గొన్న అధికారులకు, ప్రజలకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా జిల్లా సంస్కృతి, చరిత్ర వెలుగులోకి రావడంతో పాటు పర్యాటక ప్రాంతాలపై అవగాహన పెరిగి, పర్యాటక అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. "నిర్మల్ ఉత్సవాలు" పేరిట గొప్ప కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న జిల్లా కలెక్టర్‌కు, అధికారులకు అభినందనలు తెలిపారు. నిర్మల్ జిల్లా చరిత్ర, సాంస్కృతిక వారసత్వాన్ని చాటి చెప్పేందుకే నిర్మల్ ఉత్సవాలు

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ :** జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, ఘనమైన చరిత్ర కలిగిన నిర్మల్ జిల్లా విశేషాలు, సంస్కృతి, సంప్రదాయాలను గుర్తు చేసుకునేందుకు ఈ ప్రత్యేకమైన నిర్మల్ ఉత్సవాలను ప్రారంభించామని తెలిపారు. ఈ ఉత్సవాల ద్వారా జిల్లా చరిత్రను భవిష్యత్ తరాలకు అందించే అవకాశం లభిస్తుందన్నారు. జిల్లా ప్రజలందరూ ఈ వేడుకల్లో పాల్గొనేలా అన్ని సౌకర్యవంతమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చెప్పారు. నేటి నుంచి ఈ నెల 23వ తేదీ వరకు ఐదు రోజుల పాటు ఉత్సవాలు నిర్వహించబడతాయని తెలిపారు. ప్రతిరోజూ ఉదయం 11 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ఉత్సవాలు కొనసాగుతాయని, సాయంత్రం 7 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని వివరించారు.

గత సంవత్సరం అధికారుల సమన్వయం, ప్రజల భాగస్వామ్యంతో ఉత్సవాలు విజయవంతమయ్యాయని, ఈ సంవత్సరం మరింత ఉత్సాహంతో రెట్టించిన కార్యక్రమాలతో విజయవంతంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ, ప్రభుత్వ సహకారంతో ఈ సంవత్సరం నిర్మల్ ఉత్సవాలను నిర్వహించుకోవడం గర్వించదగ్గ విషయమని అన్నారు. ప్రభుత్వం ఇటువంటి వినూత్న కార్యక్రమాలను ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ జానకి షర్మిల, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఏఎస్పీ సాయికిరణ్, ఆర్డీఓ రత్నకళ్యాణి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# "లక్ష్మీపూర్‌లో నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం"

**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 20 ప్రజా జ్యోతి :** వాంకిడి మండలం, లక్ష్మీపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని బోరింగ్ పూర్వం రెండు సంవత్సరాలుగా పాడయి, ఎలాంటి మరమ్మత్తులు జరగకుండా నిర్లక్ష్యానికి గురి అయ్యింది.

ఈ సమస్యను గమనించిన సర్పంచ్ కమ్మరి చిన్న టార్రే శ్రీనివాస్ ఆధ్వర్యంలో బోరింగ్‌ను పూర్తిగా మరమ్మత్తు చేశారు. గ్రామవాసులు ఈ పునరుద్ధరణతో ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. శ్రమ వలన గ్రామంలో తాగునీటికి సంబంధించిన సమస్యలు పెద్దగా తగ్గాయని, ముఖ్యంగా ఎండకాల సమయంలో నీటి సరఫరా సులభమైందని వారు తెలిపారు. సర్పంచ్ శ్రీనివాస్ మరియు పంచాయతీ సభ్యుల కృషికి ప్రతి గ్రామవాసి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ ప్రాజెక్ట్ ద్వారా గ్రామంలో జీవన ప్రమాణాలు మెరుగుపడినందుకు, సమూహం స్థాయిలో అభివృద్ధికి మంచి ఉదాహరణ ఏర్పడిందని స్థానికులు అభిప్రాయపడ్డారు.



# ఘనంగా ప్రారంభమైన నిర్మల్ ఉత్సవాలు

• ఉత్సవాల్లో పాల్గొన్న జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, జిల్లా ఎస్పీ, జిల్లా కలెక్టర్




**నిర్మల్, జనవరి 20 (ప్రజా జ్యోతి) :** నిర్మల్ పట్టణంలో ఘనంగా నిర్మల్ ఉత్సవాలు ప్రారంభం అయ్యాయి.ఇందులో భాగంగా నిర్మల్ ఉత్సవాల్లో జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, పాల్గొని కార్యక్రమాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఈ సందర్భంగా ఎన్?టీఆర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కళాకారుల నృత్యాలు, జానపద ప్రదర్శనలు, సంప్రదాయ వాయిద్యాల ప్రదర్శనలను వారు తిలకించి కళాకారులను అభినందించారు. అలాగే స్థానిక హస్తకళా ఉత్పత్తుల స్టాళ్లను సందర్శించి, నిర్మల్ చిత్రకళ, చెక్క బొమ్మలు, ఇతర గ్రామీణ ఉత్పత్తులను పరిశీలించి ప్రోత్సహించారు.ఈ ఉత్సవాల్లో ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, అదనపు కలెక్టర్ ఫైజాన్ హైమద్, నిర్మల్ ఏఎస్పీ సాయి కిరణ్, ఇంకా జిల్లా ఉన్నతాధికారులు,కళాకారులు, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రమాద స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ

– ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలని అధికారులకు ఆదేశం
– రాత్రి సమయాల్లో వీలైనంత వరకు ప్రయాణాలు తగ్గించాలి
– జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల




**నిర్మల్, జనవరి 20 (ప్రజా జ్యోతి) :** నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలోని ఆర్‌టీసీ బస్ డిపో సమీపంలో ఉన్న వంతెన పై జరిగిన రోడ్డు ప్రమాద ఘటనలో నలుగురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. ఘటన సమాచారం అందగానే పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.గాయపడిన వారిని వెంటనే నిజామాబాద్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందజేశారు.ఈ ప్రమాద స్థలాన్ని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల సందర్శించి, ఘటనపై వివరాలు తెలుసుకున్నారు. ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.... రాత్రి సమయాల్లో వీలైనంత వరకు ప్రజలు ప్రయాణాలు తగ్గించాలని, అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే ప్రయాణాలు చేయాలని సూచించారు. వాహనదారులు వేగ నియంత్రణ పాటిస్తూ, రోడ్డు భద్రతా నియమాలను కచ్చితంగా పాటించాలని కోరారు. ఈ సందర్శనలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల తో పాటు భైంసా ఏ ఎస్పీ రాజేష్ మీన , భైంసా ఇన్స్పెక్టర్ సాయి కుమార్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# గోవుల అక్రమ రవాణా

– తప్పుడు ప్రచారం పై స్పష్టీకరణ – చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే కఠిన చర్యలు తప్పవు
– నిర్మల్ ఏఎస్పీ సాయి కిరణ్



**నిర్మల్, జనవరి 20 (ప్రజా జ్యోతి) :** నిర్మల్ పట్టణంలోని జయశంకర్ చౌరస్తా వద్ద గోవుల్ని అక్రమంగా తరలిస్తున్నారని అనే ప్రచారం పేరుతో కొందరు వ్యక్తులు కంటైనర్?లో తరలిస్తున్న ఎద్దులను కావాలనే అడ్డుకోవడం జరిగింది. ఈ ఘటనకు సంబంధించి కొందరు వాస్తవాలు వక్రీకరించి, వర్గాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలా తప్పుడు ప్రచారం చేశారు. వాస్తవానికి సంబంధిత వాహనంలో ఎద్దులను నిబంధనలకు విరుద్ధంగా అధికంగా తరలించడం జరుగుతున్నట్లు గుర్తించడంతో, సంబంధిత వాహన యజమానిపై చట్ట ప్రకారం కేసు నమోదు చేయడం జరిగింది. ఆ ఎద్దులను గోశాలకు తరలించడం జరిగింది. అలాగే ప్రజల రాకపోకలకు, ట్రాఫిక్?కు ఆటంకం కలిగిస్తూ వాహనాన్ని అడ్డుకొని, విధుల్లో ఉన్న పోలీసు సిబ్బందికి భంగం కలిగించిన వ్యక్తులపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరిగింది.గోవులకు సంబంధించి ఏవైనా అనుమానాస్పద సమాచారం ఉంటే ప్రజలు నేరుగా పోలీసులకు తెలియజేయాలని, అటువంటి సమాచారంపై వెంటనే విచారణ చేసి అవసరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అంతేగానీ చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని రోడ్లపై వాహనాలను అడ్డుకోవడం, ట్రాఫిక్?కు ఆటంకం కలిగించడం, పోలీసు విధులకు భంగం కలిగించేలా ప్రవర్తించడం వంటి చర్యలను సహించబోమని,అటువంటి ఘటనల్లో పాల్గొనేవారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నిర్మల్ ఏఎస్పీ తెలియ జేశారు.

# అరైవ్ అలైవ్ రోడ్ సేఫ్టీ

– రోడ్డు భద్రతే లక్ష్యంగా కొనసాగుతున్న అరైవ్ అలైవ్ కార్యక్రమం
– అరైవ్ అలైవ్ పేరిట గాలి పటాలు ఎగరేసి సందేశం ఇచ్చిన జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు




**నిర్మల్, జనవరి 20 (ప్రజాజ్యోతి) :** రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి ప్రతిపాదించిన అరైవ్ అలైవ్ రోడ్ సేఫ్టీ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొని ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా అరైవ్ అలైవ్ అనే నినాదంతో గాలి పటాలను ఎగురవేసి రోడ్డు భద్రతపై ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలందరూ క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలంటే డిఫెన్సివ్ డ్రైవింగ్ నియమాలు తప్పనిసరిగా పాటించాలని, వాహనదారులు హెల్మెట్ ధరించడం, సీటుబెల్ట్ వాడకం, ట్రాఫిక్ నియమాలు పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చని సూచించారు.రాష్ట్ర వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో బాధ్యతాయుతమైన డ్రైవింగ్?పై అవగాహన పెంపొందించడం ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, నిర్మల్ ఏఎస్పీ సాయి కిరణ్ , పోలీసు అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బెండర సర్పంచ్ ఆధ్వర్యంలో ప్రజాజ్యోతి క్యాలెండర్ ఆవిష్కరణ



**కొమరం భీం జిల్లా ప్రతినిధి జనవరి 20 ప్రజా జ్యోతి :** కొమరం భీం జిల్లా కేంద్రంలోని వాంకిడి మండల బెండరా గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ నాగోసే భాగ్యశ్రీ అన్నారావు పంచాయతీ పాలకవర్గం ప్రజా జ్యోతి కొమరం భీం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ బైరగోని సతీష్ గౌడ్ అధ్వరంలో ప్రజా జ్యోతి తెలుగు దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పేద ప్రజల సమస్యలను అనునిత్యం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారా కృషి ఎంతో సంతోషకరమని ప్రజా జ్యోతి పేద ప్రజల గుండెచప్పుడు మరెన్నో ప్రజా సమస్యల పరిష్కారానికి మార్గదర్శకం కావాలన్నారు. కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ వార్డు సభ్యులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రెండు, ఆరవ డివిజన్లలో బీఆర్ఎస్ ప్రచారానికి శ్రీకారం

## శాంతి భూషణ్ పర్వతాలు ఆధ్వర్యంలో ప్రజల్లోకి బీఆర్ఎస్ శ్రేణులు

మహబూబ్‌నగర్, జనవరి 20 ( ప్రజా జ్యోతి బ్యూరో ): మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలో జరిగే ఎన్నికలకు సంబంధించి, రెండో మరియు ఆరవ డివిజన్లలో బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ ఎన్నికల ప్రచారాన్ని శాంతి భూషణ్, పర్వతాలు ఆధ్వర్యంలో మంగళ వారం అధికారికంగా






ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ, బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. మున్సిపాలిటీ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, పట్టణ ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బీఆర్ఎస్ పని చేస్తోందని నాయకులు పేర్కొన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో గేట్ చెన్నయ్య, శివరాములు, బుచ్చిబాబు, రాములు, పోలీస్ వెంకటయ్య, ఈశ్వర్, కామాల్, జహంగీర్ ప్రభు, గుణశేఖర్, నవీన్, ప్రవీణ్, మల్లేష్, గోపాల్, నర్సిములు, శంకర్ తదితరులు పాల్గొని పార్టీ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని ప్రజలను కోరారు. ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని, రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘన విజయం సాధిస్తుందన్న నమ్మకాన్ని నాయకులు వ్యక్తం చేశారు.

# బండ్ల గణేష్ సంకల్ప యాత్రకు రాజకీయ మద్దతు

–షాద్‌నగర్–తిరుమల పాదయాత్రలో పాల్గొన్న ఏపీ మిథున్ రెడ్డి

మహబూబ్‌నగర్, జనవరి 20 ( ప్రజా జ్యోతి బ్యూరో ) షాద్‌నగర్ నుంచి తిరుమల వరకు ప్రముఖ సినీ నిర్మాత బండ్ల గణేష్ చేపట్టిన సంకల్ప పాదయాత్రకు రాజకీయంగా విశేష మద్దతు లభిస్తోంది. మంగళవారం ఈ పాదయాత్ర భూత్పూర్ పట్టణానికి చేరుకున్న సందర్భంగా టీపీసీసీ ప్రధాన



కార్యదర్శి ఏపీ మిథున్ రెడ్డి పాదయాత్రలో పాల్గొన్నారు. కాలినడకన తిరుమల చేరుకొని శ్రీవారి దర్శనం చేసుకునే లక్ష్యంతో బండ్ల గణేష్ ఈ సంకల్ప యాత్రను చేపట్టారు. భూత్పూర్‌లో బండ్ల గణేష్‌తో కలిసి ఏపీ మిథున్ రెడ్డి పాదయాత్రలో నడుస్తు యాత్రకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా యాత్ర ఉద్దేశ్యాన్ని అభినందిస్తూ, ఆధ్యాత్మికతతో పాటు ప్రజల మధ్య ఐక్యతను పెంపొందించే ప్రయత్నంగా ఈ యాత్ర నిలుస్తుందని మిథున్ రెడ్డి పేర్కొన్నారు.

పాదయాత్ర సాగుతున్న మార్గంలో స్థానికులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొంటూ బండ్ల గణేష్‌కు, అతను చేపట్టిన సంకల్ప యాత్రకు మద్దతు తెలియ జేస్తున్నారు. బండ్ల గణేష్ తిరుమల చేరుకొని శ్రీవారి దర్శనంతో ఈ సంకల్ప యాత్రను పూర్తి చేయనున్నారు.

# రెచ్చగొట్టే వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలి

## ఖమ్మం సభలో చేసిన వ్యాఖ్యలపై సీఎం రేవంత్ రెడ్డిపై కేసు నమోదు చేయాలని అదనపు ఎస్పీకి పిర్యాదు

మహబూబ్‌నగర్, జనవరి 20 ( ప్రజా జ్యోతి బ్యూరో ) ఈ నెల 18న ఖమ్మంలో జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు రెచ్చగొట్టేలా ఉన్నాయని, వాటిపై కేసు నమోదు చేసి చట్టపర



మైన చర్యలు తీసుకోవాలని గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ యాదయ్య మంగళవారం అదనపు ఎస్పీకి పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి స్థాయి పదవిలో ఉండడమే కాకుండా స్వయంగా హోంశాఖను నిర్వహిస్తున్న వ్యక్తి బీఆర్ఎస్ జెండా దిమ్మెలను పగలగొట్టాలని, బీఆర్ఎస్ పార్టీని పాతాళంలో పాతి పెట్టాలని వ్యాఖ్యానించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. అలాగే బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులను కించపరిచేలా మాట్లాడటం ప్రజాస్వామ్యానికి, రాజకీయ సంస్కృతికి విరుద్ధమని ఆక్షేపించారు.శాంతి భద్రతలను కాపాడాల్సిన ముఖ్యమంత్రి రాజ్యాంగబద్ధమైన బాధ్యతను విస్మరించి, అసాంఘిక చర్యలను, నేరాలను ప్రోత్సహించేలా మాట్లాడటానికి కనీసం సిగ్గు లేదా అని వారు తీవ్రంగా ప్రశ్నించారు. ఒక కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రిగా ఉండి, తెలుగుదేశం పార్టీ పాట పాడటం ఏంటని కూడా వారు వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ కొడ్గల్, యదయ్య, ముడా మాజీ చైర్మన్ గంజి వెంకన్న, మత్స్య సంఘం మాజీ అధ్యక్షులు సత్యనారాయణ, మహబూబ్‌నగర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గణేష్ తదితరులు పాల్గొన్నారు. సీఎం వ్యాఖ్యలపై తక్షణమే స్పందించి, చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని వారు పోలీస్ అధికారులను కోరారు.

# పెబ్బేరు చరిత్ర గొప్పది

– చౌడేశ్వరి మాత ఆలయ అభివృద్ధికి రూ.5 లక్షల విరాళం
– ప్రత్యేక పూజల్లో పాల్గొన్న వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి, జనవరి 20 (ప్రజా జ్యోతి): వనపర్తి నియోజకవర్గంలోని పెబ్బేరు పట్టణంలోని చౌడేశ్వరి మాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా





పెబ్బేరు పట్టణానికి 300 సంవత్సరాలకు పైగా గొప్ప చరిత్ర ఉందని, అప్పుడే దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన మండలంగా పెబ్బేరు నిలిచిందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అన్నారు. చౌడేశ్వరి మాత ఉత్సవాల సందర్భంగా మంగళవారం ఆయన ఆలయ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే రూ.5 లక్షల విరాళాన్ని ప్రకటించి అందజేశారు. అనంతరం పెబ్బేరు పట్టణం చెలిమిల్లలో వేణుగోపాల స్వామి రథోత్సవం సందర్భంగా నిర్వహించిన అంతర్రాష్ట్ర వృషభరాజ బండలాగుడు పోటీల కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే, గ్రామీణ ప్రాంతాల్లో సంప్రదాయ క్రీడలకు ఎంతో ప్రాధాన్యం ఉందని పేర్కొన్నారు. వృషభరాజుల పోషణకు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న నిర్వాహకులను ఆయన అభినందించారు. పోటీలలో గెలుపు ఓటములు సహజమని, ఎవరు నిరుత్సాహానికి గురి కాకుండా ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలోని ప్రతి గ్రామానికి అభివృద్ధి, సంక్షేమ ఫలాలు చేరుతున్నాయని ఎమ్మెల్యే తెలిపారు.

ఈ కార్యక్రమంలో పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు ప్రమోదిని రెడ్డి, ఉపాధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు వెంకట్రాములు, నాయకులు రంజిత్ కుమార్, దయాకర్ రెడ్డి, యుగేందర్ రెడ్డి, రాములు యాదవ్, శ్రీరంగాపురం వర్కింగ్ ప్రెసిడెంట్ రెడ్డి చర్ల శ్రీహరి నాగరాజు, జయపాల్ రెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి, వెంకటరమణతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్బిఐ సామాజిక సేవ కార్యక్రమాలు ప్రశంసనీయం:ఎంపీ మల్లు రవి

గద్వాల జనవరి20 (ప్రజా జ్యోతి ప్రతినిధి): గ్రామాలను దత్తత తీసుకొని ఎస్బిఐ సామాజిక సేవా కార్యక్రమాలు



నిర్వహించడం అభినందనీయమని నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి అన్నారు.మంగళవారం ఎస్బిఐ చైర్మన్ శ్రీనివాసులు శెట్టి స్వగ్రామం మానవపాడు మండలం పెద్దపోతులపాడు గ్రామంలో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ కార్యక్రమాల్లో భాగంగా ఎస్బిఐ ఫౌండేషన్,భవిష్య భారత్ స్వచ్ఛంద సేవా సంస్థ సహకారంతో చేపట్టిన గ్రామ సేవ ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా ఎంపీ మల్లు రవితోపాటు,ఇతర అతిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామంలో నిర్వహించిన బహిరంగ సభలో ఎంపీ మల్లురవి మాట్లాడుతూ,ఎస్బిఐ చైర్మన్ శ్రీనివాసులు





శెట్టి స్వగ్రామం పెద్దపోతులపాడుతో పాటు చుట్టుపక్కల మరో నాలుగు గ్రామాల్లోనూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామ సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు.ఎస్బిఐ దేశంలో అన్ని బ్యాంకుల్లో కెల్లా నెంబర్ వన్ గా వెలుగు పొందుతోందని అలాంటి బ్యాంకుకు ఈ గ్రామ వాసి చైర్మన్గా ఉండడం గర్వకారణం అన్నారు.ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుండడంతో ఎస్బిఐ ప్రజల ఆదరాభిమానాలు పొందిందని పేర్కొన్నారు.తన స్వగ్రామంలోనూ ఎస్బిఐ ఫౌండేషన్ గ్రామ సేవ కార్యక్రమాలు ప్రారంభించాలని ఎంపీ ఈ సందర్భంగా కోరారు. ధరూర్,ఎర్రవల్లి చౌరస్తాలో కొత్తగా ఎస్బిఐ బ్రాంచ్ లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.వనపర్తి లో ఎస్బిఐ రీజనల్ కేంద్రం ఏర్పాటు చేసేందుకు స్థలం కావాలని చైర్మన్ అడిగితే ప్రభుత్వానికి నివేదిక పంపామని,త్వరలోనే రూ.25 కోట్ల విలువైన స్థలాన్ని ఉచితంగా ఇవ్వనున్నట్లు చెప్పారు.జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ మాట్లాడుతూ,పెద్దపోతులపాడు,చిన్న పోతులపాడు,చెన్నిపాడు,బొంకురూ, గోకులపాడు గ్రామాల్లో ఎస్బిఐ ఫౌండేషన్ రూ.4 కోట్లు వెచ్చించి విద్య,వైద్య,ఇతర రంగాల అభివృద్ధికి కృషి చేయడం సంతోషంగా ఉందన్నారు.అక్షరాస్యతలో వెనుకబడ్డ జోగులాంబ గద్వాల జిల్లా నుంచి ఎస్బిఐ చైర్మన్ గా ఎదిగిన శ్రీనివాసులు శెట్టిని ఆదర్శంగా తీసుకొని ఇక్కడి యువత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. పెద్దపోతుల పాడు గ్రామంలో పాఠశాల అభివృద్ధితో పాటు స్థానిక యువత ఆర్మీ,పోలీస్ ఉద్యోగాల్లో ప్రతిభ చాటేందుకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు.గ్రామంలో అంగన్వాడీ కేంద్రాన్ని నిర్మించేందుకు రూ.12 లక్షల నిధులు మంజూరు చేస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు.ఎస్బిఐ తెలంగాణ రాష్ట్ర సిజిఎం రాధాకృష్ణన్ మాట్లాడుతూ,చైర్మన్ స్వగ్రామంలో చేపట్టిన సేవా కార్యక్రమాలను స్ఫూర్తిగా తీసుకొని మరిన్ని ప్రాంతాల్లో ఎస్బిఐ ఫౌండేషన్ తన సేవలను విస్తరిస్తుందని అన్నారు. గ్రామస్తులు,ప్రజా ప్రతినిధుల సహకారంతో గ్రామ సేవ కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించనున్నట్లు చెప్పారు.అనంతరం ఎస్బిఐ చైర్మన్ చెల్లా శ్రీనివాసులు శెట్టి సందేశాన్ని,పెద్ద పోతులపాడు,చెన్నిపాడు గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనుల వీడియోలను ఎల్ఈడి తెరపై ప్రదర్శించారు.అంతకు ముందు పెద్ద పోతులపాడు ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో ఎస్బిఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను అతిధులు పరిశీలించారు.ఈ సందర్భంగా అక్కడి కల్నల్ సంతోష్ బాబు యువ శిక్షణ కేంద్రంలో క్రీడలు,ఇతర అంశాలపై శిక్షణ తీసుకుంటున్న యువతతో అతిధులు మాట్లాడి గ్రూప్ ఫోటో దిగారు.మొబైల్ పశువైద్య ఆరోగ్య సేవలందించే శాలిహోత్ర ఎక్స్ప్రెస్ వాహనాన్ని,వ్యర్థాల సేకరణకు వినియోగించే స్వచ్ఛత సాథీ వాహనాన్ని అతిధులు ప్రారంభించారు.అనంతరం చెన్నిపాడు జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఎస్బిఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సైన్స్,కంప్యూటర్ ల్యాబ్ లను అతిథులు ప్రారంభించారు.అక్కడి విద్యార్థులకు ఎస్బిఐ ఆధ్వర్యంలో ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేశారు.బహిరంగ సభలో పలువురు పేద విద్యార్థులకు ఎస్బిఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉపకార వేతనాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు,మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు,అలంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప,భవిష్య భారత్ స్వచ్ఛంద సేవా సంస్థ మేనేజింగ్ ట్రష్టి హరిప్రసాద్,ఎస్బిఐ ఫౌండేషన్ సీఈవో స్వపన్ ధర్,ఫౌండేషన్ అధ్యక్షుడు జగన్నాథ్ సాహో,ఎస్బిఐ రీజినల్ మేనేజర్ సునీత తనం,భవిష్య భారత్ డైరెక్టర్ హేమంత్ కుమార్,గ్రామ సేవ కోఆర్డినేటర్ సిద్ధ లింగేష్,సర్పంచులు,ఇతర ప్రజాప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# కన్యాకాపరమేశ్వరి ఆలయం సమీపంలో భారి మంటలు

అదుపు చేసిన ఫైర్ సిబ్బంది

నాగర్ కర్నూల్ , జనవరి 20ప్రజా జ్యోతి: నాగర్ కర్నూల్ పట్టణంలోని కన్యకాపరమేశ్వరి దేవాలయం ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో గోడ అవుతలివైపు ఉన్న చెత్త కుప్పలలో మంగళవారం సాయంత్రం ఆకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. కాలని ప్రజలు అప్రమత్తంమై మంటలను అదుపు చేసే ప్రయత్నంలో మరింత పెరిగాయి.తక్షణమే అగ్నిమాపాక అధికారులకు సమాచారం ఇవ్వగా వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు.వేంటనే స్పందించిన అగ్నిమాపక అధికారులకు కాలని వాసులు కృతజ్ఞతలు తెలిపారు.



# ప్రతి ప్రయాణం సురక్షితంగా ముగియాలంటే బాధ్యతాయుత డ్రైవింగ్ అవసరం:ఎస్పీ టి.శ్రీనివాస రావు

గద్వాల జనవరి 20(ప్రజా జ్యోతి ప్రతినిధి): తెలంగాణ పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం జోగులాంబ గద్వాల జిల్లాలో విస్తృతంగా కొనసాగుతుంది. తెలంగాణ రాష్ట్ర డీజీపీ బి.శివ ధర్ రెడ్డి ఆలోచనతో రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభమైన ఈ అరైవ్ అలైవ్ కార్యక్రమం,ప్రమాదాల నివారణే లక్ష్యంగా ప్రజల మధ్యకు చేరింది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు మాట్లాడుతూ,ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాల దగ్గర రోడ్డు భద్రత,హెల్మెట్ ఆవశ్యకత,సీట్ బెల్టు ఆవశ్యకత,రాంగ్ రోడ్ డ్రైవింగ్ వల్ల జరిగే నష్టాలు,రేష్ డ్రైవింగ్ వల్ల కుటుంబాలకు జరిగే నష్టాలు,మద్యం తాగి వాహనాలు నడపడం వల్ల జరిగే అనర్థాల గురించి విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించడం జరిగింది.జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రోడ్డు భద్రతను సమర్థవంతంగా అమలులో భాగంగా జిల్లాలోని అన్ని మండలాల్లోని పోలీస్ అధికారులు వారి వారి పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాల దగ్గరకు వెళ్లి అక్కడ కార్యాలయాల్లో పనిచేస్తున్న సిబ్బందితోపాటు అక్కడికి వారి పనుల నిమిత్తం వచ్చిన స్థానిక ప్రజలకు కూడా అరైవ్ అలైవ్ కార్యక్రమం గురించి వివరించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ,“నేటి ప్రమాదాలకు ప్రధాన కారణం ట్రాఫిక్ నియమాల పట్ల నిర్లక్ష్యమే.హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనం నడపడం,సీట్‌బెల్ట్‌ను పట్టించుకోకపోవడం,అధిక వేగం,మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం ఇవన్నీ ప్రాణాలతో చెలగాటమే”అని స్పష్టం చేశారు.ప్రతి ప్రయాణం క్షేమంగా ముగియాలంటే బాధ్యతాయుత ప్రవర్తనే






ముఖ్య మార్గమని తెలిపారు.హెల్మెట్,సీట్‌బెల్ట్ వాహన నియమాలు కేవలం నిబంధనలు కాదని,అవి ప్రాణ రక్షకాలు అని అన్నారు.మరి ముఖ్యంగామైనర్ డ్రైవింగ్‌ను అరికట్టడంలో తల్లిదండ్రుల పాత్ర అత్యంత కీలకమని గుర్తు చేశారు.అంతేకాకుండా ప్రభుత్వ కార్యాలయాల పరిధిలో వాహనాల పార్కింగ్ క్రమశిక్షణ గురించి వారికి తెలియజేశారు.అలాగే ప్రతి ఒక్కరు కూడా హెల్మెట్ ధరించాలని నో హెల్మెట్ నో ఎంట్రీ అని నినాదాలు ఇచ్చారు.అదేవిధంగా నో హెల్మెట్ నో ఎంట్రీని అమలు పరచాలని పోలీసు అధికారులు ఆయా కార్యాలయాల అధికారులను కోరారు.ప్రభుత్వ వాహనాలను నడుపుతున్న వారు సురక్షితంగా డ్రైవింగ్ చెయ్యాలని, మద్యం సేవించి డ్రైవింగ్ చేయకూడదని,క్రమశిక్షణతో కూడిన పార్కింగ్ అలవర్చుకోవాలని తెలిపారు.'అ్రైవ్ అలైవ్'అనేది ఒక కార్యక్రమం మాత్రమే కాదని, ఇది ప్రతి పౌరుడి మనసులో మార్పు తీసుకురావాల్సిన ఉద్యమమని పోలీసులు అభిప్రాయపడ్డారు.ట్రాఫిక్ నిబంధనల అమలు పోలీసులకే పరిమితం కాకుండా,ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించినప్పుడే ప్రమాదాలను అరికట్టగలమని తెలిపారు. ప్రజల భద్రతే లక్ష్యంగా జిల్లా పోలీస్ యంత్రాంగం రానున్న రోజుల్లో మరిన్ని అవగాహన కార్యక్రమాలు చేపట్టనుందని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లాలోని పోలీస్ అధికారులు,సిబ్బంది,వివిధ ప్రాంతాలలోని ప్రభుత్వ కార్యాలయాల ఆఫీసర్స్, సిబ్బంది,స్థానిక ప్రజలు చురుకుగా పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మన్ బీజేపీదే

• 22 వార్డుల్లో బీజేపీ అభ్యర్థుల ఖరారు
• కాంగ్రెస్ నేత వేముల ఆంజనేయులు బీజేపీలో చేరిక

**పరకాల, జనవరి 20, (ప్రజా జ్యోతి) :** పరకాల మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించి మున్సిపల్ చైర్మన్ పదవిని కైవసం చేసుకుంటుందని పరకాల బీజేపీ మున్సిపల్ ఎన్నికల ఇన్‌చార్జ్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం పరకాల పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో పరకాల బీజేపీ కాంటెస్ట్ ఎమ్మెల్యే పగడాల కాళీ ప్రసాద్ రావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇన్?చార్జ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, కాంగ్రెస్ నాయకుడు వేముల ఆంజనేయులు బీజేపీ పార్టీలో చేరారు. పార్టీ నాయకులు ఆయనకు బీజేపీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎర్రబెల్లి ప్రదీప్ రావు మాట్లాడుతూ పరకాల మున్సిపాలిటీ పరిధిలోని 22 వార్డులలో బీజేపీ అభ్యర్థులు పోటీ చేస్తున్నారని తెలిపారు. ఆశావాహులు ఎక్కువగా ఉన్నప్పటికీ పార్టీ నిర్ణయించిన అభ్యర్థులే పోటీలో ఉంటారని స్పష్టం చేశారు. టికెట్ ఎవరికి వచ్చినా అందరూ కలిసికట్టుగా పనిచేసి బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు.

డాక్టర్ కాళీ ప్రసాద్ రావు, విజయచందర్ రెడ్డి, సంతోష్ కుమార్ మాట్లాడుతూ బీజేపీకి పరకాలలో బలమైన ఆదరణ ఉందని, ప్రజలు బీజేపీ అభ్యర్థులకు మద్దతు పలుకుతున్నారని తెలిపారు. ప్రతి వార్డులో ప్రధాని నరేంద్ర మోదీ అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. ఇతర పార్టీల నుంచి టికెట్ ఆశించి వచ్చే వారికి అవకాశం లేదని, పార్టీలో నిబద్ధతతో పనిచేసిన వారికే ప్రాధాన్యత ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.







# వ్యవసాయ యాంత్రీకరణకు దరఖాస్తులు ఆహ్వానము - ఏవో వీరభద్రం

**రాయపర్తి జనవరి 20 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండల రైతులు వ్యవసాయ యాంత్రీకరణ కొరకు దరఖాస్తులను చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి వీరభద్రం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ 2025-26 ఆర్థిక సంవత్సరానికి గానూ రాయితీ పై వ్యవసాయ యాంత్రికరణ పరికరాలను అందించడానికి ధరకాస్తు ప్రక్రియ ప్రారంభం అయినది. ఈ ప్రక్రియ కోసం అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. పట్టా పాస్ పుస్తకం కలిగిన ఎస్ సి, ఎస్ టి మరియూ జనరల్ రైతులు మాత్రమె అర్హులు. ఎస్ సి, ఎస్టీ రైతులకి 50% రాయతి జనరల్ రైతులకి 40% రాయతి అందించబడును అన్నారు.ఒక లక్ష రూపాయల లోపు లబ్ది పొందు రైతులు కనిసం 1 ఎకరం లోపు వరకు భూమి కలిగి ఉండాలి. ఒక లక్ష లేదా అంతకన్నా ఎక్కువ లబ్ది పొందు రైతులు ఖచ్చితంగా 1 ఎకరశీ భూమి కలిగి ఉండాలి. యంత్రపరికరాల వివరాలు నాప్సాక్ పవర్ స్ప్రెయెర్ -53 బ్యాటరీ స్ప్రయర్-258 రోటవేటర్-13 సీడ్ కమ్ ఫెర్టీలైజర్ డ్రిల్-2 డిస్క్ హ్యారో-16 పవర్ వీడేర్-2 పవర్ టిల్లర్ -2 బ్రష్ కట్టర్-3 బండ్ ఫార్మర్-1 స్ట్రా బ్యాలెర్-2 ఎంపిక విధానం ధరకాస్తు దారులు ధరకాస్తు చేసుకున్న అనంతరం మండల స్థాయిలో నియమించిన కమిటీ సమక్షంలో లబ్ధిదారుల ఎంపిక జరుగుతుంది. ఇట్టి కమిటీకి కన్వీనర్‌గా మండల వ్యవసాయాధికారి ఉంటారు మరియు మెంబర్లుగా తహసీల్దారు మరియు ఎంపిడిఓలు వ్యవహరిస్తారు.

దరఖాస్తుకు ఆఖరు తేదీ 24-01-2026.దరఖాస్తుకు కావలసిన ప్రతులు ధరకాస్తు ఫారం,పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు ట్రాక్టర్‌కు సంబంధించిన పరికరాలకి అర్ సి జీరక్స్ ఒక పాస్పోర్ట్ సైజు ఫోటో బ్యాంక్ పాసు పుస్తకం.ఈ ఆర్థిక సంవత్సరం ఈ నెల చివర్లో ముగిస్తున్నందున ఈ నెల 24 వ తారీఖు వరకు దరఖాస్తు చేసుకున్న వారు మాత్రమే లబ్ధి పొందగలరు. కావున దరఖాస్తుదారులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని కోరా రు. కావున త్వరితగతిన ధరకాస్తు చేసుకోగలరు.



# నేడు మండ మేలిగే పండుగ

• బయక్కపేట సమ్మక్క, • కొండాయి గోవిందరాజు గుడులను సందర్శించిన డైరెక్టర్ మైపతి రచన రావు



**ఏటూర్ నాగారం జనవరి 20 ప్రజా జ్యోతి :** సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా బయెక్కపేట సమ్మక్క ఆలయం కొండాయి గోవిందా రాజు ఆలయం గద్దెల ఏర్పాట్లను పరిశీలించడం జరిగింది జాతర కార్యక్రమంలో భాగంగా నేడు బుధవారం జరగబోయే మండ మేలుగు పండుగ ప్రారంభం కానుంది ప్రతి వేల్పు స్థలంలో జరిగే సంస్కృతిక సాంప్రదాయ కార్యక్రమాలకు ఎండోమెంట్ శాఖ వారు తగిన వసతులు కల్పించాలి అని కోరడం జరిగింది పరంపర అనవాయితీ గా వస్తున్న ప్రతి పనిని సంప్రదాయ బద్దంగా ప్రకృతి నియమాలతో ఆయా గ్రామాల్లో ఉన్న కులం పెద్దమనుషులు, పేరంటాలను, యువత, ఉద్యోగులను అందరినీ కలుపుకుని పండుగ కార్యక్రమం సంతోషంగా జరుపుకోవాలి అన్నారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనే అవకాశం ఉంది కనుక వారికీ సమ్మక్క సారలమ్మ అమ్మవారాల దర్శనాలు అందేలా సహకరించాలి అన్నారు ప్రభుత్వం పూజారుల కోరిక మేరకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగింది అన్నారు పూజారులకు సమ్మక్క సారలమ్మ జాతర ఉత్సవ కమిటీ సభ్యులు అందుబాటులో ఉంటాము అన్నారు. వివిధ గ్రామాల నుండి కార్యక్రమం కోసం వచ్చే కుల పేదలకు, ఆదివాసీ ప్రజా సంఘాల కు ఏర్పాటు ఎండోమెంట్ వారు ఏర్పాటు చేయాలి అన్నారు. వీలు ఆయనంత వరకు ప్లాస్టిక్ నిషేధం చేయాలి అన్నారు సంప్రదాయ వస్తువులతో మాత్రమే ఉత్సవ కార్యక్రమంలో వాడాలి అని సూచించారు.



# మున్సిపల్ ఎన్నికల్లో ఎస్టీలకు తీవ్ర అన్యాయం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**రాయపర్తి జనవరి 20, ప్రజా జ్యోతి :** రానున్న మునిసిపల్ ఎన్నికల్లో ఎస్టీలకు కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేస్తున్నదని తెలంగాణ రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ అన్నారు. మంగళవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 2,996 మున్సిపల్ వార్డులు ఉన్నాయి అని ఎస్టీలకు 10% హక్కు ఉన్నప్పటికీ, రావాల్సిన సుమారు 300 వార్డుల స్థానంలో తీవ్ర అన్యాయం చేస్తూ కేవలం 175 వార్డులు మాత్రమే కేటాయించి 125 స్థానాలకు అన్యాయం చేశారు అన్నారు. అదే విధంగా, తెలంగాణలో ఉన్న 121 మున్సిపాలిటీల్లో ఎస్టీలకు రావాల్సిన కనీసం 12 చైర్మన్ పోస్టుల స్థానంలో కేవలం 5 చైర్మన్ పోస్టులు మాత్రమే ఇచ్చి, మిగిలిన 7 మున్సిపాలిటీ చైర్మన్ స్థానాల్లో ఎస్టీలకు అన్యాయం చేశారు అని అలాగే, హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న 27 కార్పొరేషన్లలో ఒక్కో కార్పొరేషన్?కు కనీసం ఒక ఎస్టీ కార్పొరేటర్ అనుకున్న, మొత్తం సుమారు 30 మంది ఎస్టీ కార్పొరేటర్లకు తీవ్ర అన్యాయం జరిగింది.జీహెచ్?ఎంసీని 300 డివిజన్లకు విస్తరించిన తర్వాత కూడా కేవలం 5 ఎస్టీ కార్పొరేటర్ స్థానాలు మాత్రమే కేటాయించడం తీవ్ర అన్యాయానికి పరాకాష్ఠ. అంటే, జీహెచ్?ఎంసీ హైదరాబాద్?లో 300 స్థానాల్లో కేవలం 1% మాత్రమే ఎస్టీలకు కేటాయించారు. పేపర్లలో మాత్రం 2011 జనగణన ప్రకారం అని చెబుతూ, ప్రాక్టికల్?గా మాత్రం ఒక శాతం కూడా లేని కేటాయింపుతో ఎస్టీలపై స్పష్టమైన వివక్షచూపిస్తున్నారు. ఎస్టిలకు కేసీఆర్ ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇచ్చి 10%శాతం రిజర్వేషన్ అమలు చేసిందని సురేందర్ రాథోడ్ నాయక్ మీడియా ద్వారా తెలియజేశారు.ఎస్టీ ఓట్లతోని గెలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్టీలకు అన్యాయం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని 10% రిజర్వేషన్ కల్పించాకే మున్సిపల్ ఎన్నికలు వెల్లాలని మీడియా ద్వారా కోరడం జరిగింది. ఎస్టీలు దయ కోరడం లేదౌ రాజ్యాంగ హక్కును మాత్రమే కోరుతున్నాం అన్నారు.

సురేందర్ రాథోడ్


# ప్రధాన్ మంత్రి ధన్ ధాన్య యోజన పథకంపై సమీక్ష

**జనగామ జిల్లా ప్రతినిధి జనవరి 20 (ప్రజాజ్యోతి) :** ప్రధానమంత్రి దన్ దాన్య యోజన పథకం అమలు పై కేంద్ర ప్రభుత్వం నియమించిన టెక్నికల్ ఆఫీసర్ రిషి కాంత్, ( జాయింట్ సెక్రటరీ, గవర్నమెంట్ అఫ్ ఇండియా), జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆధ్వర్యంలో ఐడిఓసి కార్యాలయంలో మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గతంలో రూపొందించిన 6 సంవత్సరాల కార్యాచరణ ప్రణాళిక మండల స్థాయిలో లక్ష్యాల సాధనపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష జరిపారు. పథకంలో నిర్దేశించుకున్న లక్ష్యాలు అనగా పంటల ఉత్పాదకత పెంపొందించడం, సుస్థిర వ్యవసాయ పద్ధతుల అవలంబన, రైతులకు సులభతరంగా ఋణ సహాయం అందించడం, ప్రత్యామ్నాయ పంటల సాగు, వ్యవసాయ అనుబంధ పరిశ్రమల అభివృద్ధి, మేలైన నీటి యాజమాన్యం, వ్యవసాయ రంగంలో సాంకేతికత అభివృద్ధి గురించి చర్యలు చేపట్టాలని టెక్నికల్ ఆఫీసర్ రిషి కాంత్, సూచించారు. పథకంలో నిర్దేశించుకున్న లక్ష్యాలు అనగా పంటల ఉత్పాదకత పెంపొందించడం, సుస్థిర వ్యవసాయ పద్ధతుల అవలంబన, రైతులకు సులభతరంగా ఋణ సహాయం అందించడం, ప్రత్యామ్నాయ పంటల సాగు, వ్యవసాయ అనుబంధ పరిశ్రమల అభివృద్ధి, మేలైన నీటి యాజమాన్యం, వ్యవసాయ రంగంలో సాంకేతికత అభివృద్ధి గురించి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ సూచించారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖ, పశుసంవర్ధక, మత్స్య, మార్కెటింగ్, సహకార విభాగం, భూగర్భ జలాలు, పౌర సరఫరాలు, నీటిపారుదల శాఖలు, నాబార్డ్ ఏజిఎం లీడ్ బ్యాంక్ మేనేజర్, ఇతర అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు. అనంతరం పలు మండలాల్లో జరిగిన క్షేత్ర సందర్శన లో భాగంగా నర్మెట్ట మండలానికి చెందిన ఆయిల్ ఫామ్ రైతుల క్షేత్రాలు సందర్శించి, పంట సాగు తీరు, ఉత్పత్తి, మార్కెటింగ్ సౌకర్యాల గురించి రైతుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా గుంటూరు పల్లికి చెందిన వేలంగినీ రెడ్డి కి సంబంధించిన డ్రాగన్ ఫ్రూట్ పంటను పరిశీలించారు. చల్ల మల్లయ్య ఆయిల్ ఫామ్ క్షేత్రంలో రైతులతో ముఖాముఖి చర్చలో పాల్గొన్నారు. లింగాల ఘన్పూర్ మండలానికి చెందిన మైలారం వెంకన్న ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించారు. పైలట్ పద్ధతిలో జిల్లాలో అమలవుతున్న యూరియా అమ్మకం విధానాన్ని ఆసక్తిగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆఫ్ ఆయిల్ సీడ్స్ హైదరాబాద్ కు చెందిన డాక్టర్ శ్రీకాంత్, జిల్లా వ్యవసాయ అధికారి అంబికా సోనీ, జిల్లా ఉద్యానవన అధికారి రవికాంత్, రాష్ట్ర ఆయిల్ ఫెడ్ అధికారులు ప్రవీణ్ రెడ్డి, శంకర్, ఏడీఏ వసంత సుగుణ, అధికారులు రైతులు పాల్గొన్నారు.




# పదవ తరగతి వార్షిక పరీక్షలలో విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించాలి

– జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి ఉంద్రాతి సుజన్ తేజ



**చెన్నారావుపేట జనవరి 20 (ప్రజా జ్యోతి) :** చెన్నారావుపేట మండలం లోని పలు పాఠశాలలను జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి ఉంద్రాతి సుజన్ తేజ ఆకస్మికంగా సందర్శించడం జరిగింది. ఈ సందర్శనలో ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్లను, ఉపాధ్యాయుల టీచింగ్ డైరీ లను ,విద్యార్థుల హాజరు రిజిస్టర్ లను క్షుణ్ణంగా పరిశీలించారు.అలాగే తరగతి గదిలో విద్యార్థుల అభ్యసన సామర్థ్యం లను మరియు ఉపాధ్యాయుల తరగతి బోధనను మరియు మధ్యాహ్న భోజనాన్ని కూడా పరిశీలించడం జరిగింది. మెనూ ప్రకారం భోజనంను వడ్డించాలని తెలిపారు.అలాగే పదవ తరగతి విద్యార్థులను ఉద్దేశించి ఏ.ఎం. ఓ మాట్లాడుతూ రాబోయే పదవ తరగతి వార్షిక పరీక్షలలో విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించాలి అని కష్టపడి చదవాలని తెలిపారు. ఉదయం, సాయంత్రం జరుగుతున్న ప్రత్యేక తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎం.ఆర్.సి.కార్యాలయంను ఏ.ఎం. ఓ సందర్శించి సిబ్బందికి పలు సూచనలు సలహాలను ఇవ్వడం జరిగింది.అలాగే ఫిబ్రవరి మాసంలో 26వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా మూడవ తరగతి విద్యార్థు లకు తెలుగు, ఇంగ్లీష్, గణితం సబ్జెక్ట్ పై ఎస్.సి. ఈ.ఆర్.టి వారు నిర్వహిస్తున్న ఫౌండేషన్ ఆఫ్ లెర్నింగ్ స్టడీ సర్వే ఎగ్జామ్ ఉంది కావున ఉపాధ్యాయులు విధిగా విద్యార్థులకు మాక్ పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. ఖాన్ అకాడమీ, ఫిజిక్స్ వాల, ఎకో క్లబ్స్, తదితర అంశాలపై ఉపాధ్యాయులకు వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారిణి బైరి సరళ, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పాపమ్మ, ప్రభాకర రావు మరియు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కిషోర్, రవి, రామాచారి, సూరయ్య, అనిల్, మాధురి, జగన్మోహన్, కృష్ణమూర్తి, బిక్షపతి, ఈర్య, తేజస్విని, టీవీ సత్యనారాయణ, స్వామి, నర్సింహారెడ్డి, ఎం.ఆర్.సి.సిబ్బంది అశోక్, స్వప్న, సీఆర్పీ లు సంపత్, బాలు, శిల్ప తదితరులు పాల్గొన్నారు.



# హన్మకొండ బస్టాండ్‌ను ఆధునీకరించాలి

– మంత్రి పొన్నంకు వినతిపత్రం ఇచ్చిన ఇనుగాల

**హనుమకొండ జిల్లా ప్రతినిధి, జనవరి 20, (ప్రజా జ్యోతి):** హన్మకొండ బస్టాండ్ ఆధునీకరించాలని కోరుతూ రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు హన్మకొండ డీసీసీ అధ్యక్షుడు, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి హైదరాబాద్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు. పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సూచన మేరకు వినతిపత్రం అందజేసి హన్మకొండ బస్టాండ్ ఆధునీకరణకు తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు.



# నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



**పరకాల, జనవరి 20, (ప్రజాజ్యోతి):** తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా నూతన క్యాలెండర్?ను పరకాల రెవెన్యూ డివిజన్ అధికారి (ఆర్డిఓ)గారి చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్ రావు మాట్లాడుతూ రైతుల సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ రైతు రక్షణ సమితి నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు. రైతుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారి బౌసింగ్, రైతు రక్షణ సమితి సహాయ కార్యదర్శి సురావు బాపూరావు, జిల్లా నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# స్కౌట్స్ జిల్లా ఆర్గనైజింగ్ కమీషనర్‌గా ఇగురం శ్రావణ్ నియామకం

– ఉత్తర్వులు జారీ చేసిన ఎస్‌జీఓ కమీషనర్ ఆఫ్ ఇండియా

**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, జనవరి 20 :** జయ శంకర్ భూపాలపల్లి జిల్లా స్కౌట్స్ జిల్లా ఆర్గనైజింగ్ కమీషనర్ గా ఇగురం శ్రావణ్ ను నియమిస్తూ నేషనల్ కమీషనర్ ఆఫ్ ఇండియా న్యూఢిల్లీ వారు ఉత్తర్వులు జారి చేశారు. ఇట్టి విషయాన్ని తెలంగాణ రాష్ట్ర స్కౌట్స్ ఆర్గనైజింగ్ కమీషనర్ అశోక్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలలోకి వెళితే మంచిర్యాల జిల్లా వేమనపల్లి మండల వాసినీ జయ శంకర్ భూపాలపల్లి జిల్లాకి ఎస్ జి ఓ కమీషనర్ గా నియమించబడినందుకు ఇగురం శ్రావణ్ కు పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు.–



# నూతన మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన జోనహ్



**భూపాలపల్లి టౌన్, ప్రజజ్యోతి, జనవరి 20 :** పురపాలక సంఘ కార్యాలయము, భూపాలపల్లి మున్సిపల్ కమిషనర్ గా విధులు నిర్వర్తిస్తున్నటువంటి గ్రూప్ 1 ఆఫీసర్, గ్రేడ్‌బి 2 మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్‌కి 45 రోజుల వృత్తి శిక్షణ (తేదీ:19.01.2026 నుండి 28.02.2026 వరకు) కోసం తెలంగాణ ప్రభుత్వం వారిచే ఉత్తర్వులు వెలువడినాయి. వారు శిక్షణ కోసం వెళ్లగా, వారి స్థానంలో మంగళవారం రోజున భూపాలపల్లి మున్సిపల్ కమిషనర్‌గా హన్మకొండ జిల్లా మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్నటువంటి జోనహ్‌కి పూర్తి అదనపు బాధ్యతలు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేయబడ్డాయి. నూతనంగా వచ్చిన కమిషనర్ బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

# అభివృద్ధి కమిటీ నిర్ణయాలు ఏకపక్షం బత్తిని మహేష్

– సహాయ కార్యదర్శి పదవికి రాజీనామా అధ్యక్షుడి తీరుపై అసహనం

**నల్లబెల్లి, జనవరి 20 (ప్రజా జ్యోతి) :** నల్లబెల్లి గ్రామ అభివృద్ధి కమిటీ సహాయ కార్యదర్శి బత్తిని మహేష్ తన పదవికి స్వచ్ఛందంగా రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.కమిటీ అధ్యక్షుడు నాగేల్లి శ్రీనివాస్ వ్యవహారశైలిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అధ్యక్షుడి నిర్ణయాలు సరైన ఆలోచన లేకుండా, ఒంటెద్దు పోకడలతో సాగుతున్నాయని ఆరోపించారు. కమిటీలో కీలక బాధ్యతల్లో ఉన్న తనకు కనీస ముందస్తు సమాచారం ఇవ్వకుండానే సమావేశాలు నిర్వహిస్తున్నారని, ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని మహేష్ పేర్కొన్నారు. దీనికి తోడు కమిటీ కాలపరిమితి కూడా ముగిసిందని ఆయన గుర్తు చేశారు. అధ్యక్షుడి పనితీరు, ముగిసిన గడువును దృష్టిలో ఉంచుకుని తాను స్వచ్ఛందంగా పదవి నుంచి తప్పుకుంటున్నట్లు ఆయన స్పష్టం చేశారు.



# మేడారం జాతరలో ప్లాస్టిక్‌ను వాడకండి.. ప్రకృతిని రక్షించండి... - బిఎమ్మెల్యే మాధవరెడ్డి




**నర్సంపేట జనవరి 20 (ప్రజా జ్యోతి) :** నర్సంపేట ఏ.ఎస్.ఆర్ సేవా స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు ఎర్రబోయిన రాజశేఖర్ ఆధ్వర్యం లో ఉదయం క్యాంప్ ఆఫీస్ లో ఎమ్మెల్యే మాధవరెడ్డి "ప్లాస్టిక్ వాడకండి. మేడారంను రక్షించండి" అనే వాల్ పోస్టర్ ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ, అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగే మేడారం జాతరలో ప్లాస్టిక్ వస్తువులను వాడకుండా,మీ ఆరోగ్యాన్ని రక్షించుకుంటూ గాలి,నీరు,భూమిని కలుషితంచేయకుండా పర్యావరణాన్ని కాపాడవలసిన బాధ్యత, మేడారం జాతరకు వెళ్ళే ప్రతి భక్తుడి పై ఉందన్నారు. జాతరకు వెళ్ళే భక్తులు ప్లాస్టిక్ రహిత వస్తువులు స్టీల్ ప్లేట్స్,గ్లాస్,బాటిల్స్,మట్టి పాత్రలు,గుడ్డ సంచులు వాడుతూ పర్యావరణ పరిరక్షించాలని ఎమ్మెల్యే మాధవరెడ్డి పిలుపునిచ్చారు. సంస్థ నిర్వాహకుడు రాజశేఖర్ మాట్లాడుతూ, మేడారం జాతరకు వెళ్ళే భక్తులు ఇంటి దగ్గర నుండి ప్లాస్టిక్ రహిత వస్తువులను తీసుకెళ్లి వాడుతూ,మేడారం అడవితల్లిని రక్షించాలని కోరారు. ఈ కార్యక్రమం లో స్వయంకృషి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు బెజ్జంకి ప్రభాకర్, గండిగిరి,సంస్థ సభ్యులు తంగెళ్ల రవికాంత్,రాము సేవక్, నాగుర్లపల్లె మాజీ సర్పంచ్ రాజహంస,లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ప్రశంస పత్రాలు

**చిట్యాల(ప్రజా జ్యోతి) జనవరి 20 :** మండలంలోని నైన్ పాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు గత నెల 26 27 28 న మెదక్ జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలలో పాల్గొన్న విద్యార్థులు కొండ స్వేచ్ఛ తోట్ల వాగ్దేవి జంగంపల్లి హనీ పాలడుగుల మధుప్రియ శ్రీపతి వర్షిత్ పాలడుగుల భరత్ గోనెల మధువర్య లకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఊర్మిళ ఫిజికల్ డైరెక్టర్ బండి ప్రసాదులు ప్రశంస పత్రాలను అందించారు కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ నక్క భాస్కర్ ఉపసర్పంచ్ గడ్డి రాములు విద్యార్థులను అభినందించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుధాకర్ పల్లవి ప్రవీణ్ కుమార్ రఘు శ్రీనివాస్ కోటేశ్వరరావు రఘునాథ్ ఓదెలు , సిఆర్పి తిరుపతి విద్యార్థులు పాల్గొన్నారు



## వలిగొండ తిరుమలగిరి రహదారిపై దట్టమైన పొగ మంచు

మోత్కూరు జనవరి 20 (ప్రజాజ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలో మంగళవారం ఉదయం దట్టమైన పొగమంచు కమ్మేసింది.



ఉదయం 9 గంటల వరకు పల్లెల్లో సూర్యుడు దర్శనమివ్వకపోవడంతో చలి తీవ్రత పెరిగింది. తిరుమలగిరి నుంచి వలిగొండకు వెళ్లే ప్రధాన రహదారులు పూర్తిగా పొగమంచుతో కప్పబడ్డాయి. రహదారులు సరిగా కనిపించకపోవడంతో ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. హెడ్‌లైట్లు వేసుకుని నెమ్మదిగా ప్రయాణాలు కొనసాగించారు. మేఘాలు నేలకు దిగినట్టుగా కనిపించిన పొగమంచు దృశ్యం ప్రయాణికులను ఆకట్టుకోగా, చల్లదనాన్ని కొందరు ఆస్వాదించారు.

## పచ్చని హరిత గ్రామ నిర్మాణమే లక్ష్యం

### ఉపాధి హామీ నర్సరీ పనులను ప్రారంభించిన సర్పంచ్ దాసరి ఎల్లమ్మ శ్రీను

తుంగతుర్తి, జనవరి 20,(ప్రజా జ్యోతి): గ్రామాన్ని పచ్చని హరితం గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకెళ్తామని సర్పంచి దాసరి ఎల్లమ్మ శ్రీను అన్నారు. మండల పరిధిలోని తూర్పు గూడెం గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన వివిధ అభివృద్ధి పనులతో పాటు, నర్సరీ పనులను సర్పంచ్ దాసరి ఎల్లమ్మ శ్రీను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...గ్రామీణ ఉపాధి అవకాశాలు పెంపొందించడం, పర్యావరణ పరిరక్షణతో పాటు గ్రామాభివృద్ధి లక్ష్యంగా ఈ పనులు చేపట్టినట్లు చెప్పారు.ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామంలో అర్హులైన వారికి పని కల్పించడంతో పాటు గ్రామానికి అవసరమైన అభివృద్ధి పనులను దశలవారీగా చేపడుతామని పేర్కొన్నారు. అలాగే గ్రామంలో అవసరమైన మొక్కలను స్థానికంగానే పెంచే ఉద్దేశంతో నర్సరీ ఏర్పాటు చేయడం వల్ల హరితాభివృద్ధికి బలమైన పునాది పడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నవీన్ కుమార్,గ్రామ ఉపసర్పంచ్ కన్నెబోయిన కళ్యాణ్,వార్డు సభ్యులు మధు, క్రాంతి కుమార్,ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ గ్రామస్తులు దాసరి శ్రీను, సంకినేని రమేష్, గుండ్ల వెంకన్న, రామ్ లాల్ ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.



# కోదాడ 19వ వార్డు.. చైర్మన్ అభ్యర్థుల 'పొలిటికల్ అడ్డా

## గతంలో గెలిచినవారు ప్రస్తుత తాజా కౌన్సిలర్.. గతంలో రెండు సార్లు ఓడిపోయిన అభ్యర్థి ఇప్పుడు చైర్మన్ అభ్యర్థులు..

కోదాడ టౌన్, జనవరి 20 (ప్రజా జ్యోతి): కోదాడ పట్టణ రాజకీయాల్లో ఇప్పుడు ఎక్కడ చూసినా 19వ వార్డు గురించే చర్చ జరుగుతోంది. సాధారణంగా మున్సిపల్ ఎన్నికల్లో వార్డు కౌన్సిలర్‌గా గెలవడం ఒక ఎత్తైతే, చైర్మన్ పీఠాన్ని అధిష్టించడం మరో ఎత్తు. అయితే, చైర్మన్ కావాలంటే ముందుగా కౌన్సిలర్‌గా విజయం సాధించడం అనివార్యం. ఈ క్రమంలో, రిజర్వేషన్ల లెక్కలు మారడంతో 19వ వార్డు 'జనరల్' కావడమే ఇప్పుడు ప్రధాన ఆకర్షణగా మారింది.

**చైర్మన్ అభ్యర్థుల సేఫ్ జోన్:**

చైర్మన్ రేసులో ఉన్న ముఖ్య నాయకులు తమ సొంత వార్డులు రిజర్వ్ అవ్వడం వల్లనో, లేదా అక్కడ గెలుపు అవకాశాలపై నమ్మకం లేకనో. గతంలో ప్రాతినిధ్యం వహించిన అభ్యర్థి గెలుపు అవకాశాలు లేవనో, వార్డు కాంగ్రెస్ పార్టీ కంచుకోటనో, అందరూ సురక్షితమైన స్థానంగా 19వ వార్డును ఎంచుకుంటున్నారు. ఇక్కడ కుల సమీకరణాలు, ఓటర్ల మొగ్గు తమకు అనుకూలంగా ఉంటుందని అభ్యర్థులు భావిస్తున్నారు.




**హోరాహోరీ పోరు:**

ఒకటి కంటే ఎక్కువ మంది చైర్మన్ ఆశావహులు ఒకే వార్డుపై కన్నేయడంతో, ఇది కేవలం ఒక వార్డు ఎన్నికలా కాకుండా, 'మిని మున్సిపల్ వార్'ను తలపిస్తోంది. ప్రధాన పార్టీలైన బిఆర్ఎస్, కాంగ్రెస్,అభ్యర్థులు ఇక్కడ పాగా వేసేందుకు వ్యూహ ప్రతివ్యూహాలు రచిస్తున్నారు.

**ఓటర్ల నాడి ఎటువైపు:**

అభ్యర్థులంతా ఉద్దండులు కావడంతో 19వ వార్డు ఓటర్లకు గడ్డు కాలం ఎదురవుతోంది. అందరూ తెలిసిన వారే, అందరూ బలమైన నాయకులే కావడంతో ఎవరికి ఓటు వేయాలో తేల్చుకోలేక సతమతమవుతున్నారు. నాయకులు మాత్రం ముందస్తుగానే వార్డులోని ప్రతి గల్లీని చుట్టేస్తూ సమీకరణలు చేసుకుంటున్నారు, అభివృద్ధి మంత్రం జపిస్తూ ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు.ఈ వార్డులో గెలిచిన వారు చైర్మన్ రేసులో ముందంజలో ఉంటారనే ప్రచారం ఉండటంతో, పార్టీల అధిష్టానాలు కూడా ఈ వార్డు ఫలితంపై ప్రత్యేక ఆసక్తిని కనబరుస్తున్నాయి.

19వ వార్డులో గెలుపు అంటే కేవలం ఒక కౌన్సిలర్ సీటు గెలవడం కాదు, కోదాడ మున్సిపాలిటీపై పట్టు సాధించడమే అనే భావన రాజకీయ వర్గాల్లో నెలకొంది.మొత్తానికి కోదాడ 19వ వార్డు ఇప్పుడు రాజకీయ చదరంగంలో 'వజీరు' స్థానంగా మారింది. చైర్మన్ అభ్యర్థుల దృష్టి ఈ వార్డుపై పడటంతో, రాబోయే ఎన్నికల్లో ఇక్కడ పోటీ అత్యంత ఉత్కంఠభరితంగా మారడం ఖాయం. చివరికి ఓటరు దేవుడు ఎవరిని వరిస్తాడో చూడాలి.

## పేదల ఆరోగ్యానికి అండగా ప్రశాంతి క్లినిక్ సేవలు

కోదాడ టౌన్ , జనవరి 20 ( ప్రజా జ్యోతి): వైద్యం వ్యాపారంగా మారుతున్న ఈ రోజుల్లో, సేవే లక్ష్యంగా సాగుతున్న కొద్ది మంది వైద్యుల్లో డాక్టర్ కానూరి



రాజశేఖర్ ఒకరు. కోదాడ పట్టణంలోని ప్రశాంతి మెడికల్ క్లినిక్‌లో గత 20 సంవత్సరాలుగా ప్రతి మంగళవారం పేదలకు తక్కువ ఖర్చుతో చర్మవ్యాధుల వైద్యం అందిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారు.సాధారణ ప్రజలు చర్మవ్యాధుల చికిత్స కోసం ప్రైవేట్ ఆసుపత్రుల చుట్టూ తిరిగి ఆర్థిక భారాన్ని మోయాల్సిన పరిస్థితుల్లో, ప్రశాంతి క్లినిక్‌లో అందిస్తున్న ఈ సేవలు పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయి. కోదాడతో పాటు పరిసర గ్రామాల నుంచి వందలాది మంది రోగులు ప్రతి మంగళవారం ఇక్కడకు వచ్చి నిపుణులైన వైద్యం పొందుతున్నారు.డాక్టర్ కానూరి రాజశేఖర్ (ఎంబీబీఎస్, ఎండీ – చర్మవ్యాధులు) తన వృత్తిని సామాజిక బాధ్యతగా భావిస్తూ, తక్కువ ఫీజుతో పాటు అవసరమైన మందులను కూడా అందుబాటులో ఉంచుతున్నారు. దీర్ఘకాలిక చర్మవ్యాధులు, అలర్జీలు, ఫంగల్ ఇన్ఫెక్షన్లు, దద్దుర్లు, విటిలిగో వంటి సమస్యలకు సమర్థవంతమైన చికిత్స అందిస్తున్నారు.ప్రభుత్వ వైద్య సేవలు పరిమితంగా ఉన్న గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి సేవలు పేదలకు వరంగా మారాయి. గత రెండు దశాబ్దాలుగా నిరంతరంగా కొనసాగుతున్న ఈ సేవా కార్యక్రమం వల్ల వేలాది మంది ఆరోగ్యాన్ని తిరిగి పొందారు. ప్రజల ఆరోగ్యమే ధ్యేయంగా సాగుతున్న ఈ కార్యక్రమం సామాజిక బాధ్యతకు ప్రతిరూపంగా నిలుస్తోంది.వైద్యం సేవగా ఉండాలనే సందేశాన్ని తన చేతల ద్వారా చాటుతున్న డాక్టర్ రాజశేఖర్‌ను స్థానికులు, రోగులు హృదయపూర్వకంగా అభినందిస్తున్నారు. ఇలాంటి సేవా దృక్పథంతో మరెందరో వైద్యులు ముందుకు రావాలని ప్రజలు ఆశిస్తున్నారు.

రోగి అనుభవం: కోదాడ సమీప గ్రామానికి చెందిన రమేష్ అనే రైతు మాట్లాడుతూ, "చర్మవ్యాధితో చాలా రోజులుగా బాధపడుతున్నాను. ప్రైవేట్ ఆసుపత్రుల్లో వేల రూపాయలు ఖర్చవుతాయని వెళ్లలేకపోయాను. ప్రశాంతి క్లినిక్‌లో డాక్టర్ రాజశేఖర్ గారు తక్కువ ఫీజుతో మంచి చికిత్స అందించారు. ఇప్పుడు చాలా ఉపశమనం లభించింది. పేదల్ని కుటుంబ సభ్యుల్లా చూసుకుంటారు" అని తన అనుభవాన్ని వెల్లడించారు. అలాగే మరో మహిళా రోగి మాట్లాడుతూ, "మా లాంటి పేదలకు ఇలాంటి వైద్య సేవలు దేవుడి వరం" అని కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా ప్రజాజ్యోతి జాతీయ తెలుగు దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించినతహసీల్దార్ ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ అంజిరెడ్డి

భువనగిరి,జనవరి 20(ప్రజాజ్యోతి) ఘనంగా ప్రజాజ్యోతి జాతీయ తెలుగు దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించినభువనగిరి మండల,తహసీల్దార్ ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ అంజిరెడ్డి డిప్యూటీ తహసీల్దార్ కోట్ల కళ్యాణ్, గ్రూప్,2ద్వారా నియామకం అయిన ట్రైనింగ్ డిప్యూటీ తహసీల్దార్ లింగం స్రవంతి, సీనియర్ అసిస్టెంట్ లోకేందర్ రెడ్డి,రెవిన్యూ ఇన్స్పెక్టర్ లు సైదా,బలరాం,మండల సర్వేయర్ మరియు రెవిన్యూ కార్యాలయ సిబ్బంది పాల్గొని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు



మధ్య వారధిగా ఉంటూ నిజాన్ని నిర్భయంగా ప్రత్యేక వార్త కథనాలను ప్రచురిస్తున్న దమ్మున్న, దినపత్రిక ప్రజాజ్యోతి అని అన్నారు.మరియు ప్రజలకు ఎటువంటి సమస్యలు ఉన్న అధికారులతో మాట్లాడి అట్టి సమస్యలను,ప్రజా జ్యోతి దినపత్రిక ద్వారా పరిష్కారం చేయడం చాలా గొప్ప విషయమని అన్నారు.అలాగే ప్రజలతో రాజకీయ నాయకులతో.వివిధ డిపార్ట్మెంట్ ల ప్రభుత్వ అధికారుల తో సత్సంబం ధాలు కలిగిన ప్రజా జ్యోతి దినపత్రిక ముమ్ముందు ప్రజలకు,సంబందించి అనేక వార్త కథనాలను ప్రచురిం చాలని జర్నలిస్ట్ ఎండీ ఇంతియాజ్ ఎండీ ఇస్తి యాక్ అహ్మద్ లను అభినందించారు ఇలాంటి పత్రికకు తహసీల్దార్ గా నేను మా రెవిన్యూ సంఘం ఎల్లప్పుడూ సహకారం అందిస్తుందని వారు తెలిపారు.

# కాలుష్య కాసారంగా... కృష్ణమ్మ...!

### పచ్చగా కాలకూటవిషంగా మారిన నీళ్లు

### గొంతులో పోస్తే రోగాలు.. వంటిపై పోస్తే చర్మవ్యాధులు

### బేంబేలెత్తుతున్న పరిసర గ్రామాల ప్రజలు

మిర్యాలగూడ, జనవరి 20,( ప్రజాజ్యోతి ): అడవిదేవులపల్లి మండలం మొదలుకొని పులిచింతల ప్రాజెక్టు వరకు ఇదే దుస్థితి నెలకొంది.. ఇప్పటికే కొన్ని గ్రామాలు కృష్ణ నీటిని వాడొద్దంటూ చాటింపు వేసి చెప్పాల్సిన ఘోర పరిస్థితి ఉంది.. నాపరాయి ఖనిజాలు విస్తరించి ఉన్న ప్రాంతం కావడంతో బోర్లు పడటం కూడా ఇబ్బందికరంగానే ఉంది.. ఈ పరిస్థితుల్లో రానున్న వేసవిని తలుచుకుని పరిసర ప్రాంతాల ప్రజలు బెంబేలెత్తుతున్నారు. పాలకవర్గాలు.. అధికారులు స్పందించి కాలుష్య జలాల నుండి విముక్తి కలిగించి..శుద్ధి చేసిన జలాలను అందించాలనిముక్తకంఠంతో వేడుకుంటున్నారు. మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని అడవిదేవులపల్లి మండలంలోని ముది మాణిక్యం, దామరచర్ల మండల పరిధిలోని ఇర్కిగూడెం, వాడపల్లి, గణేష్ పహాడ్,పాలకవీడు మండల పరిధిలోని మహంకాళిగూడెం, రావిపహాడ్,గుండె బోయిన గూడెం,మఠంపల్లి మండలంలోని మట్టపల్లి క్షేత్రం,చింతల పాలెం మండలం లో కొన్ని గ్రామాలు పులిచింతల ప్రాజెక్టు వరకు కృష్ణానది జలాల పరిస్థితి ఇదే దుస్థితి లో నెలకొన్నాయి. నాగార్జునసాగర్ నుండి దిగువ ప్రాంతమైన వాడపల్లి గ్రామం వద్ద కృష్ణా నదిలో మూసీనది కలుస్తుంది. హైదరాబాద్ నుండి బీబీనగర్ వరకు పలు రకాలైన రసాయన కర్మాగారాల నుండి వ్యర్థ

**లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించే కల్పవల్లి కృష్ణవేణి... స్వచ్ఛమైన నీటి తో వేలాది గ్రామాల్లో కోట్లాది ప్రజల గొంతుకలు తడుపుతూ దాహార్తిని తీర్చే చల్లని తల్లి కృష్ణమ్మ...రూపాయి బిళ్ల వేస్తే కనిపించేంత స్వచ్ఛంగా నీళ్లు ఉండేవి.. ఇదంతా గతం.. కానీ నేడు కాలుష్య వ్యర్థాలతో కలుషితమై.. ఆకుపచ్చ రంగులోకి మారి కసారాన్ని తలపిస్తుంది కృష్ణానది. చెంతనే కృష్ణమ్మ ఉన్నప్పటికీ.. గుక్కెడు నీరు తాగేందుకు లేక పరిసర గ్రామాల ప్రజలు అల్లాడుతున్నారు.. కనీసఅవసరాలకు వాడుకుందామను కున్నా విపరీతమైనచర్మ వ్యాధులు ప్రబలుతున్న దుస్థితి నెలకొంది.**

జలాలు మూసీ నదిలో కలిసి ప్రవహిస్తూ ఉంటాయి. దీనికి తోడు కృష్ణ తీర ప్రాంతంలో అనేక పరిశ్రమలు రెండు తెలుగు రాష్ట్రాలలో విస్తరించి ఉన్నాయి. వాటి నుండి వెలువడే వ్యర్థ జలాలు నదుల్లోనే కలుస్తుండటం కూడా నీళ్ల



విషతుల్యంగా మారటానికి కారణమంటున్నారు ప్రజలు. గతంలో పులిచింతల ప్రాజెక్టు లేనప్పుడు జలాలు దిగువ ప్రాంతానికి వెళ్లిపోవడంతో కృష్ణ తీర ప్రాంతంలో ఈ ప్రభావం కనిపించకపోయేది. కానీ పులిచింతల ప్రాజెక్టు నిర్మాణం జరిగి నీరు నిలిపివేయడంతో బ్యాక్ వాటర్ ముదిమాణిక్యం వరకు నిలిచిపోయి ఉంటుంది. ఈ క్రమంలో నిలువ నీటిలో వ్యర్థాలు విపరీతంగా పెరిగి నీరంత కలుషితమైపోతుందని పరిసర గ్రామాల ప్రజలు ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. భక్తులుగోల్లుమంటున్నారు: కృష్ణ తీరంలో బౌద్ధంపాడు, వాడపల్లి, మట్టపల్లి లాంటి అనేక పురాణ ప్రాశస్త్యం కలిగిన క్షేత్రాలు ఉన్నాయి. రెండు తెలుగు రాష్ట్రాల నుండి భక్తులు వేలాదిగా తరలివస్తారు. పుణ్యస్నానాలు ఆచరించేందుకు నదిలోకి దిగాలంటే కలుషితమై దుర్గంధం వెదజల్లుతున్న నీళ్లను చూసి భయభ్రాంతులు వ్యక్తం చేస్తున్నారు. వచ్చే ఏడాది కృష్ణ పుష్కరాలు సమీపిస్తున్న నేపథ్యంలో పరిస్థితి ఇలాగే కొనసాగితే పుణ్యస్నానాలు ఆచరించేందుకు వచ్చే లక్షలాది భక్తుల పరిస్థితి



ఏమిటన్నది ప్రశ్నార్థకంగా మారింది. చెంతనే కృష్ణమ్మ ఉన్న నీటి కోసం చింత :– చెంతనే కృష్ణమ్మ లాంటి జీవనది ప్రవహిస్తూ ఉన్నప్పటికీ నీటి కోసం చింతలు తప్పడం లేదని పరిసర గ్రామాల ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. కొంతకాలంగా నదీ జలాలు కలుషితమైపోయి ఆకుపచ్చగా మారిపోయి నీటిపై తెట్టులు పేరుకుపోతుండటంతో పరిసర గ్రామాల ప్రజలు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో వేలాది గ్రామాలకి తాగునీరు అందించే లక్ష్యంతో ఏర్పాటైన మిషన్ భగీరథ పథకానికి చిట్యాల వద్ద కృష్ణానది నీళ్లు తరలింపు జరుగు తుంది. ఇదే కాక ఆయా గ్రామాల తాగునీటి వనరుల కోసం ఏర్పాటు చేసిన పైప్ లైన్లకు కృష్ణా నది నుండి నీళ్లుతరలించబడుతాయి.కానీ కొన్ని రోజులుగా నీళ్లు పచ్చగా మారి దుర్గంధం వెదజల్లుతుండటంతో పరిస్థితి ఘోరంగా మారింది. దీంతో పరిసర గ్రామాల ప్రజలకు నీటి కష్టాలు మొదలయ్యాయని ఆక్రోషిస్తున్నారు.నదీజాలాలను తాగునీరుగా ఉపయోగిస్తే అనేక జబ్బుల బారిన పడాల్సిన పరిస్థితి ఉందని,ఇతర అవసరాలకు వాడితే దద్దుర్లు, విపరీతమైన దురదలు వస్తుండడంతో ఆసుపత్రుల చుట్టూ తిరగాల్సిన దుస్థితి నెలకొందని వాపోతు న్నారు. ఇప్పటికే కొన్ని పరిసర గ్రామాలలో కృష్ణానది నీటిని వినియోగించరాదంటూ చాటింపు వేయించిన పరిస్థితులునెలకొన్నాయి. వేసవికాలం సమీపిస్తుం డటంతో నీటి కష్టాలు మొదలవుతాయని అప్పుడు తమ పరిస్థితి అగమ్యగోచరమంటూ ప్రజలు ఇప్పటినుండే బెంబేలెత్తుతున్నారు. మరోవైపు కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన మిషన్ భగీరథ నీళ్లు సమీప ప్రాంతాల ప్రజలకే సక్రమంగా సరఫరా కావడం లేదని, రాత్రి ప్రదేశం కావడంతో బోర్లు పడే పరిస్థితి లేదని ఇలాంటి పరిస్థితులు ఉన్న నేపథ్యంలో తమ గొంతులు తడుపుకునే వెసులుబాటు లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పాలకులు ఉన్నతాధికా రులు ఈ దుస్థితిపై దృష్టి సారించి పరిసర గ్రామాల ప్రజలకు శుద్ధిచేసిన మంచినీటినిఅందించాలని కోరుతున్నారు.

## పోచంపల్లిలో మానవత్వం చాటిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల

భూదాన్ పోచంపల్లి, జనవరి 20 (ప్రజాజ్యోతి): మున్సిపాలిటీలోని ఇందిరానగర్ కాలనీలో గత మూడు నెలల క్రితం హార్ట్‌స్ట్రోక్‌తో మృతి చెందిన కరగల్ల బాలరాజ్



కుటుంబాన్ని భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు రూ.20,000 ఆర్థిక సహాయం అందజేసి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, బాల్‌రాజ్ కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పాటి సుధాకర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, నాలుగో వార్డు మాజీ కౌన్సిలర్ పెద్దల చక్రపాణి, సామల మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి సిలువేరు బాల నరసింహ, నాయకులు తాళ్లపల్లి సతీష్, పెదల యాదయ్య, చెరుకు, పోతగల్ల బాల్‌రాజు, చింతకింది కిరణ్, సీత శ్రవణ్, వేముల సుమన్ గౌడ్ తదితరులు హాజరయ్యారు.

### కొనసముందర్‌లో

# పెద్దమ్మతల్లి దశమ వార్షికోత్సవాలు



**కమ్మర్‌పల్లి జనవరి 20, ప్రజా జ్యోతి.** కమ్మర్‌పల్లి మండలం కొనసముందర్ గ్రామంలో పెద్దమ్మతల్లి దశమ వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు ముదిరాజ్ సంఘ సభ్యులు తెలిపారు. ఈ నెల 22న గురువారం బోనాల ఊరేగింపు,పల్లకి సేవ, భజన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. 23న శుక్రవారం అమ్మవారికి అభిషేకం, అలంకరణ,కర్మ పుణ్యావచనం,అమ్మవారి ఎదుర్కోలు,శాంతి కళ్యాణం,అన్నదానం కార్యక్రమాలు జరగనున్నాయని తెలిపారు. అదేవిధంగా మహిళలచే కుంకుమార్చన, తీర్థ,ప్రసాద వితరణ కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమాల్లో చుట్టుపక్కల గ్రామాల భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ముదిరాజ్ సంఘ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పిల్లల ప్రణయ్, ఉపాధ్యక్షులు కల్ల శ్రీకాంత్, క్యాషియర్ కల్ల మహేష్,కట్ట రాజన్న, ఈదుల బాలయ్య, పెద్దమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులు,ముదిరాజ్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గడ్కోల్ కాలనీలకు బోర్లు మంజూరు చేస్తాం

### – ఎమ్మెల్యే భూపతిరెడ్డి హామీ



**నిజామాబాదు రూరల్: జనవరి, 20 (ప్రజా జ్యోతి)** సిరికొండ మండలంలోని గడ్కోల్ గ్రామంలో నెలకొన్న త్రాగునీటి సమస్యలను ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి దృష్టికి గ్రామ ప్రజాప్రతినిధులు తీసుకెళ్లారు. గడ్కోల్ గ్రామ సర్పంచ్ సంద్ర లత, ఉప సర్పంచ్ సంపత్ రెడ్డి, వార్డు సభ్యులు, వీడీసీ కమిటీ ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు మంగళవారం ఎమ్మెల్యేను కలిసి సమస్యలను వివరించారు. గడ్కోల్ గ్రామపంచాయతీ పరిధిలోని పూసల తాండ ఎస్టీ కాలనీతో పాటు ఎస్సీ కాలనీలో తీవ్ర నీటి కొరత ఉందని తెలిపారు. ఈ కాలనీలకు తక్షణమే రెండు బోర్లు, మోటర్లు అవసరమని, వాటిని ఎమ్మెల్యే గారి సొంత నిధుల నుంచి మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. వారి వినతికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే భూపతిరెడ్డి సమస్యను పరిశీలించి, రెండు బోర్లు మరియు మోటర్లను మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. కాలనీల ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి, సంద్ర శంకర్, మాజీ ఎంపిటిసి లింబాద్రి, వార్డు మెంబర్లు, వీడీసీ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పీజీ పరీక్షల సవరించిన టైం టేబుల్ విడుదల

### – ఫిబ్రవరి 3 నుంచి పరీక్షలు

**నిజామాబాద్ రూరల్: జనవరి, 20 (ప్రజా జ్యోతి)** తెలంగాణ విశ్వవిద్యాలయ పరిధిలోని పీజీ కోర్సులకు సంబంధించిన మూడవ, తొమ్మిదవ సెమిస్టర్ పరీక్షల సవరించిన టైం టేబుల్‌ను విడుదల చేసినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య కే. సంపత్ కుమార్ తెలిపారు. విశ్వవిద్యాలయ పరిధిలోని ఎమ్మెస్సీ, ఎంఏ, ఎంకామ్, ఎమ్మెస్‌డబ్ల్యూ, ఎంబీఏ, ఎంసీఏ మరియు ఐఎంబీఏ కోర్సుల మూడవ, తొమ్మిదవ సెమిస్టర్ పరీక్షలు మొదటగా జనవరి 17 నుంచి జరగాల్సి ఉండగా, అనివార్య కారణాలతో వాయిదా వేసినట్లు తెలిపారు. వాయిదా పడిన ఈ పరీక్షలను ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 13, 2026 వరకు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. పరీక్షలకు సంబంధించిన పూర్తి వివరాలు, తేదీలు, సమయాలు తెలంగాణ విశ్వవిద్యాలయ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. విద్యార్థులు వెబ్‌సైట్‌ను పరిశీలించి తాజా సమాచారం తెలుసుకోవాలని పరీక్షల నియంత్రణ అధికారి సూచించారు.

# రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్‌కు సత్యశోధక్ విద్యార్థి ఎంపిక



**నిజామాబాద్ రూరల్: జనవరి, 20 (ప్రజా జ్యోతి)** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న 69వ తెలంగాణ రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు సత్యశోధక్ పాఠశాలకు చెందిన విద్యార్థి ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయి జూనియర్ (అండర్--17) సాఫ్ట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలకు సిరికొండ మండలంలోని సత్యశోధక్ పాఠశాల విద్యార్థి కె. రోహిత్ ఎంపికైనట్లు పాఠశాల యాజమాన్యం తెలిపింది. ఈ పోటీలు ఈ నెల 21 నుంచి 23 వరకు కమ్మర్‌పల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో జరగనున్నాయి. ఈ నెల 5న తొర్లికొండలో నిర్వహించిన జిల్లాస్థాయి జూనియర్ సాఫ్ట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలలో కె. రోహిత్ ఉత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన కె. రోహిత్‌ను పాఠశాల కరస్పాండెంట్ ఆర్. నర్సయ్య అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడలపై కూడా విద్యార్థులు ఆసక్తి పెంచుకోవాలని, నిరంతర అభ్యాసంతో క్రీడా నైపుణ్యాలు మరింత మెరుగుపడతాయని అన్నారు. రాష్ట్రస్థాయి పోటీలలో క్రీడా స్ఫూర్తితో పాల్గొని ప్రతిభ కనబర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గంగారెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు అనిల్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవకు అవకాశం ఇవ్వండి

### – నార్ల ఉదయ్ – మీలో ఒక్కడిగా నేను



**బాన్సువాడ ఆర్ సి జనవరి 20 (ప్రజా జ్యోతి)** బాన్సువాడ పట్టణ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న పోచారం కుటుంబానికి తాను కొన్ని సంవత్సరాలుగా విశ్వాసంగా కొనసాగుతున్నానని పట్టణానికి చెందిన నార్ల ఉదయ్ తెలిపారు. తన రాజకీయ ప్రస్థానం, ప్రజాసేవ పట్ల ఉన్న నిబద్ధతను ఆయన వివరించారు. తాను రాజకీయాల్లోకి వచ్చిన నాటి నుంచే బాన్సువాడ అభివృద్ధి ప్రదాతగా పేరొందిన పోచారం కుటుంబంతో కలిసి ముందుకు సాగుతున్నానని నార్ల ఉదయ్ స్పష్టం చేశారు. పార్టీలు, రాజకీయ పరిణామాలు ఏవైనా సరే పోచారం కుటుంబంపై తనకు ఉన్న విశ్వాసం ఎప్పటికీ మారలేదని, మారదని చెప్పారు. ముఖ్యంగా బాన్సువాడ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన పోచారం శ్రీనివాస్ రెడ్డి నాయకత్వం తనకు స్ఫూర్తిగా నిలిచిందన్నారు. ఈసారి అవకాశం లభిస్తే పోచారం శ్రీనివాస్ రెడ్డి ఆశీస్సులతో బాన్సువాడ మున్సిపాలిటీలోని 16వ వార్డు నుంచి పోటీ చేయడానికి పూర్తిగా సిద్ధంగా ఉన్నానని నార్ల ఉదయ్ వెల్లడించారు. గతంలో అనేక ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో, ప్రజలకు అవసరమైన పనులు సాధించడంలో తాను క్రియాశీలకంగా వ్యవహరించానని గుర్తుచేశారు. సంవత్సరాలుగా రాజకీయంగా, వ్యక్తిగతంగా పోచారం కుటుంబానికి విధేయుడిగా కొనసాగుతున్న తనకు ఈ ఎన్నికల్లో అవకాశం కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అవకాశం వస్తే ప్రజల సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పని చేస్తానని, బాన్సువాడ పట్టణ అభివృద్ధికి తనవంతు శక్తిని వినియోగిస్తానని నార్ల ఉదయ్ స్పష్టం చేశారు.

# పని భారం తగ్గించి కార్మికులపై వేధింపులు ఆపాలి



**బాన్సువాడ ఆర్ సి జనవరి 20(ప్రజా జ్యోతి)** ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని, 2021, 2025 పీఆర్సీలను వెంటనే అమలు చేయాలని, పనిబారం తగ్గించి కార్మికులపై వేధింపులు ఆపాలని కార్మికుల డిమాండ్ చేశారు. ఆర్టీసీ రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు ఎర్ర బ్యాడ్జిలు ధరించిన ఆర్టీసీ కార్మికులు తమ దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం బాన్సువాడ డిపో ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ కార్యకలాపాలకు అనుమతి ఇవ్వాలని నినాదాలు చేశారు. అహర్నిశలు శ్రమిస్తూ ఆర్టీసీ అభివృద్ధికి కృషి చేస్తున్న కార్మికులు ప్రభుత్వానికి పేరు ప్రతిష్ఠలు తెచ్చిపెడుతున్నప్పటికీ, వారి ఆర్థిక డిమాండ్లను పట్టించుకోకపోవడం శోచనీయమని జేఏసీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. మేడారం జాతర ముందైనా ప్రభుత్వం తీపి కబురు తెలపాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ జేఏసీ నాయకులు వి.డి.దాస్, సంజీవ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

### మున్సిపల్ కార్యాలయం

# ముందు కార్మికుల ధర్నా: జెడిగే రవీందర్





**బాన్సువాడ ఆర్ సి జనవరి 20ప్ర(జా జ్యోతి)** బాన్సువాడ మున్సిపల్ కార్యాలయం ముందు మున్సిపల్ కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకుడు రవీందర్ మాట్లాడుతూ.. కార్మికుల ఈఎసచవతీచ డబ్బులను వెంటనే చెల్లించాలని, అలాగే ప్రభుత్వ జీవో ప్రకారం కేటగిరీ వారీగా వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. డ్రైవర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, వాటర్‌మాన్‌లు, ఎలక్ట్రీషన్ కార్మికులకు సంబంధించిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజుకు అందజేశారు. స్పందించిన కమిషనర్ సుమారు 20 రోజుల్లో పీఎఫ్‌కు సంబంధించిన పెండింగ్ బకాయిలను చెల్లిస్తామని హామీ ఇవ్వడంతో కార్మికులు ధర్నాను విరమించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ నాయకులు, సీఐటీయూ అధ్యక్షులు బుజ్జి, సాయిలు, కార్యదర్శి రాజు, శివరాజులు, ముక్క గళ్ళ సాయిలు, అత్తర్ గంగారం, స్వాతి, సునంద తదితరులు పాల్గొన్నారు.

### ఇంటి వద్దకే మేడారం

# సమ్మక్క సారక్క బంగారం ప్రసాదం



**బాన్సువాడ ఆర్ సి జనవరి 20 (ప్రజా జ్యోతి)** మేడారం వెళ్లలేని భక్తుల కోసం ఆర్టీసీ కార్గో ద్వారా కేవలం రూ.299కే మేడారం సమ్మక్క--సారక్క బంగారం ప్రసాదాన్ని ఇంటి వద్దకే అందించే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు బాన్సువాడ డిపో మేనేజర్ వి రవి కుమార్ తెలిపారు. సోమవారం బాన్సువాడ పట్టణంలోని డిపో కార్యాలయంలో కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భక్తులు www.logistics.co.in వెబ్ సైట్ ద్వారా లేదా సమీపంలోని ఆర్టీసీ కార్గో కౌంటర్ల వద్ద బుకింగ్ చేసుకోవచ్చన్నారు. ఈ ప్యాకేజీలో బంగారం (బెల్లం), పసుపు, కుంకుమతో పాటు అమ్మవార్ల ఫోటో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ ఇస్తారి, పంకజ్, విశ్వేశ్వర్, ఇర్ఫాన్, అలాగే బాన్సువాడ డిపో కార్గో డీఎంఈ కిశోర్ పాల్గొన్నారు.

# రాజంపేటలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రత్యేక దృష్టి



**రాజంపేట జనవరి 20 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల కేంద్రంలో శాంతిభద్రతలను మరింత పటిష్టం చేయాలనే ఉద్దేశంతో గ్రామంలోని ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాల ఏర్పాటు దిశగా చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలో స్థానిక ఎస్సై రాజు, గ్రామ సర్పంచ్ దుబ్బని శ్రీకాంత్‌లు సంయుక్తంగా నూతనంగా ఏర్పాటు చేయనున్న సీసీ కెమెరాలకు అనువైన స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్సై రాజు మాట్లాడుతూ.. గ్రామంలో దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాలు, ట్రాఫిక్ సమస్యలను నియంత్రించడంలో సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. కెమెరాల ద్వారా నేరాలను సులభంగా గుర్తించి నిందితులను పట్టుకునేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. గ్రామ సర్పంచ్ దుబ్బని శ్రీకాంత్ మాట్లాడుతూ.. ప్రజల భద్రతే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామాన్ని సురక్షితంగా ఉంచేందుకు పోలీసు శాఖతో సమన్వయం చేసుకొని ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. త్వరలోనే కెమెరాల ఏర్పాటు పనులు ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల ప్రజలు భద్రతాభావంతో జీవించగలరని, నేరాల నియంత్రణకు ఇది దోహదపడుతుందని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.

# బాలుర పాఠశాల మరుగుదొడ్లకు ముహూర్తం



**రాజంపేట జనవరి 20 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల పరిధిలోని పెద్దాయిపల్లి గ్రామ ప్రభుత్వ బాలుర పాఠశాలకు మరుగుదొడ్లు మంజూరు కావడంతో మంగళవారం నిర్మాణానికి ముహూర్తం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో స్థలాన్ని పరిశీలించి ముగ్గు పోసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కమిషెట్టి నరేష్, ఉపసర్పంచ్ సౌందర్య, వార్డు సభ్యులు ప్రభు, మహేష్ పాల్గొన్నారు. పాఠశాలలో బాలికలు, బాలురకు వేర్వేరుగా నూతనంగా మరుగుదొడ్లు నిర్మించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు హెచ్ ఎం స్వపన్, కార్యదర్శి సోనీ విద్యార్థులకు మరుగుదొడ్ల వినియోగం, పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. పరిశుభ్రత పాటిస్తేనే ఆరోగ్యం మెరుగుపడుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్ ఏఈఈ నరేష్, పీఆర్ ఏఈఈ కిరణ్ పాల్గొని నిర్మాణ పనుల వివరాలను తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు మెరుగుపడటంతో విద్యార్థులకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. బాలికలు, బాలురకు వేర్వేరుగా మరుగుదొడ్లు ఏర్పాటు చేయడం వల్ల విద్యార్థులకు సౌకర్యం కలుగుతుందని, పాఠశాలలో పరిశుభ్ర వాతావరణం ఏర్పడుతుందని గ్రామ పెద్దలు అభిప్రాయపడ్డారు.

# గ్రంథాలయాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

### – ప్రారంభించిన డీఈవో

### – పూర్వ విద్యార్థుల సహాయ సహకారాలతో ఉత్తునూర్ హైస్కూల్లో గ్రంథాలయ ఏర్పాటు








**సదాశివనగర్ జనవరి 20 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండలం ఉత్తునూర్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల విద్యాభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని నూతనంగా గ్రంథాలయాన్ని ఏర్పాటు చేశారు. జిల్లా విద్యాధికారి రాజు ముఖ్య అతిథిగ హాజరై గురువారం పాఠశాల అవరణలో ఉన్న సరస్వతి దేవికి పూలమాలు వేసి వేద పండితులతో పూజలు నిర్వహించి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. గ్రంథాలయానికి పూర్వ విద్యార్థులు సహాయ సహకారాలు అందించారు. ఈ సందర్భంగా డిఇఓ రాజు మాట్లాడుతూ.. విద్యా వాతావరణాన్ని మెరుగుపరిచే దిశగా గ్రంథాలయ ఏర్పాటు కీలక అడుగుగా అభివర్ణించారు. గ్రంథాలయం ద్వారా విద్యార్థుల్లో పఠనాభిలాష పెరుగుతుందని, సాధారణ పాఠ్యాంశాలతో పాటు సాధారణ జ్ఞానం, పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు అందుబాటులో ఉండటంతో విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. గ్రంథాలయంలో కథా పుస్తకాలు, విజ్ఞాన సర్వస్వాలు, జీవిత చరిత్రలు, నైతిక విలువలను బోధించే గ్రంథాలు, పోటీ పరీక్షల గైడ్ లు ఏర్పాటు చేశారు. విద్యార్థులు ఖాళీ సమయాన్ని సద్వినియోగం చేసుకొని పుస్తక పఠనానికి అలవాటు పడాలని ఉపాధ్యాయులు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యం. శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ గైని రాజయ్య, వార్డు సభ్యులు, వజపల్లి తాండ విడీసీ చైర్మన్ భాస్కర్, వైస్ చైర్మన్ దేగవత్ దేవిసింగ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రెస్ క్లబ్‌కు

# ఆహ్వాన పత్రిక అందజేత: మెండోరా



**మెండోరా: జనవరి/20 (ప్రజా జ్యోతి)** మెండోరా మండల కేంద్రంలోని శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి 12 వ వార్షికోత్సవానికి తప్పకుండా హాజరుకావాలని 22, 23, 24 వ తేదీలలో జరుగు స్వామివారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమాలకు చూసుకోవాలని, ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకుడు ఆనంద్ శర్మ మాట్లాడుతూ, ఉత్సవాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు మీడియా సహకారం అవసరమని తెలిపారు. స్వామివారి కృపకు పాత్రులు కాగలరని ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

### 12 వ వార్షికోత్సవాలకు

### హాజరుకావాలని అధికారులకు ఆహ్వాన పత్రిక అందజేత

**మెండోరా: జనవరి/20 (ప్రజా జ్యోతి)** మెండోరా మండల కేంద్రంలో 21 వ తేదీ నుండి 24 వ తేదీ వరకు జరుగు శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి 12 వ వార్షికోత్సవాలకు తప్పకుండా హాజరు కావాలని మర్యాదపూర్వకంగా ఎస్.బి.ఐ, ఎలక్ట్రిసిటీ, మండలరెవిన్యూ, మండల పరిషత్, ప్రైమరీ స్కూల్, హై స్కూల్, పోలీస్ స్టేషన్, హాస్పిటల్,అధికారులకు ఆలయ కమిటీ సభ్యులు, ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో విలాస్, ప్రవీణ్, శ్రీనివాస్, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

### పాఠశాలకు

# డిజిటల్ టీవీ విరాళం





**కమ్మర్‌పల్లి జనవరి 20,ప్రజా జ్యోతి** కమ్మర్ పల్లి మండలం బషీరాబాద్ ప్రైమరీ పాఠశాల కు డిజిటల్ క్లాసెస్ కోసం 53 ఇంచెస్ టీవీ ని బహుకరించిన ప్రతిభ కేబుల్ ఓనర్ గురుడు శ్రీ కంఠంకు సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు. పాలక వర్గం, స్కూల్, పిల్లల తల్లిదండ్రులకు తరపున ధన్యవాదములు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ జమున మహేష్, ఉప సర్పంచ్ చిలివేరి భూమేశ్వర్, స్కూల్,నరేష్, రాధాకిషన్ అమ్మ పాఠశాల చైర్మెన్ గంగామణి, వార్డు సభ్యులు అంకడి శేఖర్, స్కూల్ స్టాఫ్ అండ్ పేరెంట్స్ పాల్గొన్నారు.

# రైలు కిందపడి యువకుడు మృతి



**ఇందల్వాయి,( ప్రజా జ్యోతి న్యూస్).20** ఇందల్వాయి మండల కేంద్రంలోని సిర్నాపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో యువకుడు రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన మంగళ వారం ఉదయం వెలుగు చూసింది. చనిపోయిన యువకుడు ఇందల్వాయి మండలం నల్లవెల్లి గ్రామానికి చెందిన అనిల్ గా గుర్తించారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియ రాలేదు.రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి డెడ్ బాడీ పోస్టుమార్టం నిమిత్తం కొరకు జిల్లా కేంద్ర ప్రభుత్వాసుపత్రికి తరలించారు.



# ప్రజల ఆరోగ్యమే లక్ష్యం

– సర్పంచ్ దయాకర్ గౌడ్ – ఉచిత వైద్య శిబిరం.. విజయవంతం





**కొల్చారం (ప్రజాజ్యోతి) జనవరి 20:** ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా హెల్త్ క్యాంపు నిర్వహించినట్టు సర్పంచ్ పాతూరి దయాకర్ గౌడ్ స్పష్టం చేశారు. మంగళవారం పోతంశెట్టిపల్లి గ్రామంలో చారి హాస్పిటల్ నేతృ త్వంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించగా అత్యధిక సంఖ్యలో రోగులు హాజరై చికిత్స లు చేయించుకోవడంతో విజయవంతమైంది. మెదక్ చారి హాస్పిటల్ సహకారంతో గ్రామ పంచాయతీలో హెల్త్ క్యాంపు నిర్వహించడంతో గ్రామ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. హాస్పిటల్ డాక్టర్స్ మరియు స్టాఫ్ నర్స్ లు మరియు సిబ్బంది పాల్గొన్నారు. ఉచిత ఓపీ మరియు మెడిసిన్ కూడా ఉచితంగా పంపిణి చేశారు. చికిత్స చేసిన రోగులను అనారోగ్య సమస్యలను గుర్తించి మెరుగైన చికిత్స కోసం రేఫర్ చేయించి వారికి అవసరమైన మందులు పంపిణి చేసారని హాస్పిటల్ సిబ్బంది తెలిపారు. హెల్త్ క్యాంప్ కు గ్రామప్రజలందరూ అత్యధిక సంఖ్యలో తరలి వచ్చి సద్వినియోగం చేసుకున్నారు. ఈ కార్యక్ర మంలో గ్రామ సర్పంచ్ పాతూరి దయాకర్ గౌడ్, ఉప సర్పంచ్ గుండు నాని, వార్డు సభ్యులు, గ్రామ సైక్రటరీ,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఉజ్వల పథకంతో పేదల ఇంట వెలుగులు



**నర్సాపూర్ జనవరి 20 (ప్రజాజ్యోతి)** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'ప్రధానమంత్రి ఉజ్వల యోజన' పథకం గ్రామీణ ప్రాంతాల్లోని పేద కుటుంబాల జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతోంది. ఈ పథకం కింద మంగళవారం ఖాజీపేట గ్రామానికి చెందిన లబ్ధిదారు కర్రే నరేష్ గౌడ్'కు గ్రామ కార్యదర్శి బషీర్ చేతుల మీదుగా గ్యాస్ సిలిండర్ ను అందజేశారు. ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ.. కట్టెల పొయ్యి వల్ల కలిగే ఆరోగ్య సమస్యల నుండి మహిళలకు విముక్తి కలిగించడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబం ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఉచిత గ్యాస్ కనెక్షన్ తో పాటు మొదటి సిలిండర్ రీఫిల్, స్టౌ కూడా ప్రభుత్వం ఉచితంగా అందిస్తోందని వివరించారు.

### రాయిలాపూర్ క్లస్టర్‌లో

# గ్రామస్థాయి సీఎం కప్ క్రీడలు ఘన ప్రారంభం





**కౌడిపల్లి ప్రజాజ్యోతి జనవరి 20** కౌడిపల్లి మండలం రాయిలాపూర్ క్లస్టర్ లో గ్రామస్థాయి సీఎం కప్ క్రీడలను ఎంపీడీఓ శ్రీనివాస్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో క్రీడల అభివృద్ధి ద్వారా యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందడంతో పాటు శారీరక దృఢత్వం, క్రమశిక్షణ మరింత బలపడతాయని తెలిపారు. క్రీడలు యువతను ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. గ్రామీణ స్థాయిలో ఇలాంటి క్రీడా కార్యక్రమాల నిర్వహణ ద్వారా దాగి ఉన్న యువ క్రీడాకారుల ప్రతిభ వెలుగులోకి వస్తుందని, భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రాతినిధ్యం వహించే అవకాశాలు మెరుగుపడతాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయిలాపూర్ సర్పంచ్ స్వప్న షేకులు, తహశీల్దార్ కృష్ణ, ఏఈఓ బాలరాజు, ఎంపీఓ రామారావు, ప్రధానోపాధ్యాయులు జ్యోతి, పీఈటీ కృష్ణగౌడ్ తో పాటు క్లస్టర్ పరిధిలోని సర్పంచులు, ఉపసర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. క్రీడాకారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రైతులు ఆందోళన పడొద్దు



**చిన్నకోడూరు, జనవరి20,(ప్రజా జ్యోతి):–** యూరియా విషయంలో రైతులు ఆందోళన పడవద్దని దుకాణాలలో సరిపడ యూరియా ఉందని వ్యవసాయ శాఖ అధికారి పద్మ వెల్లడించారు. మండలంలోని ఆయా గ్రామాలలో ఉన్న ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయ శాఖ అధికారి జయంత్ తో కలిసి తనిఖీ చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం కిసాన్ మరియు ఇతర పథకాలను పొందడానికి రైతులు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్ కొరకు రైతులు తమ గ్రామాలలో ఉన్న వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద లేదా మీ సేవ కేంద్రాలలో రిజిస్ట్రీ చేసుకోవచ్చని తెలిపారు. యూరియా విషయంలో ఇబ్బందులు పడకుండా వ్యవసాయ శాఖ అందిస్తున్న యూరియా కార్డు తీసుకొని ఎరువుల దుకాణాల్లో సులువుగా యూరియా కొనుగోలు చేయాలని కోరారు. ఆధార్ కార్డు, పట్టా పాస్ బుక్ లతో ఏఈఓల వద్ద యూరియా కార్డు తీసుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు ఉన్నారు.

# పట్టు రైతులకు రుణాలు అందించాలి

– పట్టు పరిశ్రమ శాఖ జిల్లా సహాయ సంచాలకులు ఇంద్రసేనారెడ్డి





**చిన్న కోడూరు, జనవరి20,(ప్రజా జ్యోతి):–** పట్టు సాగు చేస్తున్న రైతులకు బ్యాంకు అధికారులు పెట్టుబడి కోసం రుణాలు అందజేయాలని పట్టుపరిశ్రమ శాఖ జిల్లా సహాయ సంచాలకులు ఇంద్రసేనారెడ్డి కోరారు. సిద్దిపేట తో పాటు వివిధ జిల్లాల నుండి వచ్చిన యూనియన్ బ్యాంక్ అధికారులు, రైతులకు క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా చంద్లాపూర్ గ్రామంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ఇతర పంటలతో పోలిస్తే పట్టు సాగు చాలా లాభదాయకమన్నారు. నెలలోనే పంటకాలం ముగుస్తుందని వస్తుందని ఏడాదికి సుమారు 8 నుండి 10 పంటలు తీయవచ్చునన్నారు. పట్టు సాగులో తీసుకోవలసిన జాగ్రత్తలు మెలకువలు రైతులకు వివరించారు. రైతులకు మొదటగా షెడ్ నిర్మాణం, పంట సాగు, పనిముట్లు ఇతర పరికరాల కోసం పెట్టుబడి భారమవుతున్నందున బ్యాంక్ అధికారులు సహకరించి రుణాలు అందజేస్తే కొత్త రైతులు పట్టు సాగు చేయడానికి ఎక్కువ సంఖ్యలో ముందుకు వస్తారని చెప్పారు.బ్యాంకు అధికారులు మాట్లాడుతూ రైతులకు రుణాలు ఇచ్చే విషయంలో అన్ని విధాలుగా సహకరిస్తామన్నారు. కార్యక్రమంలో పట్టుపరిశ్రమ శాఖ అధికారి ఐలయ్య, యూనియన్ బ్యాంక్ లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ హరిబాబు, నాబార్డ్ జిల్లా అభివృద్ధి అధికారి నిఖిల్ రెడ్డి, పట్ట రైతుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు పెద్దోళ్ల నర్సింలు, జిల్లా అధ్యక్షులు పెద్దోళ్ల ఐలయ్య, రైతులు సత్తయ్య, పద్మ, రవి, లక్ష్మి, బొగ్గుల నరసింహులు, రంగదాసు,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేర నియంత్రణలో నిర్లక్ష్యానికి తావు లేదు

– నాణ్యమైన దర్యాప్తుతో బాధితులకు న్యాయం అందించాలి
– ప్రతి మారుమూల గ్రామానికి రోడ్డు భద్రత పై అవగాహన కల్పించాలి
– మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలి.
– జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు







**మెదక్ (ప్రజాజ్యోతి) జనవరి 20:** ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తుతో త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు అండగా నిలవాలని జిల్లా ఎస్పీ డి వి శ్రీనివాస్ రావు సూచించారు. నెలవారీ నేర సమీక్ష సమావేశంలో భాగంగా మంగళవారం మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు అధికారులతో నెలవారీ నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న గ్రేవ్, నాన్–గ్రేవ్, మిస్సింగ్ కేసుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులు పరిమిత సంఖ్యలో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అత్యాచార, పోక్సో కేసుల్లో దర్యాప్తును మరింత వేగవంతం చేసి, నిర్ణీత గడువులో దోషులను న్యాయస్థానం ముందు హాజరు పరచాలని తెలిపారు. లాంగ్ పెండింగ్ కేసుల ఛేదనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ రూపొందించి, ఎఫ్.ఎస్.ఎల్ పెండింగ్ రిపోర్టులను త్వరగా పొంది కేసులను ఫైనల్ చేయాలని సూచించారు. నెంబర్ పెండింగ్ కేసుల్లో సంబంధిత మెజిస్ట్రేట్ లతో చర్చించి సీసీ నంబర్లు పొందాలని ఎస్.హెచ్.ఓలకు ఆదేశించారు. ఆన్ లైన్ బెట్టింగ్ యాప్స్, ఆన్ లైన్ మోసాలపై ప్రజల్లో ముఖ్యంగా విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. విజిబుల్ పోలీసింగ్ ను మరింత పెంచాలని, ప్రజల్లో భద్రతా భావం కలిగేలా ప్రతి పోలీస్ అధికారి క్షేత్రస్థాయిలో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ సూచించారు. అలాగే రానున్న మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో ముందస్తు సమాచారం సేకరిస్తూ అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. అదేవిధంగా, రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా నిర్వహిస్తున్న "అరైవ్ అలైవ్" కార్యక్రమం ప్రతి మారుమూల గ్రామ ప్రజలకు కార్యక్రమ ఉద్దేశ్యం చేరే విధంగా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించా రు. ప్రజలను రోడ్డు భద్రతపై చైతన్యవంతులను చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య లక్ష్యమని జిల్లా ఎస్పీ తెలిపారు.విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి జిల్లా ఎస్పీ ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్, డీఎస్పీలు ప్రసన్న కుమార్, నరేందర్ గౌడ్, సుభాష్ చంద్రబోస్, సీఐలు జానా రెడ్డి, రేణుక రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, రంగా కృష్ణ, సందీప్ రెడ్డి, కృష్ణ మూర్తి, జిల్లా ఎస్ ఐలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# హనుమాన్ ఆలయానికి రూ.20 వేల విరాళం

– ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా – హనుమాన్ స్వాములకు వంటశాల ఏర్పాటుకు కృషి
– 18 వ వార్డు బీఆర్ ఎస్ అభ్యర్థి పల్లె కవిత వంశీ కృష్ణ గౌడ్



**దుబ్బాక ప్రతినిధి జనవరి 20 (ప్రజా జ్యోతి)** కోరిన కోరికలు తీర్చే గొప్ప దేవాలయం కోరమీసం హనుమాన్ దేవాలయం అని అలాంటి మహిమ గల ఆంజనేయస్వామి ఆలయ అభివృద్ధికి తమ వంతు కృషి ఎల్లప్పుడు ఉ ంటుందని 18 వ వార్డు బిఆరచవతీతీచస్ కౌన్సిలర్ అభ్యర్థి పల్లె కవితా వంశీకృష్ణ గౌడ్ అన్నారు. మంగళవారం 18వ వార్డు పరిధిలోని వీరాంజనేయ స్వామి దేవస్థానం కు రూ. 20వేల రూపాయల విరాళంగా ఇచ్చారు, ఈ మొత్తాన్ని వీరాంజనేయ స్వామి దేవస్థానం కమిటీ సభ్యులకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా బిఆరచవతీతీచస్ దుబ్బాక మున్సిపల్ అధ్యక్షులు పల్లె వంశీకృష్ణ గౌడ్ మాట్లాడుతూ... కోరిన మొక్కులు తీర్చే కోరమీసం అంజన్నగా పేరు ఉన్నటువంటి దుబ్బాక వీరాంజనేయ స్వామి దేవస్థానం గొప్ప ప్రతిష్ట గల దేవస్థానముగా ప్రఖ్యాతిగాంచిందని, బాల్యం నుంచి మాకు కూడా వీరాంజనేయ స్వామి దేవస్థానం అంటే చాలా అభిమానం అని, రోజు ఉదయం ఆంజనేయ స్వామిని దర్శించుకుని దైనందిన జీవితాన్ని ప్రారంభించే అలవాటు ఉండేది అని చెప్పడం జరిగింది, వీరాంజనేయ స్వామి తోపాటు అద్భుతమైన దేవాలయాలన్నీ కొలువున్న 18 వార్డు నుండి బిఆరచవతీతీచస్ పార్టీ అభ్యర్థిగా మా కుటుంబం నుంచి బరిలో ఉన్నందున ఆ స్వామి వారిని దర్శించుకుని ఆశీర్వాదం కోసం రావడం జరిగిందని, స్వామి ఆశీర్వాదంతో పాటు 18 వ వార్డు ప్రజల ఆశీర్వాదం ఎల్లవేళలా ఉంటుందని మనస్ఫూర్తిగా దైవ సంకల్పంగా నమ్ముతున్నానని, దేవస్థానం అభివృద్ధి కోసం ఎల్లవేళలా కృషి చేస్తానని, న్యాయపరమైన చిక్కులను తొలగించి త్వరలో పూర్తిస్థాయి ప్రహరీ గోడ నిర్మించడంలో కృషి చేయడం జరుగుతుందని, అలాగే భవిష్యత్తులో అద్భుతంగా వేరే ప్రాంతాల మాదిరిగా హనుమాన్ స్వాములకు నిత్యాన్నదానం కోసం, వంటశాల ఏర్పాటుతోపాటు, హనుమాన్ దీక్షా స్వాములందరికీ అద్భుతమైన దివ్య క్షేత్రంగా వీరాంజనేయ స్వామిని తీర్చిదిద్దడంలో ముందు ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అర్చకులు వేలేటి జయరామ శర్మ వెలేటి రాధాకృష్ణశర్మ, కమిటీ సభ్యులు చింత నాగేందర్ గుప్తా, చింతా కృష్ణమూర్తి గుప్తా, అజ్జ రాజ్ కుమార్, కాల్వ రాజు (కుందాస్), తుమ్మ భాను చందర్, కాలువ సత్యనారాయణ, కాల్వ శ్రీనివాస్, పల్లె రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తూరు దళితులపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి

– డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్



**ములుగు,జనవరి 20 (ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని కొత్తూరు గ్రామంలో ఈనెల 17వ తేదీన సాయంత్రం దళితులపై దాడి చేసిన నిందితులను ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్ డిమాండ్ చేశారు.కొత్తూరులో మట్టి తరలిస్తున్న టిప్పర్ల వల్ల దుమ్ము ధూళి వచ్చి చుట్టుపక్కల ఉన్న వ్యవసాయ పొలాలు తీవ్రంగా నష్టపోతున్నాయని,ముఖ్యంగా వరి నారిమల్లు డస్ట్ నారు పై పేరుకుపోవడం వల్ల ఎదగడం లేదని దీనివల్ల వ్యవసాయం నష్టాల పాలవుతుందని లారీలు నడుపుతున్న వారిని అడగగా ఉపసర్పంచ్ చింతల రవి నాయకత్వంలో 30 మంది దాడి చేసి గాయపరిచారని ఈ విషయమై ములుగు పోలీసులకు ఫిర్యాదు చేసిన కేసు నమోదు చేయడంలో నిర్లక్ష్యం వహించడం పద్ధతి కాదన్నారు.ఎస్సై రాజకీయ నాయకులతో కలిసి రాజీ కుదిరిచ్చే ప్రయత్నం చేయడం మానుకోకపోతే ఎస్సీ,ఎస్టీ,అట్రాసిటీ చట్టం సెక్షన్ 4 కింద అధికార దుర్వినియోగం కేసు నమోదు చేయాల్సి వస్తుందని ఆయన అన్నారు.సిద్దిపేట పోలీసులకు దళితులపై దాడులు జరిగిన సమయంలో నిర్లక్ష్యం వహించడం అలవాటుగా మారిందని ఈ పద్ధతులు మార్చుకోవాలని కోరారు.అంతకుముందు దాడికి గురైన దళితులను ఆయన పరామర్శించారు.అనంతరం లారీల దుమ్ము వల్ల తీవ్రంగా నష్టపోయిన వరి నారును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు అంబేద్కర్ సంఘ నాయకులు మహేష్, ఎంఆర్పిఎస్ గ్రామ అధ్యక్షుడు నర్సింలు, కోల శేఖర్, రమేష్, ఎల్లారావు, దాసు, స్వామి, రామచంద్రం పాల్గొన్నారు

# జిల్లా ఎస్పీకి మొక్క బహుకరణ



**కౌడిపల్లి ప్రజా జ్యోతి , జనవరి 20** కౌడిపల్లి ఎసచవతీతీచగా నూతన బాధ్యతలు స్వీకరించిన అమర్ మంగళవారం జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాస రావు ఐపీఎస్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు ప్రతీకగా ఎస్పీకి మొక్కను బహుకరించారు. అనంతరం కౌడిపల్లి మండలంలో శాంతి భద్రతలు, పోలీసు శాఖ పనితీరుపై చర్చించారు.

# అంకుర సంస్థలు, వ్యాపార అవకాశాల పై విద్యార్థులకు శిక్షణ కార్యక్రమం







**ములుగు,జనవరి 20 (ప్రజా జ్యోతి)** ఉద్యాన రంగంలో అంకుర సంస్థలు మరియు వ్యాపార అవకాశాల కోసం విద్యార్థులకు ఐదు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఉద్యానరంగంలో స్టార్టప్ లు, హార్టిప్రేన్యూర్షిప్ ను ప్రోత్సహించేందుకు ఇనిస్ట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్ప్రైజెస్ షామీర్పేటలో ఈనెల20వ తేదీ నుండి 24వ తేదీ వరకు ఐదు రోజుల సామర్థ్య వృద్ధి శిక్షణా కార్యక్రమాన్ని మంగళవారం ఐపిఈ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎస్ శ్రీనివాసమూర్తి తో కలిసి ఉద్యాన ఉపకులపతి డాక్టర్ దండ రాజిరెడ్డి ప్రారంభించారు. ఈ ఐదు రోజుల శిక్షణలో భాగంగా 30 మంది విద్యార్థులకు ఉద్యానరంగంలో స్టార్టపులు,వ్యాపార అవకాశాలు,నాయకత్వ లక్షణాలు వంటి అంశాలపై అవగాహన కల్పించారున్నారు. ఈ సందర్భంగా ఉపకులపతి డాక్టర్ దండ రాజిరెడ్డి మాట్లాడుతూ యువకులు ఉద్యోగాలకే పరిమితం కాకుండా వ్యాపారవేత్తలుగా ఎదగాలని పిలుపునిచ్చారు. ఉ ద్యాన రంగంలో విస్తృత అవకాశాలు ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకుంటూ అంకుర సంస్థల స్థాపన దిశగా ఆలోచించాల్సిన అవసరం ఉందని,ప్రభుత్వం ఉ ద్యాన రంగ అభివృద్ధికి అన్ని విధాల సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. ఉ ద్యానరంగం పురోగతికి అనేక కొత్త పథకాలను ప్రవేశపెట్టినట్లు కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు వివరించారు. విద్యార్థులు ఆశావాద దృక్పథంతో,సుస్థిర ప్రణాళికతో ముందుకు సాగితే గొప్ప వ్యాపారవేత్తలుగా ఎదుగుతారని ఆకాంక్షిస్తూ యువత వ్యాపారవేత్తలుగా ఎదిగినప్పుడే రాష్ట్ర,జాతీయ ఆర్థిక వ్యవస్థ బలోపేతమై ప్రపంచంలోనే భారతదేశం బలమైన ఆర్థిక శక్తిగా ఎదుగుతుందని అభిప్రాయపడ్డారు. ఈ శిక్షణా కార్యక్రమంలో సి కొండ లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం కు చెందిన 30 మంది విద్యార్థులు 5 రోజుల శిక్షణ తరగతులు ఐదు రోజుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొంటున్న విద్యార్థులు భవిష్యత్తులో ఉద్యోగాలకే పరిమితం కాకుండా స్వయం ఉ పాధి దిశగా అడుగులు వేస్తూ ఎదగాలని వక్తలు ఆకాంక్షించారు.

• అంతర్ జిల్లా ముఠా అరెస్ట్
• వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ స్నేహమెహ్రా

# అమాయక మహిళలే లక్ష్యంగా దొంగతనాలు







**వికారాబాద్ ప్రతినిధి, జనవరి 20(ప్రజా జ్యోతి) :** వికారాబాద్ జిల్లాలో అమాయక మహిళల దృష్టి మరల్చి బంగారం దొంగిలిస్తున్న ముగ్గురు పాత నేరస్తుల ముఠాను జిల్లా సీసీఎస్ పోలీసులు అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, తెలిపారు. ధారూర్, వికారాబాద్ టౌన్, పరిగి పోలీస్ స్టేషన్ పరిధుల్లో వరుస ఘటనలు నమోదు కావడంతో ఎస్పీ ఆదేశాల మేరకు సీసీఎస్ ఇన్స్పెక్టర్ బల్వంత్ రాయ్ నేతృత్వంలో ప్రత్యేక బృందం దర్యాప్తు చేపట్టింది. సీసీటీవీ ఫుటేజీలు, సాంకేతిక ఆధారాల సహాయంతో ముగ్గురు మహిళా నిందితులను అదుపులోకి తీసుకున్నారు. అరెస్టైన వారు :వేముల లక్ష్మి (బోరబండ), చెల్లా నర్సమ్మ (రాజేంద్రనగర్), బండారి అనిత (ఫతేనగర్). వీరిపై వికారాబాద్?తో పాటు నారాయణపేట, సైబరాబాద్, హైదరాబాద్, నిజామాబాద్, రాచకొండ, జగిత్యాల జిల్లాల్లో సుమారు 28 కేసులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. నేర విధానం: ఒంటరిగా ఉన్న వృద్ధ మహిళలను లక్ష్యంగా చేసుకుని నకిలీ బంగారం ఎర వేసి, నమ్మకం కలిగించి అసలైన బంగారాన్ని కాజేయడం, కొన్నిసార్లు మత్తు మందులు ప్రయోగించడం వీరి పద్ధతి. వీరి నుండి 8 తులాల 8 గ్రాముల బంగారం, 50 తులాల వెండి, మూడు సెల్?ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కేసును ఛేదించిన సీసీఎస్ ఇన్స్పెక్టర్ బల్వంత్ రాయ్, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు ఎస్పి పలు సూచనలు చేశారు. అపరిచితులు బంగారం దొరికిందని చెప్పి మోసం చేసే ప్రయత్నాలు చేస్తే వెంటనే 100కు లేదా సమీప పోలీస్ స్టేషన్?కు సమాచారం ఇవ్వాలని పోలీసులు సూచించారు.

# ఉద్యాన పంటలతో అధిక లాభాలు పొందాలి - జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్






**వికారాబాద్ ప్రతినిధి, జనవరి 20(ప్రజా జ్యోతి) :** ఉద్యానవన పంటల సాగుపై రైతులు పూర్తి అవగాహన పెంచుకొని అధిక దిగుబడులు సాధించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. వికారాబాద్ మండలం ఎర్రవల్లి, మదనపల్లి గ్రామాల్లో ఉద్యానవన శాఖ అధికారులు, బ్యాంకర్లతో కలిసి ఉద్యాన పంటలు సాగు చేస్తున్న రైతులతో కలెక్టర్ ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన ఉద్యాన పంటలు సాగు చేస్తే మంచి లాభాలు వస్తాయన్నారు. ఉద్యాన పంటలకు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతుల సమస్యలను తెలుసుకునేందుకు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేస్తున్నామని, పూలు, కూరగాయలు, పండ్ల తోటలు, ఆయిల్ ఫామ్ వంటి పంటల సాగుకు రైతులు ముందుకు రావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. చిన్న, సన్నకారు రైతులను గుర్తించి సబ్సిడీల ద్వారా ఆర్థికంగా బలోపేతం చేస్తామన్నారు. ఆసక్తి ఉన్న రైతులకు నర్సరీల ఏర్పాటుకు సబ్సిడీ అందిస్తామని తెలిపారు. రైతుల మార్కెటింగ్ సమస్యలను పరిష్కరించేందుకు రైతు బజార్లు, మౌలిక వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. నాణ్యమైన వంగడాలు, ఎరువులు, క్రిమిసంహారక మందుల వినియోగంపై వ్యవసాయ శాస్త్రవేత్తల ద్వారా శిక్షణ ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కొత్తగడి, ఎర్రవల్లి, మదనపల్లి గ్రామాల్లో ఉద్యాన పంటలను పరిశీలించిన కలెక్టర్, వికారాబాద్ పట్టుదార పరిశ్రమ కేంద్రాన్ని కూడా సందర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సత్తార్, ఆర్టీఏ సభ్యులు జాఫర్, సర్పంచులు సయ్యద్ రబ్బాన్, బిల్లపాటి విజయలక్ష్మి, పట్టు పరిశ్రమ ఏడీ నాగరత్న, ఉద్యానవన అధికారులు కమల, డా.సురేంద్రనాథ్, యమున తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఏడీ ఈ శివ ప్రసాద్‌కు వినతి పత్రం : బేరి రామచంద్ర యాదవ్




**శేరిలింగంపల్లి,జనవరి 20 (ప్రజాజ్యోతి) :** గచ్చిబౌలి డివిజన్ నేతాజీ నగర్ కాలనీలో నెలకొన్న విద్యుత్ సమస్యలపై అధికారులకు వివరించడం జరిగిందనీ కాలనీ అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ తెలిపారు. నేతాజీ నగర్ కాలనీలో జనాభా పెరుగుతున్న దని కరెంటు వాడకం పెరుగుతున్న వోల్టేజ్ సమస్యలు అధికంగా ఉందని అధికారులకు వివరించారు. ముఖ్యంగా కాలనీలో కరెంట్ ట్రాన్స్ఫార్మర్లు కొత్తవి ఏర్పాటు చేయాలని అధికారులకు ఏడీ ఈ శివ ప్రసాద్‌కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.వారు సానుకూలంగా స్పందిస్తూ తొందరలోనే కరెంటు సమస్య లేకుండా కొత్త ట్రాన్స్ఫార్మర్లు అమర్చి విద్యుత్ సమస్యలు ఉంటే సమస్యను పూర్తిగా నివారిస్తామని అదేవిధంగా మూడు గల్లీలలో త్రీ సింగల్ ఫేస్ లైన్లో కూడా త్రీ ఫేస్ కరెంటుగా చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది వారికి నేతాజీ నగర్ కాలనీ తరఫున ధన్యవాదాలు తెలిపిన అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్, ఉపాధ్యక్షులు కే.నరసింహ యాదవ్, ప్రసాద్ యాదవ్,రాఘవేంద్ర శర్మ, మౌలానా, తెలుగు సుభాష్ ముదిరాజ్, మణికట్ట, మరియు అసోసియేషన్ సభ్యులు దిశాక అధికారులకు ధన్యవాదాలు తెలిపినారు కొన్ని వీధుల్లో సింగల్ ఫేస్ కరెంటు ఉండడం వల్ల లో వోల్టే ఇబ్బందులు ఎదురవుతున్నాయి కారణంగా అక్కడ త్రీఫేస్ కరెంటు కండక్టర్స్ లాగాల్సిందిగా అధికారులకు చూపించడం జరిగింది మంగళవారం నల్లగండ్ల సెక్షన్ పరిధిలోని నేతాజీనగర్ కాలనీ లో బస్తీ బాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమం తెలంగాణ విద్యుత్ శాఖ ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరించడానికి చేపట్టిన వినూత్న కార్యక్రమమే బస్తీ బాటలో వాల్టేజ్ సమస్యలు, వదులుగా ఉన్న విద్యుత్ తీగలు, పాత స్థంబాలను పరిశీలించడం జరిగింది. వినియోగదారులకు అంతరాయం లేని, నాణ్యమైన విద్యుత్ అందించడం. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు ఏడిఈ శివప్రసాద్, సబ్ ఇంజనీర్.కిషోర్, శ్యామ్, ఎస్.వి రాజు, రమేష్, నరేష్, పద్మారావు, రవీందర్, చరణ్, అశోక్, బాలస్వామి పాల్గొన్నారు.

# పరిమిత కదలిక ఉన్న వారి కోసం డిగ్నీమూవ్ సేవలు ప్రారంభం

◆ దేశంలోనే మొదటి ప్రీమియం మొబిలిటీ సేవలు
◆ బెడ్‌సైడ్ నుంచి బెడ్‌సైడ్ వరకు సురక్షిత ప్రయాణం




**శేరిలింగంపల్లి,జనవరి 20 (ప్రజాజ్యోతి) :** శారీరక వైకల్యం, వృద్ధాప్యం, అనారోగ్యంతో గడప దాటని వారికి అండగా నిలిచేందుకు ఏసీటీఎస్ మొబిలిటీ లింక్ ప్రైవేట్ లిమిటెడ్ డిగ్నీమూవ్ పేరుతో వినూత్న సేవలను అందుబాటులోకి తెచ్చింది.ఇది దేశంలోనే మొట్టమొదటి ప్రీమియం లగ్జరీ సహాయ రవాణా వ్యవస్థ.ఈ సేవలను ప్రారంభిస్తూ హైదరాబాద్?లోని హోటల్ దసపల్లాలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిగ్నీమూవ్ మేనేజింగ్ డైరెక్టర్ కే వెంకట రమణ ప్రసాద్ మాట్లాడుతూ... గడప దాటి స్వేచ్ఛగా ప్రయాణించడంలో ఇబ్బందులు ఎదుర్కొనే వారిని శక్తివంతం చేయడమే తమ లక్ష్యమన్నారు. వైద్య అవసరాలు, దైనందిన ప్రయాణాలకు సురక్షితమైన, సౌకర్యవంతమైన, గౌరవప్రదమైన ప్రయాణాన్ని అందించడమే దీని ప్రధాన ఉద్దేశ్యమన్నారు.ఈ సేవలను టెలిఫోన్, వెబ్?సైట్, మొబైల్ యాప్ ద్వారా బుక్ చేసుకోవచ్చన్నారు.ప్రస్తుతం హైదరాబాద్?లో కార్యకలాపాలు నిర్వహించనున్నామని చెప్పారు. ప్రస్తుతం యాభై కిలోమీటర్ల పరిధిలో సేవలు అందించనున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో చెన్నై, బెంగళూరు, ముంబై, ఢిల్లీ, కోల్‌కతా నగరాల్లో ఈ సేవలు ప్రారంభించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు. ఈ విస్తరణ ప్రతి మూడు నెలలకు దశల వారీగా అమలులోకి రానుందన్నారు. పరిమిత కదలిక ఉన్న వ్యక్తుల కోసం ప్రత్యేకంగా రూపకల్పన చేసిన భారతదేశపు మొదటి ప్రీమియం లగ్జరీ ట్రాన్స్‌పోర్టేషన్ సిస్టమ్ ఇదన్నారు. ప్రత్యేకంగా కస్టమైజ్ చేసిన మెర్సిడెస్ స్ప్రింటర్ వాహనాలు, అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రత్యేక వీల్?చైర్లు, వైద్య శిక్షణ పొందిన సిబ్బంది, సమగ్ర ఆన్?బోర్డ్ సౌకర్యాలతో బెడ్‌సైడ్ నుంచి బెడ్‌సైడ్ వరకు ప్రయాణాన్ని అత్యుత్తమ భద్రతతో అందిస్తుందని తెలిపారు. వైద్యులు, ఫిజియోథెరపిస్టుల బృందం దీనిని స్థాపించారన్నారు. శిక్షణ పొందిన డ్రైవర్లు, కేర్?గివర్ల మద్దతుతో పరిమిత కదలిక ఉన్న వారు ఎదుర్కొంటున్న రవాణా సమస్యలకు చక్కటి పరిష్కారం అందించనున్నామని చెప్పారు.ఈ సేవలు వైద్య, వైద్యేతర ప్రయాణ అవసరాలకు అందుబాటులో ఉంటాయన్నారు.శస్త్రచికిత్స అనంతర రోగులు,వృద్ధులు,గర్భిణీలు, శారీరక వైకల్యం ఉన్న వారు,పరిమిత కదలిక కలిగిన వ్యక్తులు, మెడికల్ టూరిజం రోగులకు ఉపయోగపడనుందని తెలిపారు.కరుణతో కూడిన మొబిలిటీని అందించడం మా లక్ష్యమన్నారు.సొంతంగా కస్టమైజ్ చేసిన మెర్సిడెస్ స్ప్రింటర్ వాహనాన్ని ఉపయోగిస్తామని తెలిపారు. విశాలమైన క్యాబిన్లు, ఏడీఏ (యూవ) ప్రమాణాలకు అనుగుణంగా హైడ్రాలిక్ లిఫ్టులు, సేఫ్టీ యాంకర్లు అనేక ప్రీమియం సౌకర్యాలతో రూపకల్పన చేశామన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలలో ముఖ్యంగా.. బీఎలచవతీతీచస్ సర్టిఫికేషన్, వైద్య శిక్షణ పొందిన డ్రైవర్లు, ప్రత్యేక కేర్?గివర్లు, ఆక్సిజన్ సిలిండర్, ఫస్ట్-ఏయిడ్ కిట్, నిరంతర టెలీ-మెడిక్ పర్యవేక్షణ, డబ్ల్యుసీ-19 (యూఎసచవతీతీచ) ప్రమాణాల వీల్?చైర్లు, ఏడీఏ-కంప్లైయంట్ హైడ్రాలిక్ లిఫ్టులు, శానిటేషన్ ప్రోటోకాల్స్, బెడ్?సైడ్ నుంచి బెడ్?సైడ్ వరకు సౌకర్యవంతమైన సహాయం,లైవ్ వీడియో మానిటరింగ్,టెలీ-మెడిక్ పర్యవేక్షణ, కుటుంబ సభ్యులకు వీడియో యాక్సెస్ రియల్?టైమ్ జీపీఆరచవతీతీచస్ ట్రాకింగ్,ఉచిత రిఫ్రెష్?మెంట్లు, ఆన్?బోర్డ్ వినోద సదుపాయాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రేరణాత్మక వక్త, ఇన్?క్లూజన్ కార్యకర్త, సాహసవీరుడు సాయి ప్రసాద్ విశ్వనాథన్ హాజరయ్యారు.

# నేర రహిత సమాజం కోసం అందరూ కృషి చేయాలి

• నేరాల నియంత్రణపై చంద్రధనలో అవగాహన సదస్సు • ముఖ్య అతిథులుగా హాజరైన తలకొండపల్లి ఎస్సై కే.శేఖర్




**తలకొండపల్లి జనవరి20 (ప్రజాజ్యోతి) :** నేర రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని తలకొండపల్లి ఎస్సై కే.శేఖర్ అన్నారు.తలకొండపల్లి మండల పరిధిలోని చంద్రధన గ్రామంలో పోలీసు సిబ్బంది అధ్వర్యంలో నేరాల నియంత్రణపై మంగళవారం గ్రామస్తులకు గ్రామ ముఖ్య కూడలి వద్ద అవగాహన సదస్సు కల్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎస్సై కే.శేఖర్ మాట్లాడుతూ...రోజురోజుకు సైబర్ నేరాల సంఖ్య పెరుగుతుందని,సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఫేక్ నంబర్ నుంచి కాల్స్ వస్తే ఎట్టి పరిస్థితుల్లో ఓటీపీలు చెప్పకూడదని గ్రామస్థులకు సూచించారు. స్మార్ట్ ఫోన్లు వచ్చాక సైబర్ నెరాల సంఖ్య అత్యదికంగా పెరిగిందని పేర్కొన్నారు.ఇక మీదట సైబర్ నేరాల పట్ల ప్రజలందరూ చాలా జాగ్రత్తగా ఉండాలని యువత ముఖ్యంగా జాగ్రత్తలు పాటిస్తూ తోటి వారికి కూడా అవగాహన కల్పించేందుకు కృషి చేయాలన్నారు.యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని మత్తు పదార్థాలకు బానిస అయితే జీవితం నాశనం అవుతుందన్నారు.అవగాహన సదస్సులో సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామానికి చెందిన శ్రీ లక్ష్మి నరసింహా హార్డ్?వేర్ షాఫ్ యజమాని కటికెల శ్రీను రూ.5వేలు,శ్రీ లక్ష్మి నరసింహా వెల్డింగ్ షాప్ యజమాని ఓర్సు కుమార్ 2500 రూపాయలు,రాంపూర్ గ్రామానికి చెందిన రవీందర్ గౌడ్ 1500 రూపాయలు ఎస్సై కే.శేఖర్ కు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది జాషువా,నిరంజన్,శివుడు గ్రామ వార్డు సభ్యులు అలివేలుచెన్నయ్య,మాజీ వార్డు సభ్యులు ఎమ్.కృష్ణవేణి,కటికెల రాములు, నాగుల నివాస్, ప్రసాద్, రామకృష్ణ, జి.మహేందర్, హర్షిత్ రెడ్డి,చింటు,కాకి మల్లేష్, గ్రామ నాయకులు, యువకులు తదితరులు ఉన్నారు.

# జనవరి 23న సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం



**పరిగి, జనవరి 20 (ప్రజాజ్యోతి) :** పరిగి పట్టణ కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశుమందిర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆధ్వర్యంలో ఈ నెల జనవరి 23వ తేదీన వసంత పంచమి సందర్భంగా సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించనున్నట్లు పాఠశాల యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపింది. సరస్వతీ దేవి పుట్టినరోజు సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించడం ఎంతో శుభప్రదమని, దీనివల్ల పిల్లల విద్యాభివృద్ధికి మంచి ఫలితాలు ఉంటాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులు రాచూరి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథి సినీ నటుడు విజయభాస్కర్ (బతుకమ్మ 16టీన్స్, ఏనుగు తొండం, ఘటి కాచలం, సినిమాల ఫేమ్, అతిథి ఎస్టిపి శ్రీధర్ చీఫ్ మేనేజర్ ఎస్ బి ఐ పరిగి, వక్త డాక్టర్ పి భాస్కర్ యోగి( జాతీయ సాహిత్య పరిషత్ ప్రచార కార్యదర్శి) వ్యవహరిస్తున్నారు. ఈ కార్యక్రమం గత 54 సంవత్సరాలుగా నిరంతరంగా కొనసాగుతుండటం విశేషమని తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే చిన్నారులు వారి తల్లిదండ్రులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పాఠశాల యాజమాన్యం చేస్తుందని, తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అక్షరాభ్యాస కార్యక్రమానికి సంబంధించి ముందస్తుగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని పాఠశాల ప్రధానాచార్యులు కె. మల్లేష్ సూచించారు.

# సముద్రాల సుధాకర్ చేతుల మీదుగా దివ్యాంగుడికి వీల్ చైర్ అందజేత

• మానవత్వం చాటుకున్న తెలంగాణ ప్రతిభావంతుల వికలాంగుల సేవా సంఘం



**అబ్దుల్లాపూర్ మెట్టు జనవరి 20 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ ప్రతిభావంతుల వికలాంగుల సేవా సంఘం మరో మారు తన మానవత్వాన్ని చాటుకుంది. పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ పరిధిలోని 1 వార్డు జయ ప్రకాష్ నగర్ కాలనీకి చెందిన దివ్యాంగుడు సురేష్ పరిస్థితిని తెలుసుకున్న జయప్రకాష్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు సముద్రాల సుధాకర్ సురేష్ పరిస్థితిని తెలంగాణ ప్రతిభావంతుల వికలాంగుల సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జి.పాండు యాదవ్ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. సముద్రాల సుధాకర్ ద్వారా సురేష్ పరిస్థితిని తెలుసుకున్న పాండు పాండు యాదవ్ సోమవారం వీల్ చైర్ ను తీసుకొని వచ్చి కాలనీ అధ్యక్షుడు సముద్రాల సుధాకర్ చేతుల మీదుగా దివ్యాంగుడు సురేష్ కు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా దివ్యాంగుడైన సురేష్ మాట్లాడుతూ తన ఇబ్బందులను గుర్తించి వీల్ చైర్ బహుకరించిన తెలంగాణ ప్రతిభావంతుల వికలాంగుల సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పాండు యాదవ్ కు,తన సమస్యను వారి దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేసిన సముద్రాల సుధాకర్ కు ఆయన మనసారా కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు బి. రామచంద్రయ్య,తేజావత్ కొమురయ్య నాయక్, జయప్రకాశ్ నగర్ కాలనీ మాజీ అధ్యక్షులు పి.రామయ్య, పోచమ్మ ఆలయ కమిటీ అధ్యక్షుడు వరికుప్పల బాబురావు, గౌరవ సలహాదారులు సత్యనారాయణ, అర్చన లింగస్వామి, మురళి, కాలనీవాసులు పాల్గొన్నారు.

# వీధి వీధినా కాంగ్రెస్ సైన్యం

– త్వరలో 24 అనుబంధ సంఘాలకు కమిటీలు?
– కార్యకర్తలు రాజకీయంగా ఎదగాలి
– మహేశ్వరం మండల నాయకులతో లక్మారెడ్డి




**మహేశ్వరం, జనవరి 20,(ప్రజా జ్యోతి) :** కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల కమిటీలను త్వరలోనే పూర్తి చేస్తామని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్మారెడ్డి అన్నారు. తుక్కుగూడ కార్యాలయంలో మహేశ్వరం మండల ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కో ఆర్డినేటర్స్ తో ప్రత్యేకంగా మాట్లాడారు. గ్రామ, బూత్ స్థాయిలో పార్టీ బలోపేతం దిశగా కృషి చేయాలని నేతలకు దిశానిర్దేశం చేశారు.పార్టీకి సేవ చేసిన నాయకులకు త్వరలో మండల, జిల్లా,రాష్ట్ర, నామినేటెడ్ పదవులు ఇస్తామని కిచ్చెన్నగారు చెప్పారు. ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు వచ్చే జిహెచచవతీతీచంసి, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో రాజకీయ అవకాశాలు ఎక్కువగా కల్పిస్తామని అందుకు సిద్ధం కావాలని లక్మారెడ్డి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం మండలం నాయకులు, మార్కెట్ కమిటీలు, సర్పంచులు పాల్గొన్నారు.

# గత ప్రస్తుత ప్రభుత్వం ఉద్యమకారులను దగా చేసింది

• ఉద్యమకారుల సమస్యలపై కవితక్కకు అధ్యయన నివేదిక అందజేత
• ఉద్యమకారుల సంక్షేమం కోసం కవితక్క చేస్తున్న పోరాటానికి ఉద్యమకారుల సంపూర్ణ మద్దతు
• తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగారెడ్డి



**మహేశ్వరం, జనవరి 20,(ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబాల స్థితిగతులు, వారు ఎదుర్కొంటున్న ప్రస్తుత సమస్యలు, అలాగే ఉద్యమ సమయంలోనూ, ప్రస్తుతం వారు అనుభవిస్తున్న కష్టనష్టాలపై 'తెలంగాణ జాగృతి ఉద్యమకారుల సంక్షేమ కమిటీ' గత పది రోజులుగా విస్తృత అధ్యయనం చేసింది. ఈ అధ్యయనంలో రూపొందించిన సమగ్ర నివేదికను సోమవారం హైదరాబాద్‌లోని తెలంగాణ జాగృతి ప్రధాన కార్యాలయంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత గారికి, స్టీరింగ్ కమిటీ ప్రతినిధులకు అందజేశారు.?ఈ కార్యక్రమంలో అధ్యయన కమిటీ సభ్యులు, తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, ములుగు జిల్లా అధ్యక్షుడు నంగావత్ రాజేష్, శీలం వీరేందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కప్పాటి పాండురంగారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులపై ప్రభావం చూపుతున్న సామాజిక, ఆర్థికపరమైన సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి, వాటి పరిష్కారానికి తగిన సూచనలను ఈ అధ్యయన నివేదికలో పొందుపరిచినట్లు తెలిపారు. ఉద్యమకారుల సంక్షేమం కోసం తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితక్క నిరంతరం పోరాటం చేస్తున్నారని గుర్తుచేశారు.?అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, గతంలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు, వాగ్దానాలను నెరవేర్చకుండా వారిని దగా చేసిందని ఆయన విమర్శించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం కవితక్క చేపట్టే పోరాటానికి రాష్ట్రంలోని ఉద్యమకారులు, ఉద్యమ సంఘాలు సంపూర్ణ సహకారం అందించడానికి సిద్ధంగా ఉన్నాయని పాండురంగారెడ్డి స్పష్టం చేశారు.

# పేద ప్రజల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

## వేములవాడ యాదవ సంఘానికి రూ.4 లక్షల మంజూరు

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ, జనవరి 20 (ప్రజాజ్యోతి):
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేద ప్రజల అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తోందని ప్రభుత్వం విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. వేములవాడ పట్టణ యాదవ సంఘ భవనం అభివృద్ధికి ప్రభుత్వం



విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మంగళవారం రూ.4 లక్షలు మంజూరు చేశారు. వేములవాడ నియోజకవర్గంలో అన్ని వర్గాలకు సమావేశాల కోసం సంఘభవనాల అభివృద్ధికి నిధులు కేటాయిస్తున్నట్లు ఆయన తెలిపారు. గత ప్రభుత్వంలో లేని విధంగా కుల సంఘాల భవనాల అభివృద్ధి, ఇందిరమ్మ ఇళ్లు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, ఆరోగ్య సమస్యలతో బాధపడేవారికి ఎల్.ఓ.సి, ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన వారికి ముఖ్యమంత్రి సహాయ నిధులు – పార్టీలకు, కులాలకు, మతాలకు అతీతంగా అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిర్రం ప్రసాద్, ఎక్కలుదేవి గంగయ్య, బాలు, మామిండ్ల పర్శరాములు, మోతుకు గంగయ్య, కుల సంఘ సభ్యులు, భగవంతరావు నగర్ ప్రజలు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఉత్తమ ప్రతిభ కనబరిచిన అల్ఫోర్స్ స్కూల్ విద్యార్థి

కరీంనగర్ టౌన్, జనవరి 20 (ప్రజాజ్యోతి)
అల్ఫోర్స్ ఇ–టెక్నో స్కూల్ (కొత్తపల్లి)లో జాతీయ స్థాయి గణిత ఛాలెంజ్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థికి ప్రత్యేక అభినందన సభ నిర్వహించారు. ఈ



కార్యక్రమానికి అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణిత శాస్త్రం విద్యార్థుల విజయాలకు కీలకమని, గణితంపై మక్కువ పెంచితే ఏ పోటీ పరీక్షనైనా సులభంగా ఎదుర్కొనగలుగుతారని తెలిపారు. గణితం జ్ఞాపకశక్తిని పెంచి, విషయాలను సులభంగా అర్థం చేసుకునే సామర్థ్యాన్ని పెంపొందిస్తుందన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికి పాఠశాల స్థాయిలో వివిధ పోటీలను నిర్వహిస్తూ, జాతీయ స్థాయి పోటీలకు శిక్షణతో పాటు ప్రోత్సాహం అందిస్తున్నామని చెప్పారు. ఇటీవల నిర్వహించిన జాతీయ స్థాయి ఆర్యభట్ట గణిత ఛాలెంజ్లో పాఠశాలకు చెందిన ఏ. గౌతమ్ (9వ తరగతి) అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయిలో తొలి 100 మంది విజేతలలో నిలవడం గర్వకారణమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విజేతకు పుష్పగుచ్ఛం, అర్హత పత్రం అందజేసి అభినందించారు.

# మోకాళ్ల మార్పిడిపై అపోహలు వద్దు

## రోబోటిక్ విధానంతో కచ్చితమైన ఫలితాలు: డా. సునిల్ దాచేపల్లి

కరీంనగర్ టౌన్, జనవరి 20 (ప్రజా జ్యోతి):
మోకాళ్ల నొప్పులతో బాధపడేవారు శస్త్రచికిత్సపై ఉన్న అపోహలు, భయాలను వీడాలని యశోద హాస్పిటల్ సోమాజిగూడ సీనియర్ ఆర్థోపెడిక్ కన్సల్టెంట్




డాక్టర్ సునిల్ దాచేపల్లి సూచించారు. నగరంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా ఏటా సుమారు 30 లక్షల మంది మోకాళ్ల మార్పిడి శస్త్రచికిత్స చేయించుకుంటున్నారని, ఇది అత్యంత విజయవంతమైన చికిత్స అని తెలిపారు. సాంప్రదాయ విధానంతో పోలిస్తే రోబోటిక్ నీ రీప్లేస్‌మెంట్ సర్జరీలో నూటికి నూరు శాతం కచ్చితత్వం ఉంటుందని, దీనివల్ల మోకాళ్లు 30–35 ఏళ్ల వరకు పటిష్టంగా ఉంటాయని చెప్పారు. శస్త్రచికిత్స చేసిన నాలుగు గంటల్లోనే నడవవచ్చని, 2–3 రోజుల్లో ఇంటికి వెళ్లవచ్చని తెలిపారు. ఈ విధానంలో నొప్పి, రక్తస్రావం చాలా తక్కువగా ఉంటుందన్నారు. నొప్పులకు ఇంజెక్షన్లు తాత్కాలిక ఉపశమనం మాత్రమే ఇస్తాయని, అధికంగా మందులు వాడితే కిడ్నీలకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఇటీవల అరుణా భోరాకు రోబోటిక్ సర్జరీ చేసి పూర్తిగా కోలుకున్నట్లు తెలిపారు. ప్రతినెల మూడో మంగళవారం అందుబాటులో ఉంటానని, బాధితులు సంప్రదించవచ్చని చెప్పారు. ఈ సమావేశంలో యశోద హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# వేడెక్కిన కోరుట్ల మున్సిపల్ ఎన్నికల వాతావరణం

## టికెట్ నాదే అనుకునే నేతల గుండెల్లో గుబులు

## రహస్య గ్రౌండ్ రిపోర్ట్ సేకరిస్తున్న అధిష్టానం




కోరుట్ల,జనవరి 20 ప్రజాజ్యోతి:
మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కోరుట్ల పట్టణంలో రాజకీయ వాతావరణం రోజురోజుకూ వేడెక్కుతోంది. బహిరంగంగా చూస్తే చాలా మంది ఆశావహులు టికెట్ నాదే అన్న ధీమాతో ప్రచారం చేస్తూ, పార్టీ కార్యాలయాల్లో హడావుడి చేస్తుంటే... లోపల మాత్రం పరిస్థితి పూర్తిగా భిన్నంగా ఉందనే చర్చ జోరుగా సాగుతోంది. పార్టీ అధిష్టానం అత్యంత గోప్యంగా చేయించిన గ్రౌండ్ రిపోర్ట్ వివరాలు బయటకు వస్తుండటంతో, వార్డుల వారీగా ఆశలు పెట్టుకున్న అభ్యర్థుల గుండెల్లో ఒక్కసారిగా ఆందోళన మొదలైంది. సంవత్సరాలుగా పార్టీకి సేవలందించిన పాత పరిచయాలు, సీనియారిటీ కంటే ఈసారి పబ్లిక్ పల్స్, ప్రజల నమ్మకం, గ్రౌండ్‌లో ఉన్న వాస్తవ బలంనే ప్రామాణికంగా తీసుకోవాలని అధిష్టానం భావిస్తున్నట్లు సమాచారం. పాత లెక్కలు తప్పేలా..? ఇప్పటివరకు పార్టీ కార్యక్రమాల్లో ముందుండిన వారు, నాయకులతో సన్నిహిత సంబంధాలు కలిగిన వారు టికెట్ ఖాయమని భావించినప్పటికీ... గ్రౌండ్ రిపోర్ట్‌లో మాత్రం కొందరి పేర్లు ఆశించిన స్థాయిలో లేకపోవడం కలకలం రేపుతోంది. మరోవైపు, పెద్దగా హడావుడి చేయని కానీ ప్రజల మధ్య బలమైన పట్టున్న కొందరు కొత్త ముఖాలకు అనుకూల నివేదికలు రావడం రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. వార్డుల్లో ముసురుకున్న టెన్షన్ ప్రస్తుతం కోరుట్ల పట్టణంలోని ప్రతి వార్డులోనూ ఇదే చర్చ. ఈ సారి టికెట్ ఎవరికీ..? పార్టీ ఎవరిపై నమ్మకం పెడుతుంది..?అన్న ప్రశ్నలు ప్రతి రాజకీయ చర్చలోనూ వినిపిస్తున్నాయి. టికెట్ ఆశావహుల మధ్య అంతర్గత పోటీ పెరుగుతుండటంతో, కొందరు నేతలు ఇప్పటికే అధిష్టానం వద్ద తమ బలం చాటుకునే ప్రయత్నాల్లో బిజీగా ఉన్నారు. అధిష్టానం స్పష్టమైన సంకేతం పార్టీ వర్గాల సమాచారం ప్రకారం,ఈ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా అభ్యర్థుల ఎంపిక జరగనుంది. భావోద్వేగాలు, సిఫార్సులు పక్కనపెట్టి, ప్రజల్లో గెలిచే అవకాశం ఉన్నవారికే టికెట్లు ఇవ్వాలని అధిష్టానం కఠిన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. టికెట్ల ప్రకటనకు ఇంకా కొద్ది రోజులు మాత్రమే మిగిలి ఉండటంతో, కోరుట్ల రాజకీయాల్లో ఉత్కంఠ తారాస్థాయికి చేరుతోంది. ఎవరి అంచనాలు నిజమవుతాయో... ఎవరి ఆశలు ఆవిరవుతాయో అన్నది త్వరలోనే తేలనుంది. టికెట్లతో పాటు, కోరుట్ల రాజకీయ సమీకరణలు ఎలా మారతాయన్నదే ఇప్పుడు పట్టణవ్యాప్తంగా ఆసక్తికర చర్చగా మారింది.

# నగర అభివృద్ధికి కాంగ్రెస్,బీజేపి లు చేసిందేమి లేదు

కరీంనగర్ టౌన్, జనవరి 20( ప్రజాజ్యోతి):
కరీంనగర్ పట్టణ అభివృద్ధికి కాంగ్రెస్, బీజేపీ పార్టీలు చేసిందేమి లేదని బీఆర్ఎస్ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ తీవ్ర విమర్శలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ నగర కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికలు సమీపించగానే అభివృద్ధి పేరిట కొబ్బరికాయలు కొట్టడం తప్ప గత రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ నగరానికి ఒక్క రూపాయి కూడా తీసుకురాలేదని మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలోనే కరీంనగర్ సుందర నగరంగా రూపుదిద్దుకుందని, అభివృద్ధే బీఆర్ఎస్ పార్టీ నినాదమని పేర్కొన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు సరైన అభ్యర్థులు కూడా లేని పరిస్థితి నెలకొందని, అందుకే ఆయా పార్టీల నేతలు కండువాలు పట్టుకొని డివిజన్లలో తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు.
కండువా మార్చగానే మాజీ మేయర్ సునీల్ రావు అభివృద్ధిపై మాట మార్చారని, బీజేపీలో గెలిచే అభ్యర్థులు లేక బీఆర్ఎస్ నుంచి తీసుకొని టికెట్లు ఇస్తున్నారని ఆరోపించారు. బండి సంజయ్ గెలుపు కోసం కృషి చేసిన ఆర్ఎస్ఎస్, బీజేపీ కార్యకర్తలను పక్కనపెట్టి, బీఆర్ఎస్ నాయకులకే టికెట్లు ఇవ్వడం దానికి నిదర్శనమని అన్నారు.బీఆర్ఎస్ హయాంలో అభివృద్ధి జరగలేదని విమర్శిస్తున్న సుడా చైర్మన్ ఇంటి ముందు రోడ్డు ఎవరు వేశారో కూడా కనపడటం లేదా? అని ప్రశ్నించారు. డంప్ యార్డు సమస్యకు వంద కోట్ల రూపాయలు తెచ్చి పరిష్కరించిన తరువాతే బీజేపీ




మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయాలని సవాల్ విసిరారు. నగర అభివృద్ధి చేసింది మాజీ ఎంపీ వినోద్ కుమార్, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అని స్పష్టం చేశారు.
కేంద్ర మంత్రిగా బండి సంజయ్ కరీంనగర్ అభివృద్ధికి ఏం చేశారో చెప్పిన తర్వాతే ప్రజలను ఓట్లు అడగాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నేతలు రాజేందర్ రావు, నరేందర్ రెడ్డి, బీజేపీ నేతలు చేసిన ఆరోపణలన్నీ అబద్ధాలని అన్నారు.కరీంనగర్ ప్రజలు విజ్ఞులని, నగర అభివృద్ధికి కృషి చేసిన బీఆర్ఎస్ అభ్యర్థులను మున్సిపల్ ఎన్నికల్లో గెలిపించాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ గెలిస్తేనే నగరం మరింత అభివృద్ధి చెందుతుందని ధీమా వ్యక్తం చేశారు. మున్సిపల్ అధికారులు రూపొందించిన రిజర్వేషన్ల ప్రక్రియలో అనేక తప్పులు ఉన్నాయని, 2019 యాక్టును తుంగలో తొక్కారని ఆరోపించారు.ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్ దిండిగాల మహేష్, కచ్చు రవి, బీఆర్ఎస్ నగర ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి, నగర మైనార్టీ అధ్యక్షులు షౌకత్, నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి గంగాధర చందు, నగర బీఆర్ఎస్ వి అధ్యక్షులు బొంకూరి మోహన్, వివిధ డివిజన్ల అధ్యక్షులు, యూత్, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ బ్యూరో, జనవరి 20( ప్రజాజ్యోతి)
జిల్లా కేంద్రంలో ఈ నెల 26న నిర్వహించనున్న గణతంత్ర దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు ఘనంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో పోలీస్ కమిషనర్ గౌస్ ఆలంతో కలిసి నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఆమె మాట్లాడారు.పోలీస్ కవాతు మైదానంలో స్టేజీ, పార్కింగ్, విద్యుత్, అలంకరణ, సౌండ్ వ్యవస్థలతో పాటు




తాగునీరు, అగ్నిమాపక ఏర్పాట్లు చేయాలని సూచించారు. పాఠశాల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని, వివిధ ప్రభుత్వ శాఖల స్టాళ్లు, 108, 102, బాల రక్షక్, సఖి వాహనాల ప్రదర్శన ఏర్పాటు చేయాలని తెలిపారు. ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందించేందుకు పేర్లను పంపాలని ఆదేశించారు.
పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణకు పూర్తి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్, ఆర్డీవో తదితర అధికారులు పాల్గొన్నారు.

# మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం.. ఆలయ ఫౌండేషన్ సేవలు

## పేదల ప్రాణాలను కాపాడుతున్న పరికిపండ్ల నరహరి ఐఏఎస్

వీణవంక, జనవరి 20 ( ప్రజాజ్యోతి ):
సమాజంలో సేవ అనే పదానికి నిజమైన అర్థాన్ని చూపిస్తూ,



అవసరంలో ఉన్నవారికి అండగా నిలుస్తున్న సంస్థలలో ఆలయ ఫౌండేషన్ ముందంజలో నిలుస్తోంది. ముఖ్యంగా అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు ప్రాణాధారంగా మారుతూ, మానవత్వాన్ని నిలబెడుతోంది.

**అంకుస్ కు అండగా ఆలయ ఫౌండేషన్ :**

కరీంనగర్ జిల్లా, వీణవంక మండలం, వల్బాపూర్ గ్రామానికి చెందిన గీత కార్మికుడు దొమ్మటి అంకూస్ గౌడ్ (82) అనారోగ్య కారణంగా హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ, అత్యవసరంగా ఆక్సిజన్ కాన్సెంట్రేటర్ అవసరమైన పరిస్థితి ఏర్పడింది. ఆ సమయంలో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనలో ఉండగా, ఆలయ ఫౌండేషన్ కోఆర్డినేటర్ గాదె గుణసాగర్ను సంప్రదించారు. వెంటనే స్పందించిన గుణసాగర్, ఆలయ ఫౌండేషన్ మార్గదర్శకులు, సమాజ సేవకు ప్రతిరూపమైన పరికిపండ్ల నరహరి ఐఏఎస్ సహకారంతో అంకూస్ గౌడ్‌కు అవసరమైన ఆక్సిజన్ కాన్సెంట్రేటర్‌ను అందించారు. ఈ సాయం వల్ల బాధితుడు సమయానికి చికిత్స పొందగలిగి, కుటుంబంలో ఆశా దీపం వెలిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండేషన్ కోఆర్డినేటర్ గాదె గుణసాగర్, నేత దొమ్మటి రాజమల్లు గౌడ్ పాల్గొని, మానవత్వాన్ని చాటేలా సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

**ప్రభుత్వ హోదాలో ఉన్నా, ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకున్న పరికిపండ్ల నరహరి ఐఏఎస్ :**

ఎల్లప్పుడూ పేదలు, బలహీన వర్గాల కోసం ఆలోచిస్తూ, సేవా కార్యక్రమాలకు ప్రోత్సాహం అందిస్తున్నారు.



ఆయన మార్గదర్శకత్వంలో ఆలయ ఫౌండేషన్ చేపడుతున్న సేవలు అనేక కుటుంబాలకు జీవనాధారంగా మారుతున్నాయి. ఈ ఘటన మరోసారి రుజువు చేసింది, సేవకు హోదా అడ్డంకి కాదు, మనసే ప్రధానమైనది అని.



పేదల ప్రాణాలను కాపాడే ఈ తరహా సేవలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయి.ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించి, అనేక మంది అవసరార్థులకు ఆలయ ఫౌండేషన్ ఆశాకిరణంగా నిలవాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజల్లో విశ్వాసం కలిగించాలి

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి, జనవరి 20 (ప్రజాజ్యోతి):
ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజల్లో విశ్వాసం కలిగించేలా వైద్యులు, సిబ్బంది పనితీరు ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ



హర్ష అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో గోదావరిఖని జనరల్ ఆసుపత్రి పని తీరుపై సమీక్ష నిర్వహించారు. ఓపీ సమయంలో వైద్యులు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని, సిబ్బంది విధులకు సకాలంలో హాజరై మర్యాదపూర్వకంగా రోగులతో వ్యవహరించాలని ఆదేశించారు. ఔట్‌పేషెంట్ సేవలు పెంచేందుకు ఆశా కార్యకర్తల ద్వారా అవగాహన కల్పించాలని, మందుల కొరత లేకుండా అవసరమైన ప్రతిపాదనలు పంపాలని తెలిపారు. ఆసుపత్రిలో అవసరమైన వైద్య పరికరాలు సమకూర్చుకోవాలని, సిబ్బంది హాజరు బయోమెట్రిక్ విధానంలో నమోదు చేయాలని సూచించారు. సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ఆసుపత్రి సూపరింటెండెంట్ తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ సంఘం నూతన కమిటీ ఎన్నిక

ఎల్లారెడ్డిపేట, జనవరి 20 (ప్రజాజ్యోతి):
రాచర్ల గుండారం ముదిరాజ్ సంఘం నూతన కమిటీని ఎన్నిక చేశారు.



అధ్యక్షులుగా జజ్జరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా బోయిని సత్తయ్య, గొట్టం నారాయణ, ప్రధాన కార్యదర్శిగా చెన్నవేణి తిరుమలేష్, క్యాషియర్‌గా జజ్జరి నర్సయ్య (తండ్రి చిన్న నర్సయ్య)లను ఎన్నుకున్నారు.
ఈ కార్యక్రమంలో ఫిషర్మెన్ కోఆపరేటివ్ సొసైటీ సీఈవో జెట్టి స్వామి, అధ్యక్షుడు మొగుటం శ్రీకాంత్, కార్యదర్శి జజ్జరి నర్సయ్య, మాజీ జిల్లా అధ్యక్షులు రణవేణి లక్ష్మణ్, గ్రామ ఉపసర్పంచ్ జెట్టి కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల గొంతుక ప్రజాజ్యోతి



**ఇల్లందు, జనవరి 20, ప్రజాజ్యోతి:** ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ప్రజల పక్షాన వారి గొంతుకగా ప్రజాజ్యోతి దినపత్రిక వార్తలు, కథనాలు రాసి కృషి చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే కోరం కనకయ్య పేర్కొన్నారు. మంగళవారం ప్రజాజ్యోతి దినపత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధిగా మీడియా రంగం ఉంటుందన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం, ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్ళేది మీడియానేనని తెలిపారు. పత్రికలలో వాస్తవ కథనాలను ప్రచురించి సమాజ హితం కోసం పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజాజ్యోతి దినపత్రిక అర్సీ ఇంచార్జ్ బత్తుల రాధాకృష్ణ, ఇల్లందు టౌన్ రిపోర్టర్ షేక్ చాంద్ పాషా, మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, మాజీ వైస్ ఎంపీపీ మండల రాము, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సయ్యద్ జానీ పాషా, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి యండి ఇబ్రహీమ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పులి సైదులు, నాయకులు పింగళి నరేష్, పర్రె శ్రీనివాస్, కాకటి భార్గవ్, ప్రసన్న కుమార్ యాదవ్, వర్మ తదితరులు పాల్గొన్నారు.

# డిప్లమో పరీక్ష ఫలితాలలో మిస్టు విద్యార్థుల ప్రతిభ



**సత్తుపల్లి జనవరి20(ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని కొత్తూరు గ్రామంలో గల మదర్ తెరిసా అటానమస్ కళాశాలలో2025 ,2026 విద్య సంవత్సరంలో గత డిసెంబర్ నెలలో నిర్వహించిన డిప్లమా మొదటి,మూడవ, 5వ సెమిస్టర్ పరీక్షా ఫలితాలలో కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఉత్తమ ఫలితాలను సాధించారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చలసాని హరి కృష్ణ మంగళవారం తెలియజేశారు. సెమిస్టర్ల వారీగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు మొదటి సెమిస్టర్ సివిస్సి బ్రాంచ్ జొన్నాదుల గీతామాధురి 9.88, తుమ్మ పల్లవి 9.88, సురోజు లక్ష్మీ పూజిత 9.13, వేపచెదుల కమల్ 8.50 సి. జి .పి.ఏ లు సాధించారు. ఈ. సి. ఈ. బ్రాంచ్ధర్మసోత్ కీర్తన 7.63 సి.జి.పి.ఏ లు సాధించారు.మూడవ సెమిస్టర్సివిస్సి బ్రాంచ్ మోదుగు రవికుమార్ 9.63, తిప్పర్తిరీతికా సింధు 9.63, షేక్ షానియా 9.25, కూరపాటి రాకేష్ 9.25, ఉప్పు ఝాన్సీరాణి 9.25, కర్రీ జస్వంతిక 9.25, కావలి స్రవంతి 9.13, శ్రీరాముల మోహన గోవిందా చారి 9.13 సీజీపిఏలు సాధించారు. ఈ సి ఈ విభాగము మన్నెం వెంకట నాగ శిరీష 9.13, కమ్మ వరలక్ష్మి 9.13, సీలం హరిని 9.13, ఉబ్బనపల్లి ధనుష్ గోపి 9.13,తన్నీరు స్ఫూర్తి 8.75, బూరుగు వెంకట మహేష్ 8.75, మారుపాకలఅఖిల 8.63 సిజిపిఏలు సాధించారు. ఐదవ సెమిస్టర్ సివిస్సి బ్రాంచ్ నుండి బొట్టు రామ్ విద్య 9.86, ముత్తిన హర్షిత 9.80, కలకొడిమి సాయి రామలక్ష్మి ప్రత్యూష 9.33 సి జి పి ఏ లు సాధించారు. ఈ.సీ.ఈ బ్రాంచ్ జక్కంపూడి జీవన్ కుమార్ 9.06 షేక్ ఫయాజ్ 8.26, ఉబ్బని హరిచంద్ర 7.60 సిజిపిఏ లో సాధించారు.అత్యుత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ శ్రీ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ శ్రీ చలసాని సాంబశివరావు, ఐక్యుఏసి కోఆర్డినేటర్ డాక్టర్ ఎం. వి. రామచంద్ర రావు,వివిధ విభాగాల అధిపతులు,అధ్యాపకులు మరియు బోధనేతర సిబ్బంది అభినందించారు.

# ప్రజాబాటతో విద్యుత్ సమస్యలు పరిష్కారం

– మార్కెట కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు



**నేలకొండపల్లి, జనవరి 20 ప్రజాజ్యోతి:** విద్యుత్ సమస్యల పరిష్కారం కు ప్రజాబాట కార్యక్రమం ను ప్రవేశపెట్టారని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు పేర్కొన్నారు. మండలం లోని కొత్తకొత్తూరు లో మంగళవారం విద్యుత్ ప్రజా బాట కార్యక్రమం ను నిర్వహించారు. పలు సమస్యలను విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా..వాటి పరిష్కారం చూపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... నాణ్యమైన విద్యుత్ ను అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ ను అందిస్తున్నట్లు తెలిపారు. దీని వలన్న ప్రతీ ఇంట్లో విద్యుత్ వెలుగులు వస్తున్నాయని అన్నారు. ప్రజాబాట కార్యక్రమం ను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాలోత్ కళావతి, ఉప సర్పంచ్ వల్లాల రాధాకృష్ణ, వార్డు సభ్యులు గుగులోత్ వెంకటి, రావెళ్ల జ్యోతిబసు, రావెళ్ల వెంకటేశ్వరరాఉ, మాలోత్ అయోధ్య,వల్లాల కృష్ణ. జాలా కృష్ణ, రమణరెడ్డి, బొమ్మ సత్యం. జంగాల నాగేశ్వరరావు, విద్యుత్ సిబ్బంది సత్యానారాయణరెడ్డి, రామకృష్ణ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయానికి వచ్చే ప్రజలకు స్వాగతం

– రిజిస్టర్ కార్యాలయం వేగవంతమైన సేవలు






**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** ఖమ్మం జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయానికి విచ్చేసిన పౌరులందరికీ హృదయపూర్వక స్వాగతం. పారదర్శకమైన, వేగవంతమైన సేవలను అందించడమే మా ప్రథమ ప్రాధాన్యత. మీ ఆస్తుల రిజిస్ట్రేషన్ ద్వారా మీ హక్కులకు చట్టబద్ధమైన రక్షణ కల్పించుకోండి. వివాహ నమోదు వివాహ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేసుకోండి, అది మీ సామాజిక భద్రతకు పునాది. మధ్యవర్తులని నమ్మకండి రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఎవరినీ ఆశ్రయించకుండా నేరుగా మా సిబ్బందిని సంప్రదించి సాయం పొందండి. డిజిటల్ సేవలు మీ అమూల్యమైన సమయాన్ని ఆదా చేసుకోవడానికి ఆన్ లైన్ స్లాట్ బుకింగ్,డిజిటల్ చెల్లింపుల సౌకర్యాన్ని వినియోగించుకోండి.మీ దస్తావేజులు, గుర్తింపు కార్డుల విషయంలో తగిన జాగ్రత్తలు పాటించండి, సరైన సమాచారాన్ని నమోదు చేయండి. కార్యాలయంలో మీకు కావలసిన మౌలిక వసతులు సహకరించే సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారు.అవినీతి రహిత సమాజం లంచం ఇవ్వడం,తీసుకోవడం నేరం.అవినీతి రహిత సేవల కోసం మాకు సహకరించండి.మీ సహకారం కోరుతున్నాం కార్యాలయ నిబంధనలను పాటిస్తూ, క్రమశిక్షణతో రిజిస్ట్రేషన్ ప్రక్రియను విజయవంతం చేయవలసిందిగా మనవి.

# డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కపై తప్పుడు కథనాలు సహించం

– ఏబీఎన్ ఆంధ్రజ్యోతి చైర్మన్ రాధాకృష్ణపై ఎస్సీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్

– భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ చింతిరేల రవికుమార్



**భద్రాచలం ,జనవరి 20,ప్రజాజ్యోతి :** డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కపై తప్పుడు, ఆధారాలు లేని కథనాలు ప్రచురించిన ఏబీఎన్ ఆంధ్రజ్యోతి చైర్మన్ రాధాకృష్ణపై ఎస్సీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ చింతిరేల రవికుమార్ డిమాండ్ చేశారు. ఊహాజనిత వార్తలు రాసి నాయకులు, అధికారులు, వారి కుటుంబ సభ్యులను మానసిక క్షోభకు గురి చేయడం తగదని ఆయన అన్నారు. నాయకులు లేదా అధికారులు తప్పు చేసినా, అవినీతికి పాల్పడినా, అధికార దుర్వినియోగం చేసినా నిర్భయంగా రాయాలని, కానీ ఆధారాలు లేని, సత్యానికి దూరమైన కథనాలతో ఇబ్బందులు సృష్టించవద్దని సూచించారు. వాస్తవాలు కాని, ఆధారాలు లేని వార్తలు రాకుండా చూడాల్సిన బాధ్యత మీడియా యాజమాన్యాలదేనని స్పష్టం చేశారు. దళిత నాయకులపై తప్పుడు వార్తలు రాస్తే సహించబోమని హెచ్చరించారు. నలభై ఏళ్ల మచ్చలేని రాజకీయ జీవితంపై విమర్శలు చేయడం అన్యాయమని, ఈ విషయంలో ఏబీఎన్ ఆంధ్రజ్యోతి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కపై ఆంధ్రజ్యోతి పత్రికలో ప్రచురితమైన 'కొత్త పలుకు' శీర్షిక కథనం సత్యానికి దూరమని అన్నారు. గాంధీ కుటుంబం ప్రేరణతో రాజకీయాల్లోకి వచ్చిన భట్టి విక్రమార్క గత నలభై ఏళ్లుగా సబ్బండ వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డికి అత్యంత నమ్మకస్తుడిగా, ఉమ్మడి రాష్ట్రంలో డిప్యూటీ స్పీకర్ గా సేవలందించిన భట్టి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. అటువంటి మచ్చలేని రాజకీయ చరిత్ర కలిగిన నాయకుడిపై నిరాధార ఆరోపణలు చేయడం సరికాదన్నారు. కావాలనే రాష్ట్ర మంత్రివర్గంలో అభిప్రాయ భేదాలు ఉన్నట్లు చిత్రీకరించి ప్రభుత్వంపై అస్థిరత కల్పించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. సింగరేణి అంశంలో వాస్తవాలు తెలుసుకోకుండా కల్పిత కథనాలు రాయడం తెలంగాణ సమాజాన్ని కించపరచడమేనన్నారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం మీ పత్రికను నిషేధించిన సమయంలో కాంగ్రెస్ పార్టీ అండగా నిలిచిందని, నేడు అదే పార్టీకి వెన్నుపోటు పొడవడం తగదన్నారు. మీ చానల్ కు, ఇతర మీడియా సంస్థలకు ఉన్న వ్యక్తిగత తగాదాలను కాంగ్రెస్ పార్టీకి అంటగట్టడం సరికాదని స్పష్టం చేశారు. మీడియా వర్గాల్లో ఉన్న అంతర్గత సమస్యలను మీరే పరిష్కరించుకోవాలని, ఇతరులపై బురద చల్లడం ద్వారా ప్రజలను తప్పుదోవ పట్టించవద్దని హెచ్చరించారు.ఇకనైనా అవాస్తవ కథనాలు రాయడం మానుకోవాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు జేబీ శౌరి, సుజాతనగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చింతలపూడి రాజశేఖర్, చుంచుపల్లి మండల అధ్యక్షుడు పాల్, కొత్తగూడెం పట్టణ కన్వీనర్ ఎండీ గౌసుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి కేరాఫ్‌గా తెలంగాణ

– రూ. 2.22 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

– సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ

– స్వయం సహాయక సంఘాలకు చెక్కుల పంపిణీ











**ఇల్లందు, జనవరి 20, ప్రజాజ్యోతి:** అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ గా తెలంగాణ నిలుస్తుందని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని 6, 8, 9, 10, 12, 15, 16, 17, 18 వార్డులలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి ఒక్క హామీని ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. గత ప్రభుత్వంలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి ఏమీ లేదని, కేవలం అభివృద్ధి కార్యక్రమాలు కాగితాలకే పరిమితమయ్యాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ఉపయోగపడే అభివృద్ధి, సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రజల ఆశీర్వాదాలతో కొలువుతీరిన ప్రజా ప్రభుత్వం అమలు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో పేదలు వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి ముఖ్యమంత్రి సహా నిధితో అండగా ఉంటున్న ప్రభుత్వం కేవలం కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. రాష్ట్రంలోని ప్రతి అర్హులైన పేదలందరికీ నూతన రేషన్ కార్డులతో పాటు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని మహిళలందరూ ఆర్థికంగా బలోపేతంగా అయ్యేందుకు ఇందిరా మహిళ శక్తి సంబురాలలో భాగంగా రుణాలను మంజూరు చేసి అందజేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజా రంజక పాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నప్పటికీ ప్రజలు వాటిని నమ్మే పరిస్థితిలో లేరని గుర్తు చేశారు. త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆశీర్వదించి ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం సీఈఆర్ క్లబ్ లో ఇల్లందు పట్టణ, మండలంలో 40 మంది లబ్ధిదారులకు సీఎంఆరచవతీచఫ్, 30 మంది లబ్ధిదారులకు కళ్యాణ. లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. అదేవిదంగా ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతంతో మరణించిన 2 గేదెల యజమానులకు రూ. 80వేల నష్టపరిహార చెక్కులను విద్యుత్ శాఖ అధికారుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం మున్సిపల్ పరిధిలోని ఆరవ వార్డులో గల మెప్మా కార్యాలయంలో ఇందిరా మహిళా శక్తి సంబురాలలో భాగంగా 312 మహిళ స్వయం సహాయక సంఘాలకు రూ. 95,35,570 ల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మన్ బానోత్ రాంబాబు, మాజీ మున్సిపల్ చైర్మన్లు యదలపల్లి అనసూయ, దమ్మాలపాటి వెంకటేశ్వరావు, మాజీ వైస్ చైర్మన్లు పులిగండ్ల మాధవరావు, సయ్యద్ జానిపాషా, మాజీ వైస్ ఎంపిపి మండల రాము, ఇల్లందు పట్టణ, మండల అధ్యక్షులు దొడ్డ డానియల్, పులి సైదులు, సీనియర్ నాయకులు మడుగు సాంబమూర్తి, బోళ్ళ సూర్యం, చిల్లా శ్రీనివాస్, ఎస్ కె. జానిపాషా, మున్సిపల్ ప్రత్యేక అధికారి కాశయ్య, మున్సిపల్ మేనేజర్ అంకుషావలి, తహసీల్దార్ కోట రవికుమార్, సర్పంచులు పాయం లలిత, తాటి యశోద, మోకాళ్ళ లావణ్య కృష్ణ ప్రసాద్, మెచ్చా సాయమ్మ, బానోత్ శారద, వల్లాల మంగమ్మ, ధనసరి స్రవంతి, సనప సావిత్రి, పాయం స్వాతి, నాయకులు అంకెపాక నవీన్, కమల్ కోరి, సుదర్శన్ కోరి, గుడివాడ వీరభద్రం, గోచికొండ శ్రీదేవి, గోచికొండ సత్యనారాయణ, గొపగాని రాజు, పూనెం సురేందర్ కాకటి భార్గవ్, తాటి భిక్షం, ధనసరి రాజు, అరెం కిరణ్, పడిగ సంపత్, దండుగుల శివ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వందేమాతరం నినాదం భారతీయుల ఆత్మ గౌరవానికి ప్రతీక













**ఇల్లందు, జనవరి 20, ప్రజాజ్యోతి:** వందేమాతరం నినాదం భారతీయుల ఆత్మగౌరవానికి ప్రతిక అని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. మంగళవారం స్థానిక జెకె కాలనీలోని బ్లాక్ డైమండ్ స్టేడియంలో జరిగిన స్వాతంత్ర్య ఉద్యమ శంఖారావం వందేమాతరం గేయానికి 150 ఏళ్లు నిండినందున వాటిని గుర్తుచేసే చిత్రాలు, భారత రాజ్యాంగ రచన ఘట్టాలను తెలిపేలా కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఏర్పాటు చేసిన ఛాయాచిత్ర ప్రదర్శనను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ప్రదర్శన ఈనెల 20 నుండి 22 వరకు ఉంటుందని పేర్కొన్నారు. వందేమాతరం గీతం కాదని, స్వాతంత్ర్య పోరాటానికి ప్రాణం అన్నారు. 150 ఏళ్ల క్రితం బంకించంద్ర చటర్జీ రచించిన వందేమాతరం గీతం భారత మాత ఔన్నత్యాన్ని ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు. వందేమాతరం స్ఫూర్తితో నేటి యువత ముందుకు సాగాలని సూచించారు. అనంతరం చాయచిత్ర ప్రదర్శనను తిలకించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు ఏరియా జియం వి. కృష్ణయ్య, సిబిసి అసిస్టెంట్ డైరెక్టర్ జి. కోటేశ్వరరావు, ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, సింగరేణి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు బొద్దుల శ్రీనివాస్, అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారత్ ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి తోడ్పాటు

మొదటిపేజీ తరువాయి..

భారత్ మాతాకీ జై అంటూ తన ప్రసంగాన్ని మొదలుపెట్టిన ఆయన.. 'ముందుగా మీ అందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు. ఒక సాధారణ కార్యకర్తనైన నన్ను పార్టీలోనే అత్యంత ఉన్నతమైన పదవికి చేరేలా చేశారు. నేను మీకు తలవంచి నమస్కరిస్తున్నాను' అని అన్నారు.జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ సిన్హా.. ప్రధాని మోదీపై ప్రశంసల జల్లులు కురిపించారు. ఆయనకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రధాని మోదీ నిరంతరంగా దేశం కోసం పాటుపడుతున్న తీరును సాధారణ కార్యకర్తలమైన తాము గమనిస్తూనే ఉన్నామన్నారు. ఆయన తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ.. 'అది నేను నేషనల్ జనరల్ సెక్రటరీగా ఉన్న సమయం. అప్పుడు మీరు(ప్రధాని మోదీ) సభావన మిషన్ ప్రోగ్రామ్ సందర్భంగా ప్రతీ ఒక్కరి కష్టాలను అడిగి తెలుసుకోవటం చూశాను. ఆ ప్రోగ్రామ్ తర్వాత మేము మీ గ్రీన్ రూములో మిమ్మల్ని కలిశాము. గుజరాత్ నుంచి చాలా మంది ఆ ప్రోగ్రామ్‌కు ఎందుకు వస్తున్నారో భావోద్వేగపూరితంగా మీరు మాకు వివరించారు. ప్రజల ఎమోషన్స్‌తో కనెక్ట్ అయ్యే వారే గొప్ప నాయకులు అవుతారని నాకు అప్పుడు అర్థమయింది' అని చెప్పారు. సందర్భంగా నితిన్ నబీన్ ప్రతిపక్షాలపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. తమిళనాడు ప్రభుత్వం తిరుప్పరన్కుండ్రం కొండపై కార్తీగై దీపం పండుగ జరగకుండా ఆపడాన్ని ఆయన తప్పుబట్టారు. సోమనాథ్, రామ సేతు, ఇతర చిహ్నాల గురించి మాట్లాడితే ప్రతిపక్ష పార్టీలు అసహనానికి గురవుతాయని అన్నారు. రామసేతు లేదు అనే వారికి, కార్తీగై దీపం పండుగను అడ్డుకునే వారికి భారత రాజకీయాల్లో చోటులేదని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. నితిన్ నబీన్‌ను ప్రశంసించారు. ఇప్పుడు



నబీన్ తనకు బాస్ అంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. నబీన్ తనకు బాస్ అని, తాను సాధారణ పార్టీ కార్యకర్త అని వ్యాఖ్యానించారు. 'భాజపాలో సాధారణ కార్యకర్త కూడా జాతీయ అధ్యక్షుడు కాగలరు. భాజపాలో నిర్ణయాలు, ఎంపిక అన్నీ.. ప్రజాస్వామ్యయుతంగానే ఉంటాయి. దేశసేవ, ప్రజాసేవ లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు పనిచేస్తున్నారు. గతంలో ఆడ్వాణీ, వెంకయ్యనాయుడు నేతృత్వంలో ఘన విజయాలు సాధించాం. అందరి కృషితోనే మూడుసార్లు అధికారంలోకి వచ్చేలా పార్టీ ఎదిగింది. గ్రామస్థాయి నుంచి జాతీయస్థాయి వరకు పార్టీ నిర్మాణం పటిష్టంగా ఉంది. భాజపా కార్యకర్తను అనిపించుకోవడమే నాకు గర్వకారణం. భాజపాలో ప్రత్యేకంగా పదవులు, బాధ్యతలు ఇవ్వాల్సిన అవసరం లేదు. ప్రతిఒక్క కార్యకర్త స్వయంగా బాధ్యతలు తీసుకోవాలి. బాధ్యతలు ఒకరి నుంచి ఒకరికి మారతాయి.. లక్ష్యం మారదు. నాయకత్వం మారినా.. మన గమ్యం మారదు. భాజపా చేతిలోనే దేశం సురక్షితంగా ఉంటుందని ప్రజలు భావిస్తున్నారు. సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు మరింత చేరువ కావాలని మోదీ అన్నారు. 45 ఏళ్ల నితిన్ నబీన్ కమల దళపతిగా నిన్న ఏకగ్రీవంగా ఎన్నికైన సంగతి తెలిసిందే. పార్టీ చరిత్రలోనే చిన్న వయసులో జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన ఘనతను ఆయన సాధించారు. ఉమ్మడి బిహార్ నుంచి పార్టీ అధ్యక్ష స్థాయికి చేరిన తొలినేతగా నబీన్ నిలిచారు. ప్రమాణ కార్యక్రమానికి పలు రాష్ట్రాల నేతలు, ఎంపిలు, కేంద్రమంత్రులు హాజరయ్యారు.

# ఏఐ రంగంలో తెలంగాణతో భాగస్వామ్యం

మొదటిపేజీ తరువాయి..

రాయల్ ఫిలిప్స్ వైస్ ప్రెసిడెంట్ గ్లోబల్ హెడ్ జాన్ విల్లెమ్ స్కీజ్ గ్రాండ్ మాట్లాడుతూ.. ఏఐ రంగంలో తెలంగాణ చేపడుతున్న కార్యక్రమాలు తమను ఆకట్టుకున్నాయని చెప్పారు. ముఖ్యంగా ఆరోగ్య రంగంలో తెలంగాణ అమలు చేస్తున్న ఏఐ ఆధారిత సేవలపై ప్రశంసలు కురిపించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన 'తెలంగాణ నెక్స్ట్ జెన్ లైఫ్ సైన్సెస్ పాలసీ 2026-2030' గురించి ప్రతినిధి బృందం వివరించింది. 2030 నాటికి 250 బిలియన్ డాలర్ల లైఫ్ సైన్సెస్ ఆర్థిక వ్యవస్థ నిర్మించడమే ఈ విధాన లక్ష్యమని, మెడికల్ ఎలక్ట్రానిక్స్ సహా అనుబంధ రంగాలకు ప్రోత్సాహకాలు అందిస్తున్నామని తెలిపారు. రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఔషధ తయారీ, పరిశోధనాభివృద్ధి (ఆర్ అండ్ డీ) రంగాల్లో ప్రపంచ స్థాయి, స్థిరమైన పారిశ్రామిక క్లస్టర్‌ను తెలంగాణలో నిర్మిస్తున్నామని చెప్పారు. 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్‌లో భాగంగా ఔటర్ రింగ్ రోడ్ , రీజినల్ రింగ్ రోడ్ మధ్యనున్న ప్రాంతంలో పెరి అర్బన్ రీజియన్ ఎకానమీ తయారీ, లాజిస్టిక్స్ కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. కొత్త లైఫ్ సైన్సెస్ విధానం, ఔషధ తయారీ వ్యూహాలు కలిసి తెలంగాణను 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చేందుకు పునాది వేస్తాయని చెప్పారు. తెలంగాణలో ఇప్పటికే 2,000కు పైగా లైఫ్ సైన్సెస్ సంస్థలు, బలమైన ఐటీ?లైఫ్ సైన్సెస్?హెల్త్ కేర్ టాలెంట్ బేస్, జీనోమ్ వ్యాలీ, 300 ఎకరాలకుపైగా విస్తరించిన మెడికల్ డివైసెస్, మెడికల్ ఎలక్ట్రానిక్స్ పార్క్ ఉన్నాయని మంత్రి వివరించారు. హైదరాబాద్ వైద్య పర్యాటకానికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిందని, ఇక్కడి ఆస్పత్రులు ఇప్పటికే క్రిటికల్ కేర్, అంబులెన్స్ సేవలు వంటి రంగాల్లో ఏఐను సమర్థవంతంగా వినియోగిస్తున్నాయని చెప్పారు. భవిష్యత్తులో హైదరాబాద్‌ను ఏఐకు కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా ఏఐ సిటీని నిర్మిస్తున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. 'ఇదే సరైన సమయం. హైదరాబాద్‌లో నాలెడ్జ్ హబ్ ఏర్పాటు చేయడానికి ఇది ఉత్తమ అవకాశమని మంత్రి పేర్కొన్నారు. తెలంగాణకు వచ్చి.. జీనోమ్ వ్యాలీని సందర్శించాలని మంత్రి ఫిలిప్స్ నాయకత్వాన్ని ఆహ్వానించారు.

# మున్సిపల్ చైర్మన్ బీజేపీదే

## 22 వారుల్లో బీజేపీ అభ్యర్థుల పోటి
## కాంగ్రెస్ నేత వేముల ఆంజనేయులు బీజేపీలో చేరిక

పరకాల, జనవరి 20, (ప్రజా జ్యోతి): పరకాల మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించి మున్సిపల్ చైర్మన్ పదవిని కైవసం చేసుకుంటుందని పరకాల బీజేపీ మున్సిపల్ ఎన్నికల ఇన్‌చార్జ్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు ధీమా వ్యక్తం చేశారు.మంగళ వారం పరకాల పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో పరకాల బీజేపీ కాంటెస్ట్ ఎమ్మెల్యే పగడాల కాళీ ప్రసాద్ రావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇన్‌చార్జ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, కాంగ్రెస్ నాయకుడు వేముల ఆంజనేయులు బీజేపీ పార్టీలో చేరారు. పార్టీ నాయకులు ఆయనకు బీజేపీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.





ఎర్రబెల్లి ప్రదీప్ రావు మాట్లాడుతూ పరకాల మున్సిపాలిటీ పరిధిలోని 22 వార్డులలో బీజేపీ అభ్యర్థులు పోటీ చేస్తున్నారని తెలిపారు. ఆశావాహులు ఎక్కువగా ఉన్నప్పటికీ పార్టీ నిర్ణయించిన అభ్యర్థులే పోటీలో ఉంటారని స్పష్టం చేశారు. టికెట్ ఎవరికి వచ్చినా అందరూ కలిసికట్టుగా పనిచేసి బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. డాక్టర్ కాళీ ప్రసాద్ రావు, విజయచందర్ రెడ్డి, సంతోష్ కుమార్ మాట్లాడుతూ బీజేపీకి పరకాలలో బలమైన ఆదరణ ఉందని, ప్రజలు బీజేపీ అభ్యర్థులకు మద్దతు పలుకుతున్నారని తెలిపారు. ప్రతి వార్డులో ప్రధాని నరేంద్ర మోడీ అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. ఇతర పార్టీల నుంచి టికెట్ ఆశించి వచ్చే వారికి అవకాశం లేదని, పార్టీలో నిబద్ధతతో పనిచేసిన వారికే ప్రాధాన్యత ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# కోరిన భక్తులకు కొంగుబంగారమై నిలుస్తున్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయం

మెండోరా: జనవరి/20 (ప్రజా జ్యోతి):

**మెండోరా గ్రామ ఆరాధ్య దైవక్షేత్రం:**

మెండోరా గ్రామంలో వెలసిన శ్రీ



కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయం భక్తుల ఆరాధ్య దైవక్షేత్రంగా పేరుగాంచింది. కోరిన



కోరికలు నెరవేరుతున్నాయనే అపార విశ్వాసంతో గ్రామ ప్రజలతో పాటు పరిసర గ్రామాల నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. కోరిన భక్తులకు కొంగుబంగారమై నిలుస్తున్న ఆలయంలో నిత్యం అభిషేకాలు, అర్చనలు, విశేష పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ప్రశాంతమైన ఆలయ వాతావరణం భక్తులకు ఆధ్యాత్మిక మనశ్శాంతిని ప్రసాదిస్తోంది. ఉత్సవాల రోజుల్లో ఈ ఆలయం భక్తులతో కిటకిటలాడనుంది.

**నిత్య పూజలు – విశేష ఆధ్యాత్మిక కార్యక్రమాలు:**

ఈ ఆలయంలో నిత్యం స్వామివారికి అభిషేకాలు, అర్చనలు, విశేష పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పూజా కార్యక్రమాలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభతో వెలుగొందుతోంది.

**ఫలిస్తున్న భక్తుల మనోభిలాషలు:**

భక్తిశ్రద్ధలతో స్వామివారిని ప్రార్థించిన వారి కోరికలు నెరవేరుతున్నాయని భక్తులు చెబుతున్నారు. అనారోగ్యాలు తొలగిపోవడం, కుటుంబ సమస్యలు పరిష్కారమవడం, ఉద్యోగ–వ్యాపారాలలో పురోగతి సాధించడం వంటి అనుభవాలను పలువురు భక్తులు వెల్లడిస్తున్నారు.ఈ ఆలయం సంతానం, సౌభాగ్యం, గృహవసతి, ఆరోగ్యం వంటి కోరికలను తీర్చడంలో ప్రసిద్ధి చెందింది, అందుకే దీనికి కళ్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయం అని పేరు వచ్చింది.

**విద్యుత్ కాంతులతో శోభాయమానంగా వెలిగిపోతున్న ఆలయం:**

శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయం విద్యుత్ కాంతులతో అంగరంగ వైభవంగా వెలిగిపోతూ భక్తులను విశేషంగా ఆకట్టుకుం



టోంది. రాత్రివేళ ఆలయాన్ని అలంకరించిన రంగురంగుల దీపాల కాంతులు ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత ఉజ్జ్వలంగా మార్చాయి. ఆలయ గోపురాలు, ప్రాంగణం, ప్రవేశ ద్వారాలు విద్యుత్ దీపాలతో మెరిసిపోతూ కనువిందు చేస్తున్నాయి. ప్రత్యేకంగా స్వామి వారి విద్యుత్ లైటింగ్ రూపాలు, దివ్య దర్శనాన్ని తలపించేలా ఆకర్షణీయంగా నిలిచాయి. ఆలయం చుట్టూ వెలిగే దీపాల ప్రతిబింబం సమీప జలాశయంలో కనిపిస్తూ భక్తులకు అదనపు ఆనందాన్ని కలిగిస్తోంది.

**21 నుండి 24 వరకు ఘనంగా వార్షికోత్సవాలు:**

శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో ఈ నెల 21 వ తేదీ నుండి 24 వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు ఆనంద్ శర్మ మాట్లాడుతూ ఈ ఉత్సవాల్లో భాగంగా 21 వ తేదీ బుధవారం స్వామివారికి విశేష అభిషేకాలు, ప్రత్యేక అలంకరణ, పూజా కార్యక్రమాల ప్రారంభం, 22 వ తేదీ గురువారం ధ్వజారోహణం, దేవత ఆహ్వానం, రాత్రి స్వామి వారి ఎదుర్కోలు, 23 వ తేదీ శుక్రవారం స్వామి వారి కళ్యాణ మహోత్సవం, సాయంత్రం నాలుగు గంటలకు రథోత్సవం,24 వ తేదీ శనివారం ఉదయం సుదర్శన నరసింహ వాహనం, చక్రతీర్థం, అన్న ప్రసాద సేవ (అన్న దానం), శ్రీ పుష్పయాగం, నాగవెల్లి, ఏకాంత సేవ నిర్వహించబడును. పూజలు, కల్యాణోత్సవం, అలంకార సేవలు భక్తులకు కనువిందు చేయనున్నాయి.

**ఉత్సవాల్లో భక్తులతో కిటకిటలాడే ఆలయం:**

ఉత్సవాల రోజుల్లో ఆలయం భక్తులతో కిటకిటలాడనుంది. స్వామివారి ప్రత్యేక అలంకరణలు, వేద మంత్రోచ్చారణల మధ్య జరిగే పూజలు భక్తుల్లో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపనున్నాయి.విశ్వాసానికి ప్రతీకగా శ్రీ స్వామి ఆలయం



తరతరాలుగా భక్తుల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ, కోరిన భక్తులకు కొంగుబంగారమై నిలుస్తున్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయం మెండోరా గ్రామానికి ఆధ్యాత్మిక వైభవాన్ని చేకూరుస్తోంది. ఉత్సవాల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన సౌకర్యాలు కల్పిస్తామని ఈ ఉత్సవాల్లో భక్తులు పెద్ద ఎత్తున కుటుంబ సమేతంగా పాల్గొని శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు.

## గ్రీన్‌లాండ్ స్వాధీనం విషయంలో ట్రంప్ దూకుడు

మొదటిపేజీ తరువాయి..

నెలకొంది. ట్రంప్ ఏ క్షణాన ఏ ప్రకటన చేస్తారో, ఏ చర్యలు తీసుకుంటారోనన్న ఆందోళన వ్యక్తమవుతోంది.గ్రీన్‌లాండ్ స్వాధీనం చేసుకోవాలనే అమెరికా ఆశలను ఉద్దేశిస్తూ.. ఫ్రాన్స్ బహిరంగ విమర్శలు చేసింది. అమెరికా, కెనడా సంయుక్త రక్షణ సంస్థ అయిన 'నార్త్ అమెరికా ఏరోస్పేస్ డిఫెన్స్ కమాండ్' తాజాగా గ్రీన్‌లాండ్‌కు సంబంధించి తమ సోషల్ మీడియా ఖాతాలో ఓ పోస్ట్ చేసింది. త్వరలోనే తమ సైనిక విమానం పిటుఫిక్ స్పేస్ బేస్‌కు చేరుకుంటుందని అందులో వెల్లడించింది. ఈ ప్రాంతంలో రక్షణ కార్యకలాపాలకు సంబంధించిన తమ దీర్ఘకాల ప్రణాళికల్లో భాగంగా ఈ మోహరింపు చేపట్టనున్నట్లు పేర్కొంది. కెనడా, డెన్మార్క్ రాజ్యం సమన్వయంతో ఈ కార్యకలాపాలు జరగనున్నాయని, గ్రీన్‌లాండ్ ప్రభుత్వానికి దీని గురించి ముందుగానే సమాచారం అందించామని నోరాడ్ తెలిపింది. అయితే దీనిపై డెన్మార్క్ నుంచి ఇంతవరకూ ఎలాంటి స్పందన రాలేదు. అమెరికా దుందుడుకు చర్యల నేపథ్యంలో డెన్మార్క్ పెద్ద సంఖ్యలో అదనపు బలగాలను గ్రీన్‌లాండ్‌కు తరలించినట్లు తెలుస్తోంది. బలగాలు, సైనిక పరికరాలను మోసుకెళ్లిన అనేక విమానాలు సోమవారం గ్రీన్‌లాండ్‌కు చేరుకున్నాయని పలు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి.

## సినిమా టిక్కెట్ రేట్లు పెంపుదలపై హైకోర్టు ఆగ్రహం

మొదటిపేజీ తరువాయి..

జారీ చేసిన మెమోను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌పై మంగళవారం హైకోర్టులో విచారణ జరిగింది. ఈ వ్యవహారంలో హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సీవీ ఆనంద్‌కు హైకోర్టు సుమోటో కంటెంప్ట్ నోటీసులు జారీ చేసింది. గత ఆదేశాలను ధిక్కరిస్తూ మన శంకరవరప్రసాద్ గారు చిత్రానికి ధరలు పెంచుతూ ఉత్తర్వులు ఇవ్వడంపై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. వ్యవహారంపై దాఖలైన పిటిషన్ పై అడ్వకేట్ విజయ్ గోపాల్ వాదనలు వినిపించారు. హోంశాఖ అధికారులు గత ఆదేశాలను ఉల్లంఘిస్తున్నారని వాదించారు. మన శంకర వరప్రసాద్ సినిమా టికెట్ల రేట్లు పెంచిన విషయాన్ని కోర్టు దృష్టికి తీసుకురాకుండా దాచిపెట్టారంటూ పిటిషనర్ తరఫున న్యాయవాది వాదనలు వినిపించారు. ఈ క్రమంలోనే సీవీ ఆనంద్‌కు హైకోర్టు కంటెంప్ట్ నోటీసులు జారీ చేసింది.

## చలాన్ల వసూళ్ల కోసం వేధించవద్దు

మొదటిపేజీ తరువాయి..

పెండింగ్ చలాన్ల కోసం వాహనదారులను బలవంతం చేయవద్దని తేల్చి చెప్పింది. వాహనాల తాళాలు లాక్కోవడం, సీజ్ చేయడం సరికాదంది. స్వచ్ఛందంగా చెల్లిస్తేనే చలాన్లు వసూలు చేయాలని, లేకపోతే నోటీసులు ఇవ్వాలని హైకోర్టు ఆదేశించింది. కాగా.. గత సంవత్సరం సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ ఉల్లంఘనలకు సంబంధించి రూ.239.37 కోట్ల చలాన్లు విధించారు. ఇందులో వాహనాలను ఆపి ట్రాఫిక్ పోలీసులు విధించిన చలాన్లు 10,27,335 ఉండగా, ఈ–చలాన్లు 25,93,152 ఉన్నాయి. ఈ రెండు రకాల చలాన్ల మొత్తం విలువ రూ. 239.37 కోట్లు అని వార్షిక నివేదిక ద్వారా వెల్లడైంది. కొద్దిరోజుల క్రితం యూసుఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలో రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా అరైవ్–అలైవ్ పేరుతో ప్రచార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వాహనదారులకు పోలీసులు చలానాలు వేయగానే.. వారి బ్యాంకు ఖాతా నుంచి ఆ మొత్తం ఆటోమెటిక్‌గా చెల్లింపు జరిగిపోయేలా సరికొత్త వ్యవస్థను తీసుకురావాల్సిన అవసరముందని చెప్పారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967